: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
20-10-2025
సోమవారం సంపుటి: 31
సంచిక: 259 పేజీలు: 10+4 వెల: 6.50



## శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా వార్త కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 22వ తేదీ బుధవారం.

### మహిళలకు ఉచితంగా

## ఆరోగ్య పరీక్షలు



### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### 'సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్' అమలు

### మొదటి దశ శ్రీకాకుళంలో శ్రీకారం

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు శుభవార్త చెప్పింది. పట్టణాల్లోని మహిళల ఆరోగ్య సంరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం 'సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని మొదలుపెట్టనుంది.
ఈ ప్రాజెక్టును తొలి దశలో శ్రీకాకుళం జిల్లాలో అమలు చేయనుంది. అక్టోబరు 28 నుంచి నవంబరు 19 వరకు వివిధ పట్టణాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 35 ఏళ్లు దాటిన పొదుపు మహిళలకు 16 రకాల ఆరోగ్య పరీక్షలు చేయబోతున్నారు. మధుమేహం, బిపి, గుండె జబ్బులు, థైరాయిడ్, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుంది.
ఇటీవల నగరాల్లో నివసించే మహిళల్లో జీవనశైలి కారణంగా పెరుగుతున్న వ్యాధులు ప్రభుత్వానికి ఆందోళన కలిగించాయి. దీంతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆరోగ్యపరంగా బలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో సుమారు రెండు వేల మంది మహిళలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. స్థానిక వైద్య బృందాలు, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీకాకుళంలో అక్టోబర్ 28, 29, నవంబర్ 1, 2 తేదీల్లో, >>2

# ఎఐకి చిరునామా ఎపి



ఆదివారం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

### విశాఖ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు మేధోమథనం

### దావోస్ తరహాలో పారిశ్రామిక చర్చలు

### పాల్గొననున్న ప్రపంచ దిగ్గజ కంపెనీలు

### సంపద సృష్టికి గొప్ప అవకాశం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని కృత్రిమ మేధ(ఎఐ)కి చిరునామాగా మారుద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ యేడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని సిఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సిఎం ఆదేశించారు. సిఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.
ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఇడిబి అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సిఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సిఎం స్పష్టం చేశారు. ఎఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు.
లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పి4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని >>2



ఆదివారం విజయవాడలో సతీమణితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# సామాన్యుల జీవితాల్లో ఇది అద్భుత దీపావళి

### పండుగ వేడుకల్లో సతీమణి భువనేశ్వరితో కలిసి పాల్గొన్న సిఎం చంద్రబాబు

### వీధి వ్యాపారులు, దుకాణదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొన్న సిఎం

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య,మధ్యతరగతి వర్గాల జీవితాల్లో ఈ ఏడాది దీపావళి అద్భుతమై ఘటనగా నిలుస్తోందని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్ దగ్గర దీపావళి వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో సిఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. అక్కడ నుంచి ఆకాశంలో దీపావళి పటాసుల అద్భుతాలను గమనించి అబ్బురపడ్డారు.తన పక్కనే అనాథ పిల్లలను కూర్చోపెట్టుకుని,వారి ముచ్చటించారు.వారికి బాణా సంచా అందజేసారు.ఉత్సవాల సందర్భంగా ప్రదర్శించిన సంప్రదాయక నృత్య రూపకాలను తిలకించారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జిఎస్టీ సంస్కరణ ఉత్సవాలు దసరానుంచి ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నామన్నారు.

# పెట్టుబడుల వృద్ధికే ఆస్ట్రేలియా పర్యటన



ఆదివారం ఆస్ట్రేలియాలో అక్కడి పెట్టుబడిదారులతో ముచ్చటిస్తున్న మంత్రి నారా లోకేష్

### సిడ్నీలో ఆస్ట్రేలియా-ఇండియా సిఇఒ ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కేతో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టితో పాటుగా, ఆర్థిక బలోపేతం చేయడమే ప్రభుత్వ కీలక లక్ష్యమని ఎపి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.తన ఆస్ట్రేలియా పర్యటన లక్ష్యమదేనన్నారు.ఆస్ట్రేలియా-ఇండియా సిఇఒ ఫోరంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యత పెరగనుంది. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రప్పించేందుకు మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో పలు కీలక సమావేశాలు నిర్వహించారు. సిడ్నీలో ఆస్ట్రేలియా ఇండియా సిఇఒ ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కేతో సమావేశమైన మంత్రి లోకేశ్, ఆంధ్రప్రదేశ్‌ను స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలు, ముఖ్యంగా ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ భారత్‌లోని వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, ఇక్కడి పారిశ్రామిక మౌలిక వసతులు, శ్రామిక నైపుణ్యం, పోర్ట్ ఆధారిత కనెక్టివిటీ పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉన్నాయని అని లోకేశ్ తెలిపారు.
ఎపి ప్రభుత్వం, ఎపి ఇడిబి సిఐఐ బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా త్వరలో ఆస్ట్రేలియా ఎపిసిఇఒ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనుందని లోకేశ్ తెలిపారు. ఈ సమావేశానికి ఫోరంనుంచి పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తదుపరి సిఇఒల ఫోరం సెషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కి భాగస్వామ్యం కల్పించాలని, ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని లోకేష్ పేర్కొన్నారు.
**ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్‌వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా:**
వాణిజ్యపెట్టుబడి అజెండాలో 'ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్‌వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై ఉమ్మడి నివేదికకు అవకాశం కల్పించాలని లోకేశ్ ఫోరంకు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత తూర్పు తీరానికి గేట్‌వేగా అభివర్ణిస్తూ, కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులకు తగిన కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. 'ఈ క్లస్టర్లలో ఎనర్జీ, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో సహకారాన్ని విస్తరించగల >>2

### పార్టీ ద్రోహులను శిక్షించండి.. 3లో

### మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేశారు

### -మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్




### పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో

## భారీ పేలుడు

### నలుగురికి తీవ్ర గాయాలు

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబరు19 ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా స్థానిక పుర ప్రజలందరూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదిస్తుండగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనుకోని సంఘటన సంభవించింది. వివరాల్లోకి వెళితే అకస్మాత్తుగా ఆదివారం సాయంత్రం విజయనగరం నుండి పార్వతీపురం వచ్చే బస్సులో బాణసంచా సామాగ్రిని పార్సెల్ రూపంలో ఏఎన్ఎల్ కొరియర్ పార్శిల్ సర్వీస్‌కు రవాణా చేయడం జరిగింది. బస్సు పార్వతీపురం చేరుకోగానే, ఎప్పటి క్రమంలో పార్శిల్ సర్వీస్ కేంద్రం వద్ద దింపగానే, హఠాత్తుగా ఓ పార్శిల్‌లో (బాణసంచా సామాగ్రి) పేలుడు సంభవించడంతో స్థానికులు, ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సందర్భంగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి . క్షతగాత్రులు స్థానిక మహంతి వీధి స్క్రాప్ కొట్టులో డ్రైవర్ కింతలిరమేష్(42), బస్సు డ్రైవర్ తెర్లి రవి(46)లను విశాఖపట్నం కెజిహెచ్ హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. నర్సిపురం రెడ్డి రమేష్ ఆర్టిసి కాంప్లెక్స్‌లో కళాసు, బోనేల సుందర్ ఉన్నారని తెలియ వచ్చింది. ఈ పార్సిల్ >>2

### మైనారిటీల సంక్షేమానికి

# ప్రత్యేక కార్యాచరణ



ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సిసిసి అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న మంత్రి ఫరూక్ తదితరులు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సిసిసి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యతఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా, అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు, ఉర్దూ భాషాభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల >>2



ఆదివారం విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులతో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు

# జిఎస్టీ తగ్గింపుతో చిరు జీవితాల్లో వెలుగులు

## విజయవాడలోని బీసెంట్ రోడ్‌లో వ్యాపారాలను పరిశీలించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** జిఎస్టీ తగ్గింపుతో చిరు జీవితాల్లో వెలుగులు నిండాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి బీసెంట్ రోడ్డులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. జిఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల మేరకే వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారా అని అడిగిన సిఎం పన్ను తగ్గింపుతో దసరా దీపావళి పండుగలకు విక్రయాలు ఏ మేరకు పెరిగాయని వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. బీసెంట్ రోడ్డులో దీపావళి ప్రమిదలు విక్రయిస్తున్న మహిళతో మాట్లాడి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. జిఎస్టీ సంస్కరణల అనంతరం వారికి కలుగుతున్న ప్రయోజనాల గురించి ఆరా తీశారు. జిఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల మేరకే వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారా? అని సిఎం అడిగి తెలుసుకున్నారు. పన్ను తగ్గింపుతో దసరా దీపావళి పండుగ లకు విక్రయాలు ఏ మేరకు పెరిగాయని కూడా సిఎం చంద్రబాబు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు.

# ఎఐకి చిరునామా ఎపి

>> సిఎం స్పష్టం చేశారు.

**అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు**

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఎపిలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటి కంపెనీలు ఎపిలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సిఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సిఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తంచేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సిఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సిఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఎపిలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సిఎం దిశానిర్దేశం చేశారు.

### పాకిస్థాన్‌కు మద్దతు ప్రభావం

# తుర్కియే, అజర్‌బైజాన్‌కు తగ్గిన భారత్ పర్యాటకులు

**అంకారా, అక్టోబరు 19:** ఆపరేషన్ సిందూర్ వేళ తుర్కియే, అజర్‌బైజన్ దేశాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చినందుకు ఆ దేశాల పర్యాటక రంగంపై ప్రతికూల ప్రభావం పడింది. భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్లే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. తాజా గణాంకాల ప్రకారం అజర్ బైజన్‌కు వెళ్లే భారతీయుల సంఖ్య 56 శాతంతగ్గగా.. తుర్కియేకు అది 33.3 శాతంగా నమోదైంది. కొన్నేళ్ల నుంచి ఇరు దేశాలు భారత్‌లో భారీ ప్రచారంచేసి పర్యాటకులను ఆకర్షించాయి. దీంతో పెద్ద సంఖ్యలో భారతీయులు అక్కడికి వెళ్లడం మొదలుపెట్టారు. మరోవైపు ఆయా ప్రాంతాలకు డైరెక్ట్ ఫ్లైట్లు ఉండటం కూడా దీనిని పెంచింది. అజర్‌బైజన్ ప్రభుత్వ టూరిజం బోర్డు భారత మార్కెట్‌ను కీలకంగా ఇప్పటికే గుర్తించింది. ఈ క్రమంలో మేలో పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేసినప్పుడు తుర్కియే, అజర్‌బైజన్‌లు బహిరంగంగానే ఇస్లామాబాద్‌కు మద్దతు తెలిపాయి. తుర్కియే ఆయుధ నిపుణులు, వ్యూహకర్తలు పాకిస్థాన్‌కు చేరుకొని యుద్ధంలో ప్రత్యక్ష సాయం చేసినట్లు ప్రచారం జరిగింది. మే నుంచి రెండు దేశాలకు బుకింగ్స్‌ను పర్యాటకులు రద్దు చేసుకున్నారు. నాటి నుంచి సందర్శకుల సంఖ్య క్రమంగా తగ్గిపోతూ వస్తోంది. భారత్‌కు చెందిన ట్రావెల్ సర్వీస్ ప్రొవైడర్లు కూడా ఈ దేశాలకు బుకింగ్స్‌ను నిలివేసి నిరసన వ్యక్తం చేశారు. ఇక మేక్ మై ట్రిప్, ఈజ్ మై ట్రిప్ వంటి సంస్థలు ఆ దేశాలకు అవసరమైతేనే ప్రయాణం చేయాలని పర్యాటకులకు సూచనలు కూడా ఇవ్వడం గమనార్హం. మే వరకు అజర్‌బైజన్‌కు వెళ్లే భారతీయుల సంఖ్య యేటా 33 శాతం వృద్ధి చెందుతూ వచ్చింది. కానీ, ఆ తర్వాత నాలుగు నెలల్లో ఒక్కసారిగా 56 శాతం పతనమైంది. సాధారణంగా ఆ నాలుగు నెలల్లో లక్ష వరకు ఉండాల్సిన పర్యాటకుల సంఖ్య 44 వేలకు పడిపోయింది. ఆపరేషన్ సిందూర్‌కు ముందు నాలుగు నెలల్లో ఆ దేశానికి 81 వేల మంది భారతీయులు వెళ్లారు. ఇక మే నుంచి ఆగస్టు వరకు తుర్కియేకు వెళ్లే భారతీయుల సంఖ్య మూడో వంతు తగ్గింది. ఈ సీజన్‌లో గతేడాది 1.36 లక్షల మంది సందర్శించగా.. ఈసారి 9,400కు పరిమితమైంది.

# ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

>> ఆమదాలవలసలో నవంబరు 3, 4న, పలాస- కాశీబుగ్గలో నవంబరు 14, 15, 17న, ఇచ్ఛాపురంలో నవంబరు 18, 19న వైద్య పరీక్షలు చేయనున్నారు.

**పరిశ్రమలకు ప్రోత్సాహకాలు**

పరిశ్రమలకు మద్దతుగా, వ్యాపారాలకు ఎపిని గమ్యస్థానంగా నిలిపేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పరిశ్రమలకు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదలకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.1500 కోట్ల పారిశ్రామిక రాయితీల విడుదలకు ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ అంశంలో అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో చిన్న, మధ్య తరహా వ్యాపారులకు భారీ ఊరట లభించినట్లయింది. పేదలకు సంక్షేమ పథకాలు, పెట్టుబడులతో ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు, వ్యాపారస్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో భారీ పేలుడు

>> విజయనగరం నుండి పార్వతిపురంకి బుక్ చేయడం జరిగింది. పార్శిల్‌ను స్థానిక ఎఎన్‌ఎల్ సర్వీస్ వద్ద దించిన తర్వాత ఈ సంఘటన సంభవించింది. పేలుడు సంభవించిన ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సబ్ డివిజన్ అధికారి అంకిత సురానలతో కలిసి సందర్శించారు. ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తు చేసి, ప్రజలు ప్రయాణించే బస్సులలో పార్సిల్ సర్వీసు ద్వారా నిషేధిత మందు గుండు సామాగ్రి బుక్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షతగాత్రులను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పరామర్శించి సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జరిగిన మందు గుండు సామాగ్రి పేలుడు సంఘటన దురదృష్టకరమని అన్నారు. పార్సిల్ సర్వీసులో ప్రమాదకరమైన మందు గుండు సామాగ్రి బుక్ చేయడం సరికాదని అన్నారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రత్యేక కార్యాచరణ

>> నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు. ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే అన్ని కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరఫున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సిసిసి అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మంత్రి ఫరూక్**

దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఎపిలో అడుగు పెట్టడం, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులందరిసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా ఉద్యోగులకు డిఎ, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఊరట నిచ్చే ఎన్నో నిర్ణయాలను, పారిశ్రామిక ప్రగతికి ఆర్థిక ప్రోత్సాహకాలను దీపావళి ముందు రోజే కూటమి ప్రభుత్వం ప్రకటించడం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నదని, ప్రతి ఒక్కరు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# పెట్టుబడుల వృద్ధికే ఆస్ట్రేలియా పర్యటన

>> మని విశ్వసిస్తున్నాం' అని లోకేష్ అన్నారు.

నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 'పార్టనర్‌షిప్ సమ్మిట్2025'కు ఆస్ట్రేలియాఇండియా సిఇఒ ఫోరంను నాయకత్వ బృందంతో కలిసి పాల్గొనాలని లోకేష్ ఆహ్వానించారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్ర పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల సహకారం, టెక్నాలజీ మార్పిడి అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కే మాట్లాడుతూ, '2012లో భారత్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రుల నేతృత్వంలో ఈ ఫోరంను ప్రారంభించాం. ఇరుదేశాల అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఈ వేదికలో భాగస్వాములుగా ఉన్నారు,' అని అన్నారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసల వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యం 48.4 బిలియన్ల డాలర్లకు చేరిందని, ద్వైపాక్షి క సహకారాన్ని పెంచేందుకు సీఐఐతో కలిసి విధానపరమైన మద్దతు అందిస్తున్నామని తెలిపారు.

# కరేబియన్ నౌకను పేల్చివేసిన అమెరికా సైన్యం

**వాషింగ్టన్, అక్టోబరు 19:** కరేబియన్ సముద్రంలో కలకలం రేగింది. అమెరికా తీరం వైపు భారీగా మాదకద్రవ్యాలతో వస్తున్న ఓ సెమీసబ్‌మెర్సిబుల్ నౌకను అమెరికా సైన్యం బాంబులతో పేల్చివేసింది. అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కీలక మార్గంగా ఉన్న ఈ ప్రాంతంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు స్మగ్లర్లు అక్కడికక్కడే మరణించారు. ఈ దాడిద్వారా సుమారు 25,000 మంది అమెరికన్ల ప్రాణాలను కాపాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఘటనపై తన అధికారిక సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ స్పందించారు. "అమెరికాలోకి ప్రాణాంతకమైన ఫెంటానిల్, ఇతర మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్న భారీ సబ్‌మెరైన్‌ను మన సైన్యం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ నాకు ఎంతో గర్వకారణం. ఒకవేళ ఈ నౌక మన తీరానికి చేరి ఉంటే దాదాపు 25,000 మంది అమాయక అమెరికన్ల ప్రాణాలు కోల్పోయేవారు. ఈ దాడిలో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ఎక్స్‌లో విడుదల చేసింది. ఆ వీడియోలో, సముద్ర జలాల్లో వేగంగా ప్రయాణిస్తున్న సెమీసబ్‌మెర్సిబుల్‌పై అమెరికా హెలికాప్టర్ల నుంచి బాంబులు వర్షంలా కురవడం, అనంతరం అది పేలిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. గురువారం జరిగిన ఈ ఆపరేషన్ తర్వాత, నౌక శకలాలనుంచి ప్రాణాలతో బయటపడిన ఇద్దరిని యూఎస్ దళాలురక్షించి, తమ యుద్ధ నౌకకు తరలించాయి. పట్టుబడినవారిలో ఒకరు ఈక్వెడార్,మరొకరు కొలంబియా దేశస్థులని అధికారులు ధ్రువీకరించారు. వారిని విచారణ నిమిత్తం స్వదేశాలకు పంపిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌నుంచి కరేబియన్ ప్రాంతంలో అమెరికా ఇలాంటి ఆపరేషన్లు చేపట్టడం ఇది ఆరోసారి.



జుబిన్ గార్గ్ స్మృత్యర్థం గువాహతిలో నిర్వహిస్తున్న 'అఖండ్ థియోనామ్' కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు

# మోడీ పర్యటనలో భద్రతాలోపం!

## ప్రధాని భద్రతా వలయంలోకి అనధికార వ్యక్తులు

## ఆలస్యంగా గుర్తింపు... ధ్రువీకరించని పోలీసులు

**కర్నూలు, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనలో భద్రతా వైఫల్యం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీశైలంలోని సున్నిపెంట హెలిపాడ్‌లో ప్రధాని మోడీకి వీడ్కోలు పలికే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇతరుల పేర్లతో ఉన్న పాస్‌లతో ఇద్దరు వ్యక్తులు ప్రధాని భద్రతా వలయంలోకి వచ్చారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, నిందితులిద్దరూ.. వివిపి పాసులు దక్కించుకుని.. వాటిని ట్యాంపరింగ్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై వివరాలను పోలీసులు అధికారికంగా ధ్రువీకరించడం లేదు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. 2022లో పంజాబ్‌లో ఆందోళనకారులు రహదారిని నిర్బంధించారు. దీంతో ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లైఓవర్‌పై చిక్కుకుపోయారు. దీంతో మోడీ తన పర్యటన రద్దు చేసుకోవాల్సి వచ్చింది. అయితే ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పట్లో ఈ ఘటన పెద్ద రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే.

## రాష్ట్ర ప్రజలకు సిఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీపావళి ప్రాశస్త్యాన్ని తెలియచెబుతూ సిఎం చంద్రబాబు, రాష్ట్రం ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆకాంక్షించారు. 'దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్,దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే,పరబ్రహ్మగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినం అయిన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు డిసిఎం పవన్ దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదివారం తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకునే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని పవన్ తన దీపావళి సందేశంలో పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

20-10-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
చతుర్దశి మ.3.47
హస్త రా.8.18
వర్జ్యం : తె.5.12-ఉ.6.58
దు.మ.12.17-మ.1.04, 2)మ.2.37-3.24
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** బంధువులకు సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షించవలసి వస్తుంది.

**వృషభం:** ఇతరుల కార్యకలాపాలు, వారికి సహాయసహకారాలు అందించటంతోటే కాలం గడుస్తుంది.

**మిథునం:** మీ గురించి మీరు శ్రద్ధ తీసుకోవడానికి మాత్రం సమయం సరిపోదు.

**కర్కాటకం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పెద్దలు, అనుభవజ్ఞుల సలహాలు కూడా పాటించండి.

**కన్య :** కోర్టు కేసుల నుండి బయట పడుతారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**తుల :** రెండు, మూడు విధాలుగా ధనలాభం పొందుతారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులు పరిచయమై మీరు సహాయం అందిస్తారు.

**మకరం:** అవకాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** రాజకీయ రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** పురోభివృద్ధిలో కొంత ప్రతికూల పరిస్థితి చోటు చెడుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

21-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
● అమావాస్య సా.5.56
చిత్త రా.10.59
వర్జ్యం : తె.5.16-ఉ.7.03
దు.ఉ.8.22-9.09,
2) రా.10.24-11.11
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంత ప్రయాణాలు, నూతన పెట్టుబడులు కొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో స్తబ్ధత నెలకొంటుంది. ప్రయాణాలు.

**మిథునం:** ఆర్థికంగా చెప్పుకోదగిన ఒడుదుడుకులుండవు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** అన్నీ ప్రతికూలంగా ఉన్నా సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఆస్తి తగాదాలు చికాకు కలిగిస్తాయి. సంతాన రీత్యా సంతృప్తిని పొందుతారు.

**కన్య :** జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం పొందుతారు.

**తుల :** పట్టుదలతో ముందుకు సాగి పనులు చక్కబెట్టుకుంటారు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకంటాయి.

**మకరం:** ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయవాడ పరిధిలో కృష్ణానదిపై రెండు ఆరు వరుసల వంతెనలు!

## ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పనులు వేగవంతం

### ప్రాజెక్ట్ నిర్మాణ అంచనా వ్యయం రూ.24,791 కోట్లు

### రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం



**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి. విజయవాడ పరిధిలో కృష్ణానదిపై రెండు ఆరు వరుసల వంతెనలు నిర్మించనున్నారు. మొదటి వంతెన మున్నలూరు వద్ద 3.15 కిలోమీటర్ల మేర, రెండవ వంతెన మున్నంగి వద్ద 4.8 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది. రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో ఔటర్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మించేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోన్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది.. ఈ ప్రాజెక్ట్ కోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ)సవివర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్)ను సిద్ధం చేసి, ఆమోదం కోసం ఢిల్లీ ప్రధాన కార్యాలయానికి పంపింది. ప్రాజెక్ట్ మొత్తం వ్యయాన్ని రూ.24,791 కోట్లుగా అంచనా వేశారు. హైదరాబాద్ ఒఆర్ఆర్ పొడవు 158 కిలోమీటర్లు కాగా, అమరావతి ఒఆర్ఆర్ 190 కిలోమీటర్లతో దానికంటే పెద్దది కానుంది. ఇది రాజధానిప్రాంత అభివృద్ధిలో కీలకంగా మారనుంది. ఎన్‌హెచ్ఏఐ రూపొందించిన ప్రణాళిక ప్రకారం, అమరావతి ఒఆర్ఆర్ నిర్మాణాన్ని 12 ప్యాకేజీలుగా విభజించి చేపట్టనున్నారు. ప్రతి ప్యాకేజీని వేర్వేరు దశల్లో టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించనున్నారు. ఈ రింగ్‌రోడ్ మొత్తం ఆరు వరుసల ప్రధాన మార్గంతో, రెండు వైపులా సర్వీస్ రోడ్లు కలిపి నిర్మించనున్నారు. ప్రతి వైపు రెండు వరుసల సర్వీస్ రోడ్లు ఉండటం మొత్తం పది వరుసల రహదారి నిర్మాణం అవుతుంది. ఓఆర్ఆర్ కోసం 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేపట్టనున్నారు. మొత్తం 190 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ జరుగుతోంది. ఈ భూసేకరణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,000 కోట్లు భరిస్తుందని హామీ ఇచ్చింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లు కాగా, అందులో రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం పడనుంది. భూసేకరణ, సదుపాయాల ఏర్పాటు వంటి అంశాల్లో రాష్ట్రం సహకరిస్తుంది. ప్రాజెక్ట్ ఆమోదం పొందిన వెంటనే దశలవారీగా 12 ప్యాకేజీలుగా నిర్మాణం కొనసాగనుంది. డీపీఆర్‌లోని అన్ని ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఏఐ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అమరావతి ఒఆర్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో రాజధాని పరిసర ప్రాంతాలకు ఉత్తమ రహదారి కనెక్టివిటీ లభించనుంది. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిఅయితే రాజధాని రవాణా వ్యవస్థకు కొత్తరూపురేఖలు ఏర్పడతాయి. అదేవిధంగా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్ మార్గం గంగినేనిపాలెం అటవీ ప్రాంతం గుండా వెళ్లనుంది. అక్కడి కొండ ప్రాంతం కారణంగా రెండు టన్నెల్స్ నిర్మించాలని నిర్ణయించారు.

# కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది

## రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు సహకరించాలి: మంత్రి నారా లోకేష్



విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని విద్యా,ఐటి శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. చాలారాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్ని రంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికిమేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంది అని లోకేశ్ చెప్పారు.

**ఆ అజెండాలో ఏపీని చేర్చాలి :** అంతకుముందు ఆస్ట్రేలియాఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కేతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించాలని కోరారు. ఆస్ట్రేలియాఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో ఏపీని చేర్చాలన్నారు. ఆస్ట్రేలియాఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలన్నారు. ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఏపీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలి. ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను అక్కడ ప్రదర్శిస్తాం అని తెలిపారు. లోకేశ్ నేటి నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటిం చనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాంలో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున ఆ దేశ హై కమిషనర్ ఆహ్వానం మేరకు ఆయన అక్కడ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల్ని సందర్శించి అధునాతన బోధనా పద్ధతుల్ని అధ్యయనం చేస్తారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయ వంతం కోసం రోడ్ షోలలో పాల్గొననున్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు నిచ్చారు. ఆస్ట్రేలియా పర్యాటనలో భాగంగా తెలుగు డయా స్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందామన్నారు. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన ప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టంచేశారు. కేంద్ర సహకారం వల్ల గూగుల్ రాష్ట్రానికి వచ్చిందన్నారు.

# తిరుమల సమాచారం

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం



తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ అనుపమచక్రవర్తి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోరెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని పలువురు తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తెలంగాణ ఎంపి ఈటల రాజేందర్, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచందర్‌నాయక్, ఎంపి బలరాం నాయక్, మాజీ ఎంపి సీతారాంనాయక్ అనుచరులతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### లాసెట్ పిజిఎల్‌సెట్-2025

## సీటు కేటాయింపు ప్రక్రియ ప్రారంభం

తిరుపతి,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లాసెట్,పిజిఎల్‌సెట్ 2025 సీటు కేటాయింపు ప్రక్రియ ప్రారంభమైందని అడ్మిషన్స్ కన్వీనర్ తెలిపారు. ప్రవేశాలకోసం రిజిస్ట్రేషన్ చేసుకుని వెబ్ ఆప్షన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు తెలిపిన తేదీల ప్రకారం ప్రక్రియను పూర్తిచేసి తరగతులకు హాజరు కావాలని ఏపి లాసెట్ కన్వీనర్ చెప్పారు. వెబ్ ఆప్షన్లు ఈనెల 21, 22తేదీలు, మార్పుచేసుకునే వెసులుబాటు 23న, సీటు కేటాయింపు 25న ,కళాశాలలో ప్రవేశాలకు 27నుండి 29వతేదీ వరకు అవకాశం కల్పించారు. 27వతేదీ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పూర్తివివరాలకు అధికారిక వెబ్ సైట్ "హెచ్‌టిటిపిఎస్:సిఇటిఎస్. ఏపిఎస్‌హెచ్ఇ.ఏపి. జిఒవి.ఇన్‌ను సందర్శించాలని కోరారు.



వర్షాలకు ఆదివారం జారిన బండరాళ్ళను తొలగిస్తున్న జెసిబి

# నకిలీ మద్యంలో మునిగిపోయిన చంద్రబాబు సర్కారు

## లైడిటెక్టర్ టెస్టుకు నేను సిద్దం..ఎక్కడికి రమ్మన్నా వస్తా : మాజీ మంత్రి జోగి రమేష్




హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త: నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు. వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం.. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ప్రెస్మీట్లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బాబు చేసిన కల్తీని వైఎస్సార్సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్‌ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుందన్నారు. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది. ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదని ప్రశ్నించారు. డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుందని అద్దెపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. అద్దెపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్కయ్యాయని ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందనలేదన్నారు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు, దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయం డని ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా వస్తా..అని సవాలు విసిరారు. ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా బెల్ట్ షాపులే ఎక్కువగా ఉన్నాయని . నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారని మండిపడ్డారు.

## తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర అసహనం

విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి: దారకానిపాడుకు చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై హోంమంత్రి అనితను నివేదిక ఇవ్వాలని చంద్రబాబు కోరారు. కూటమి నేతలతో దారకానిపాడు వెళ్లి ఘటనపై సమీక్షించాలని మంత్రులను సీఎం ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాలతో మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత దారకానిపాడుకు ఆదివారం వెళ్లారు. అక్టోబర్ 2, దసరా పండుగ నాడు తిరుమల శెట్టి లక్ష్మీనాయుడి ని కారుతో ఢీకొట్టి హరిశ్చంద్ర ప్రసాద్ అనే వ్యక్తి హత్య చేశాడు. ఈ హత్య కేసు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ తరలించారు. ఈ ఘటనపై రాజకీయ దుమారం లేవడంతో సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కూటమికి చెందిన మూడు పార్టీల నేతలను బాధిత కుటుంబం దగ్గరకు వెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆయన ఆదేశాలతో మంత్రులు నారాయణ, అనిత నెల్లూరులో పర్యటిస్తు న్నారు. హత్యకు కారణాలు, పోలీస్ విచారణ, తీసుకున్న చర్యలు, బాధిత కుటుంబానికి సాయంపై సమగ్ర నివేదిక మంత్రులు, నేతలు సీఎం చంద్రబాబుకు ఇవ్వనున్నారు. అయితే నివేదికను తక్షణం అందజేసే దిశలో విచారణ జరగాలని సీఎం కోరారు.

# లక్ష్మీనాయుడు హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణం

**హోంమంత్రి వంగలపూడి అనిత**

**గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో హత్యగావించబడ్డ తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ**

**ముఖ్యమంత్రి ఆదేశాలతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా**

**బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని ఆదుకునే విషయమై ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందజేస్తామని ప్రకటించిన మంత్రులు**



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

కందుకూరు (నెల్లూరు), అక్టోబరు 19, ప్రభాతవార్త : గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్యోదంతం పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హోం శాఖా మాత్యులు వంగలపూడి అనిత తెలిపారు. అక్టోబర్ 2న హత్య జరిగిన జిల్లాలోని గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో భాదిత కుటుంబాన్ని ఆదివారం మంత్రులు అనిత, నారాయణ పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాతను, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో మాట్లాడించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత, మున్సిపల్ వ్యవహారాల మంత్రి నారాయణతో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిం దన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రి కి అందిస్తామన్నారు.

**బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు:** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు తాను వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి 2,50,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించి తక్షణం ఆ నగదును మంత్రుల సమక్షంలో బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

## 25నుండి తెలంగాణ జాగృతి 'జనంబాట'

**నాలుగునెలలు స్వామివారి ఆశీస్సులుండాలని వేడుకున్నా**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి: తెలం గాణలో బిఆర్ఎస్‌లో తలెత్తిన రాజకీయ పరిణామాలతో రానున్న నాలుగునెలలపాటు ప్రజలతో మమేకమయ్యేందుకు తెలంగాణ జాగృతి "జనంబాట"యాత్రచేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ యాత్రకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నానన్నారు. తాను చేపడుతున్న యాత్రని స్వామివారికి విన్నవించేందుకు తిరుమలకు వచ్చానన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, బాగుండాలని భగవంతుడ్ని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చెప్పారు. హాతీరాంబావాజీ బార్సీ ఉత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకున్నానని ఆమె తెలిపారు. ఆదివారం ఉదయం కవిత దంపతులు తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పార్టీ ద్రోహులను శిక్షించండి

**మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు**

**మావోయిస్టు కేంద్ర ఆధికార ప్రతినిధి అభయ్**

చర్ల, అక్టోబరు 19,ప్రభాతవార్త: మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకులుగా, విప్లవ ప్రతిఘాత కులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరి స్తున్నాం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప (రనిత) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని అభివర్ణించారు. 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం, దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవ ఆచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యూరాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు.

2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు (బసవరాజు) చనిపోయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు, విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్థం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు.

వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కేడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబరు 15న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్ధపడాలి. ప్రాణ త్యాగానికి సిద్ధపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపోయాడని అన్నారు. అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు. ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు. విప్లవోద్యమాన్ని పురోగ మనం కోసం మరింత ఆత్మవిశ్వాసంతో ధైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# కురుస్తున్న వర్షాలకు తిరుమల రెండోఘాట్‌లో పడిన బండరాళ్లు ఊహించనిచోట ఉపద్రవం

## ఇనుప'కంచే'బిగుస్తున్నా వీడని బండరాళ్ల భయం

తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి: గత నాలుగురోజులుగా వరుసగా అడపాదడపా కురుస్తున్న జోరువానలకు తిరుమల రెండో ఘాట్‌లో బండరాళ్ళు విరిగి జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఈ ఘాట్ ప్రమాదకరమని ఇప్పటికే ఐఐటి నిపుణులు హెచ్చరించారు. ఆదివారం వేకువజామున రెండోఘాట్‌లో 9వ కిలోమీటర్ వద్ద ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. బండరాళ్ళు పడటంతో ఉదయం వేళ వాహనాలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొండచరియలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు జేసీబిల సహాయంతో తోలగించారు. పెద్దపెద్ద బండరాళ్ళు రోడ్డుపై పడ్డాయి. చాలావరకు రెండోఘాట్‌లో బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ఐఐటి నిపుణులు ఆదేశాలతో టిటిడి ఇంజనీరింగ్ విభాగం కొండచరియలు జారకుండా ఘాట్‌రోడ్లో "రాక్ బోల్టింగ్,.రాక్ ఫెన్సింగ్" ఏర్పాటు చేశారు.

ఇంకా ఈ పనులు చాలావరకు జరుగుతున్నాయి. అయితే ఎవరూ ఊహించని ప్రాంతంలో వరుసగా కురుస్తున్న వానలకు ఆదివారం ఉదయం మళ్ళీ బండరాళ్ళు పడటంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎడతెరపి లేకుండా వరుసగా మూడునాలుగురోజులు వానొస్తే కొండల్లోంచి బండరాళ్ళు జారిపడతాయనే ఆందోళన అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో నెలకొంది. కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో భారీ వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు పడటం వల్ల ఎవరికీ ప్రాణనష్టం గానీ, ప్రమాదం గానీ తలెత్తలేదు. వర్షాలొస్తే ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే వాహనదారులకు, భక్తుల్లో భయం వీడ లేదు. ఎప్పుడు... ఎక్కడ. ఎలా కొండలపైనుండి జారిపడుతాయనేది ఊహించలేకపోతున్నారు. పైగా ఇప్పుడు వర్షాకాలం ఆరంభమవడం బంగాళా ఖాతంలో అల్పపీడనం, ఈశాన్యరు తుపవనాలు రాకతో వరుసగా వానలు కురుస్తున్నాయి. గతంలోనూ వరుసగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండో ఘాట్‌లో భారీగా బండరాళ్ళు జారిపడిన విషయం విదితమే. ముందుగానే అప్రమత్తంగా వ్యవహరించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇంజనీరింగ్ అధికారులు. అటవీఅధికారులు ఎప్పటికప్పుడు జారిపడిన మట్టి, బండరాళ్ళను తొలగించారు. ఇలాంటి సందర్భాలు భారీగా నాలుగురోజులు వర్షాలు కురిస్తే ఎదుర్కోకతప్పడంలేదు. తిరుమలకు చేరుకునే రెండోఘాట్ ప్రమాదకరమని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్దకాలంక్రిందటే ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు. రెండోఘాట్‌లో దాదాపు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్, రాక్‌బోల్ట్ వేయడం చేశారు. అయినా కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది నిర్దిష్టంగా గుర్తించలేకపోతున్నారు. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి.

వరుసగా రెండు, మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు.

వార్త

మీకు వీలైనంతవరకూ ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.

న-బైరన్

# కొండెక్కుతున్న చమురు దీపాలు!


రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును ఆపేస్తోంది.ఇది అమెరికా కాలజ్ఞానులమదిలోని మాట. కొండొకచే మతిలేని మాట అని కూడా అనుకోవచ్చు.భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ విషయాన్ని తమ చెవిలో చెప్పినట్లు వారు సకల లోకానికి ఢంకా భజాయించి చెబుతున్నారు. ఒకపక్క భారత్‌పై అనేక రకాల సుంకాలు విధిస్తూ ఎలాగైనా లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్న అమెరికా పాలకులు భారత్ ప్రమేయం లేకుండా ఇలాంటి ఫీలర్‌లు వదలడం దేనికోసమో అర్థం చేసుకోలేని విషయం కాదు. ఆదినుంచి రష్యాతో భారత్ చమురు వ్యాపారం చేయడం అమెరికన్ పాలకులకు సుతరామూ ఇష్టంలేదు. అలా చేయడంవల్లనే ఉక్రెయిన్‌పై రష్యా తెగబడుతోందని ఏవేవో అలనికాని మాటలు చెప్పడం అలవాటు చేసుకొంది. ఇదే రష్యా అమెరికాకు మరికొన్నియూరప్ దేశాలకు చమురు దిగుమతి చేస్తోంది. అయినా ఏ కారణం చెప్పినా ఎందుచేతనో అమెరికా భారత్‌ను మాత్రమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా ఆపాలని శతవిధాల ప్రయత్నిస్తోంది. కానీ భారత్ అమెరికా ఆంక్షలకు లొంగేటట్లులేదు. పైగాభారత్ ఆర్థికాభివృద్ధికి ఇప్పటికే అన్నివిధాల సహాయసహకారాలను అందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాది మర్ పుతిన్ భరోసా ఇచ్చారు. పైగా చైనాతో చెలిమి కూడా దక్కింది. తమకు రష్యాచమురు చౌకగా దిగుమతి అవుతున్నప్రస్తుత పరిస్థితుల్లో రష్యానుంచి చమురు కొనుగోలు ఆపేపరిస్థితి తలెత్తదు.రష్యాతో భారత్ వ్యాపార వాణిజ్య సంబంధాలు పెంచుకుంటే భారత్‌కు తన అవసరమేమీ ఉండదనే ధోరణిలో రష్యా, భారత్‌ల మధ్య సాన్నిహిత్యాన్ని తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'మిత్ర బేధం' వ్యూహాన్ని పన్నారు. పైగా మోడీ తనతో ఎప్పుడు, ఎక్కడ, ఎలాంటి సంద ర్భంలో 'రష్యాతో చమురు కటీఫ్' అన్నారో చెప్పలేకపోతున్నారు. ఏదో అస్పష్టంగా కేవలం ఆయా దేశాల మధ్యవిబేధాలు కల్పించడానికే 'ఉత్తినే' అన్నమాటలుగా జనం కొట్టేస్తున్నారు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం కొన సాగడానికి భారత్ ఎలాంటి సహాయమూ అందించడం లేదు. పైగా ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాకనే కాగితం ఖరీదుపెరిగింది.దాని ప్రభావం భారత దేశం మీడియా మీద కూడా ఉంది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నారన్న కారణంతో భారత్‌పై అమెరికా 25 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ పెంచింది కూడా. అయినా భారత్ మౌనంగానేఉంది. నిజానికి రష్యా నుంచి తక్కువ ధరకే భారత్ చమురు దిగుమతి చేసుకుంటోంది. ఒపెక్ దేశాలు అమ్మే బ్రెంట్ క్రూడ్ కన్నా తక్కువ ధరలకేమనకు చమురు అందుతోంది. దాంతో ఈ చమురును భారతదేశ రిఫైనరీలు శుద్ధిచేసి మార్కెట్ రేట్లకు ఇతర దేశాలకు ఎగుమతి చేసి లబ్ధి పొందుతోందన్న విషయం అందరికీ తెలిసిందే. రష్యా క్రూడ్ రాయితీల కారణంగా భారత్ సాలీనా రూ.22వేల కోట్లమేర రాయితీలు పొందుతోంది. ఒకానొక దశలో ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ఆపడానికి భారత్,చైనాల 100శాతం సుంకాల ఆంక్షల ద్వారా రష్యాను బలహీనపరచాలని,ఆ దేశ ఆర్థిక సంపత్తిపై దెబ్బకొట్టాలని ప్రయత్నిస్తోన్నమాట అక్షరాలా నిజం.నాటో దేశాలు సైతం రష్యా నుంచి చమురు ఉత్పత్తులు, పలు రకాల ఇంధనాలను దిగుమతి చేసుకోవడం క్షమించరాని నేరమంటూ ట్రంప్ఏనాడో అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రంప్ వైఖరి,వాచాలతలను పూర్తిగా అధ్యయనం చేశాకనే అసలు విదేశీ పరాధీనతను తగ్గించుకోవాలని భారత ప్రధాని ఆ నినాదాన్ని చేపట్టారు. చమురు దిగుమతి, శుద్ధికేంద్రాల్లో శుద్ధి జరిగాక కొంతలాభంతో ఇతరులకు అమ్మ డం ద్వారా లబ్ధి పొందుతున్న భారత్ రష్యా చమురు కొనుగోలు కోసం మరోదారి పడ్తుందనేది కల్ల. ఈ సందర్భంలో ట్రంప్ మోడీ పేరిట చెబుతున్న ఏవిషయమైనా, ఎలాంటి వ్యాఖ్యానమైనా ఆయన నోటంట చెబితే ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మనక్కర్లేదు.అంతేగాక ఏ దేశంతో వ్యాపార సంబంధాలు పెట్టుకోవాలో ఎవరితో పెట్టుకోకూ డదో నిర్దేశించగల శక్తి ఏ ఇతర దేశానికీలేదు. అలాంటి సందర్భాలను విశ్లేషించుకోగలిగితే అంతర్జాతీయ స్థాయిలోవిధాన నిర్ణయం చేయగలస్థితి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికే ఉంటుంది. రష్యా నుంచి ప్రతిరోజు 17లక్షల బ్యారెళ్ల ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఆ మధ్య ఉక్రెయిన్ వార్‌లో చమురు శుద్ధికర్మాగారాలు దెబ్బతిన్నప్పుడు మాత్రమే చమురు సరఫరా తగ్గింది. భారత్ కూడా ప్రత్యామ్నాయాల కోసం ఎదురు చూసింది. అంతే తప్ప రష్యానుంచి చమురు దిగుమతి ఆపే ప్రసక్తేలేదని భారత్ ఏనాడో స్పష్టంచేసింది.అయినా ట్రంప్ భారత్, రష్యాల మధ్యవిబేధాలు సృష్టించేందుకే ఇలాంటి వ్యూహంతో సమస్యను తీవ్రతరం చేస్తున్నారు. కేవలం భారత్ ఇంధన అవసరాలకు మాత్రమే చమురు కొనుగోలు చేస్తున్నామని ఎన్నోసార్లు భారత్ చెప్పజూసినా అమెరికా వినే పరిస్థితి లేదు. ఇంతకుముందు చమురు దిగుమతులుతగ్గి సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు కూడా వెనిజులా, ఇరాన్‌ల నుంచి చమురు కొనుగోలు చేయాలని తలపెట్టినప్పుడు భారత్‌కు అమరికా ఎలాంటి చేయూతనందివ్వలేదు. పైగా రష్యా నుంచి చమురు దిగుమతులు ఆపేయాలని ఒత్తిడిచేయడం అమెరికా అవివేకాన్ని తెలుపుతోంది.రష్యాతో మనది చిరకాల మైత్రి అని తెలిసినా అమెరికా భారత్‌పై ఒత్తిడి చేయడం పరోక్షంగా ఇతరదేశాల మధ్య భారత్ ప్రతిష్టను ప్రధాని మోడీ గౌరవాన్ని మసకబార్చేందుకు చేసేప్రయత్నంగాకనపడుతోంది. ఒకపక్క అమెరికా భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునే చర్చలు సాగుతుండగా మరోపక్క ట్రంప్ చౌకబారు ఎత్తుగడలు ఎవరికి లాభమో!

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



స్వామి వివేకానంద

మానవజాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు. కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం ఎవరూ చూడరు.



లియో టాల్‌స్టాయ్

# ప్రజావాక్కు



## అన్నీ అబద్ధాలే

ఇది మూడు దశాబ్దాలుగా ఇంకా కొలిక్కి రాని అంతులేని కథ, వ్యధ. అన్ని పార్టీల ప్రభుత్వాలు ఈ పెన్షనర్లను సమాజంలోని వ్యక్తులుగాఏనాడుపరిగణించలేదు. 2014లో బి.జె.పి. పార్టీ కనీస పెన్షను మూడువేలు చేస్తామని వాగ్దానం చేసి పదవిలోకి వచ్చింది. గుప్పెడు కమిటీలు, డజన్ల పార్లమెంటు సభ్యులు, కనీస పెన్షన్ను పెంచమని అనేకసార్లు కేంద్రప్రభుత్వానికి విన్నపం చేస్తూనే ఉన్నారు.అక్టోబరు 13వ తేదీన ఢిల్లీలో జరిగిన సెంట్రల్ బోర్డు ట్రస్టు సమావేశంలో కచ్చితంగా కనీస పెన్షను నిర్ణయం జరుగుతుందని ఆశించడం జరిగింది. నేషనల్ ఏజిటేషన్ కమిటీ వారు కేంద్రకార్మికమంత్రి మన్సుఖ్ మాండవియాని ఎప్పుడుకలిసి అడిగినా ఆయనదగ్గర ఒకే సమాధానం సిద్ధంగా ఉంటుంది. అదేమంటే మీ సమస్య మా దగ్గర యాక్టీవ్ కన్సిడరేషన్‌లో ఉందని. అన్నీ అబద్ధాలే.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## యూరియా ఉత్పత్తి పునరుద్ధరణ

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌లో యూరియా ఉత్పత్తి తిరిగి ప్రారంభమవడం వ్యవసాయ, పారిశ్రామికరంగాలకు శుభవార్తగా చెప్పుకోవచ్చు. ఉత్పత్తి నిలిచినకాలంలో రైతులు, ఎరువుల పంపిణీదారులు తీవ్ర ఆందోళనకుగురయ్యారు.యూరియా సరఫరాలోపం కారణంగా పంటల సాగుపనులకు అంతరాయం కలిగే ప్రమాదంతలెత్తింది.ఇప్పుడుఉత్పత్తి పునరుద్ధరణతో యూరియా అందుబాటులోకి రావడం రైతులకు నిజమైన ఊరట కలిగించింది.పునరుద్ధరణ దేశీయఎరువులఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా ఒక ప్రధాన అడుగుగా నిలిచింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## బదలీ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్‌స్కూల్స్‌లోపనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు,టీజీటీలబదలీలను నిర్వహించిన వారికి వెంటనే పోస్టింట్ ఇవ్వాలి.పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడివారిన అక్కడే ఉంచినట్లయితే బదలీలు వృధా అవుతాయి. కొంత మందికి పోస్టింగ్ ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం బాధాకరం. మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికైనా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. వెంటనే పోస్టింగ్ కల్పించాలి.

-టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

## అనుమతి లేని ప్లాంట్లను సీజ్ చేయాలి

ప్రస్తుత కాలంలో స్వచ్ఛమైన తాగునీరు ఆరోగ్యానికి మౌలిక అవసరం.అయితే ఇటీవల రెండుతెలుగురాష్ట్రాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లు పెరిగిపోవడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారింది. కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకుండానే ఈ ప్లాంట్లు సాధారణ లేదా మురికినీటిని క్లోరిన్, రసాయనాలుకలిపి ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఈనీటిలో బ్యాక్టీరియా,వైరస్‌లు, భారీ లోహాలు ఉండే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో ప్రజలు టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు వంటివ్యాధులతోబాధపడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు అత్యంత ప్రభావితమవుతున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలనే దురాశ, ప్రభుత్వ తనిఖీలలో లోపాలు, ప్రజల్లో అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ వ్యాపారం వేగంగా విస్తరించింది. నకిలీ నీరు తక్కువ ధరకు లభించడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు దీనికి బలవుతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలుతీసుకోవాలి.అనుమతిలేని ప్లాంట్లనుతక్షణమే సీజ్ చేయడం, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## దేశ సమైక్యత అవసరం

లద్దాక్ తన స్వయం నిర్ణయం తీసుకునే విధంగాఉండాలి. తన రాజకీయ నిర్ణయం తీసుకునే విధంగా ఉండాలి. తన అభివృద్ధి ప్రణాళికలు తానే రూపొందించుకోవాలి.అప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుంది. సమానత్వ అభివృద్ధి సాధ్యం అవుతుంది.వాళ్లుకూడా అదేకోరుకుంటున్నారు. కేంద్రీకృత ప్రణాళిక అమలు కాకూడదు, వికేంద్రీకృత ప్రణాళికలు వారు కోరుకుంటున్నారు. అయితే ఒకటి దేశ సమైక్యత సమగ్రతకు భంగం కలుగని రీతిలో వారు అభివృద్ధి కావాలె అప్పుడే శాంతియుత ప్రజాస్వామిక లద్దాక్ సాధ్యం అవుతుంది.

- భారత అవినాష్,జనగామ

## మద్యాన్ని నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చే జనం ఆ మార్గం గుండా వస్తారు. మద్యం సేవకులుమోతాదుఎక్కువై ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు.కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా దుకాణదార్లు ఏమి చేయలేకపోతున్నారు.

-బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విత్తన పరాధీనత నుంచి బయటపడలేమా?

**విత్తన ఒడంబడికలో ప్రతిపాదించిన సవరణ ప్రతిపాదనలు రైతుల హక్కులను, ఆయా దేశాల విత్తన సార్వభౌమత్వాన్నిహరించి, విత్తనాలపై పూర్తిగా బహుళ జాతి సంస్థల ఆధిపత్యం ఏర్పడేందుకేనని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. దేశాల సాంప్రదాయ విత్తనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. బహుళజాతి సంస్థల విత్త నాలనే అధిక ధరలకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో పత్తి విత్తనాలను మోన్శాంటో అధిక ధరలకు అమ్ముతున్న అనుభవం ఉంది. విత్తన ఒడంబడికలో చేయనున్న సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, వేలాది సంవత్సరాలుగా విత్తనాలపై సార్వభౌమాధికారం కలిగిన దేశాలు, రైతులు ఆ విత్తనాలపై హక్కును కోల్పోతారు. విత్తన పరాధీనత ఏర్పడుతుంది. రైతుల విత్తన హక్కులను హరించే అంతర్జాతీయ విత్తన ఒడంబడికను, దానికి తలపెట్టిన సవరణలను ఉపసంహరించాలని అన్ని దేశాల రైతాంగం తక్షణ కర్తవ్యం ఉద్యమించటమే.**

బొల్లిముంతసాంబశివరావు

అంతర్జాతీయ విత్తన ఒడంబడికకు 2025 నవంబర్ 24 నుంచి 29 వరకు పెరూ దేశంలోని లిమాలో జరగనున్న 11వ పాలకమండలి సమావేశంలో వర్కింగ్ గ్రూపు ప్రతిపాదించే సవరణ ముసాయిదాపై చర్చ జరగనుంది. ఈ సవరణలను ప్రపంచ రైతుకూటమి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒక దేశం వ్యవసాయ వారసత్వాన్ని లేదా జన్యుపరమైన వనరులను ఇతరదేశాలకు ఇచ్చిపుచ్చుకోవటానికి ఎటువంటి నియమనిబంధనలు పాటించాలో నిర్ణయించేందుకు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ )అంతర్జాతీయ ఒడంబడికను 2002లో కుదిర్చింది. దాని పేరే యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ట్రీటీ ఆన్ ప్లాంట్ జనటిక్ రిసోర్సెస్ ఫర్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్. ఈ ఒడంబడికపై భారత్ సహా 154 దేశాలు సంతకాలు చేశాయి. 2004 నుంచి ఈ ఒడంబడిక అమల్లోకి వచ్చింది. దీన్ని సభ్యదేశాలన్నీ విధిగా పాటించాలి. దీని ప్రభావం వారసత్వ మేధా హక్కులపై గణనీయంగా ఉంటుంది. 64 రకాల విత్తనాలు, మొక్కలు, వంగడాలు దీని పరిధిలోకి వస్తాయి. ప్రపంచంలో ఈపంటలకు సంబంధించిన 70లక్షలకు పైగా విత్తనాల నమూనాలు అంతర్జాతీయ స్థాయిలో విత్తన నిధుల్లో అందుబాటులోకి వచ్చాయి. ఈ విత్తనాలను ఉపయోగించుకుని సరికొత్త వంగడాల తయారీపై 28 వేలకు పైగా విత్తన సంస్థలు పరిశోధనలు చేస్తున్నాయి. వీటిల్లో బేయర్, కోర్టెవా, సిజెంటా, బిఎఎస్ఎఫ్ఎమ్ కంపెనీలు విత్తన రంగంపై ఆధిపత్యం చలాయిస్తున్నాయి. విత్తనం ప్రకృతి మనుగడకు, ఆహార భద్రతకు, వ్యవసాయానికి, విత్తనంపై రైతుల సాంప్రదాయ పారంపర్య హక్కులకు మూలాధారం. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో ప్రత్యేక విత్తనాలు, వంగడాలు ఉన్నాయి. స్వతంత్రమైన దేశంలో అనాధిగా ఉన్న విత్తనాలు, మొక్కలు, వంగడాలు వాటి జన్యవనరులు ఆ దేశం సొత్తు. వేలాది సంవత్సరాలుగా వీటిని సాగు చేస్తూ, తమ పొలాల్లో సేద్యానికి, ఇతర రైతులతో పంచుకుంటూ జీవనం సాగిస్తున్న రైతాంగం సొత్తు విత్తనం. ఐక్యరాజ్యసమితిలో పెట్టుబడిదారీ దేశాల ఆధిపత్యమే కొనసాగుతున్నది. అమెరికా, యూరోపియన్ దేశాలు ఐక్యరాజ్యసమితిని శాసిస్తున్నాయి. ఫలితంగా అది తీసుకునే నిర్ణయాలు పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. దాని నేతృత్వంలో కుదిరిన విత్తన ఒడంబడిక కూడా అందుకు మినహాయింపు కాదు. ఈ ఒప్పందం పెట్టుబడిదారీ దేశాల బహుళజాతి విత్తన సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పే విధంగా ఉంది. వెనకబడిన దేశాల విత్తన జన్యువులను సేకరించి తమవద్ద ఉన్న టెక్నాలజీతో అభివృద్ధి చేసిన విత్తనంపై బహుళజాతి సంస్థలుపేటెంట్ హక్కులు పొంది, వాటి అనుమతి లేకుండా ఏ దేశ రైతులు ఉపయోగించినా నేరంగా పేర్కొన్నాయి. తమ విత్తన జన్యువుల ద్వారా తయారు చేసిన విత్తనాలను వెనుకబడిన దేశాలు ఉపయోగించుకునే హక్కును బహుళజాతి సంస్థల పేటెంట్ హక్కు హరిస్తుంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు ముందుకు తెచ్చిన ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలు, విత్తనాలపై మేధోసంపత్తి అనే దాన్ని రక్షించడానికి అనేక నిబంధనలను కలిగి ఉన్నాయి. అటువంటి పెట్టుబడులను స్వాధీనం చేసుకుంటే లేదా జాతీయం చేస్తే లేదా వాటి నుండి ఆశించిన లాభాలు ప్రమాదంలో పడితే అప్పుడు ఆదేశాలకు చెందిన విత్తన సంస్థలు పెట్టుబడి ఉన్న దేశాలపై కోర్టులో దావా వేయవచ్చు. దీన్ని గమనిస్తే అంతర్జాతీయ విత్తన ఒడంబడిక బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసమే అన్న వాస్తవం వెల్లడి అయ్యింది. ఇంత ప్రమాదకరమైన బహుళజాతి సంస్థల విత్తన వ్యాపారాలకు భారత దేశ పాలకులతో పాటు అనేక దేశాల పాలకులు అనుమతించడం వారి రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒడంబడిక జరిగి 20 సంవత్సరాలు గడిచిన తర్వాత ఇప్పుడు సవరణల ప్రతిపాదనలు జరుగుతున్నాయి. ఈ సవరణ ప్రతిపాదనలు రైతాంగ హక్కులకు భంగం కలిగించేవిగా ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా రైతు సంఘాలు, రైతాంగం వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న 64 విత్తనాలతో పాటు ఇతర మొక్కల జన్యువులను కూడా చేర్చాలన్న ప్రతిపాదన సవరణల ముసాయిదాలో ఉందని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. విత్తన ఒడంబడికలో ప్రతిపాదించిన సవరణ ప్రతిపాదనలు రైతుల హక్కులను, ఆయా దేశాల విత్తన సార్వభౌమత్వాన్నిహరించి, విత్తనాలపై పూర్తిగా బహుళ జాతి సంస్థల ఆధిపత్యం ఏర్పడేందుకేనని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. దేశాల సాంప్రదాయ విత్తనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది.బహుళజాతి సంస్థల విత్తనాలనే అధిక ధరలకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో పత్తి విత్తనాలను మోన్శాంటో అధిక ధరలకు అమ్ముతున్న అనుభవం ఉంది. విత్తన ఒడంబడికలో చేయనున్న సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, వేలాది సంవత్సరాలుగా విత్తనాలపై సార్వభౌమాధికారం కలిగిన దేశాలు, రైతులు ఆ విత్తనాలపై హక్కును కోల్పోతారు.విత్తన పరాధీనత ఏర్పడుతుంది. రైతుల విత్తన హక్కులను హరించే అంతర్జాతీయ విత్తన ఒడంబడికను, దానికి తలపెట్టిన సవరణలను ఉపసంహరించాలని అన్ని దేశాల రైతాంగం తక్షణ కర్తవ్యం ఉద్యమించటమే. •



# పేద విద్యార్థులకు వరంగా 'విద్యాశక్తి'

వి.వి. రమణ

భారత సమాజంలో అన్ని వర్గాల వారికి ఏ విధమైన తారతమ్యాలు లేకుండా విద్యావకాశాలను అందించాలన్నారు మన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి అయినాఅబుల్ కలాం ఆజాద్. ఆ విధంగానే అందరికి సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అభ్యసించేందుకు 'విద్యా శక్తి' అనే రూపంలో మార్గాన్ని వేసింది మన రాష్ట్ర విద్యాశాఖ. విద్యాశాఖ చేపడుతున్న మార్పులలో భాగంగా రెండు ముఖ్య విషయాలను గమనించవచ్చు. అందులో ఒకటి 'విద్యా శక్తి' రూపంలో సమాన విద్య. ఇక్కడ గమనించగల సమాన విద్య అనగా పట్టణాలకు దగ్గర ఉన్నవారు లేదా ధనం ఉన్నవారు నీట్,జేఈఈ, ఎంసెట్ లాంటి కోచింగ్స్‌కు వెళ్లి తమ జీవిత లక్ష్యమైన ఉన్నత విద్యకు మార్గాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. మరి అలాంటి వారితో పాటు పేద విద్యార్థులు, గ్రామీణ ప్రాంత విద్యార్థులను వారితో సమానం చేయు ఉద్దేశంతో అలానే వారి ఉన్నత విద్యకు మార్గం అందించేందుకు అవే నీట్, జేఈఈ, ఎంసెట్ లాంటి కోచింగ్స్‌ను ప్రభుత్వ పాఠశాల కళాశాలలు అయినా ఏపీమోడల్ స్కూల్స్,ప్లస్ టు స్కూల్స్ లాంటి వాటిలో చదువుతున్న విద్యార్థులకు విద్యాశక్తి రూపంలో ఉన్నత విద్యను చేరువ చేయడం చేస్తుంది విద్యాశాఖ. రెండవ విషయాన్ని పరిశీలిస్తే ఇదే విద్యాశక్తిని ఆసరా చేసుకుని ఉన్నత విద్యను అందుకోవడం తద్వారా పేద విద్యార్థులు నవీన తరగతులైన టెక్నికల్ ఎడ్యుకేషన్ అందిపుచ్చుకొని వారి కలలను సాకారం చేసుకొనుటకు అవకాశం ఉన్నదనిపిస్తుంది ఇది చూసేవారికి. అయితే ఇలా విద్యాశక్తి ద్వారా ఉన్నత విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో నీట్, జేఈఈ, ఎంసెట్‌లకు కోచింగ్ తరగతులు ప్రారంభించినట్లు పబ్లిసిటీ లేకపోవుట వలన కొంతమంది విద్యార్థులకు ఇది మంచి అవకాశం అనే అవగాహన లేకపోవడం లాంటి పరిస్థితులు ఉండకుండా జాగ్రత్త పడాలని విద్యావేత్తలు అభిప్రాయాలు వ్యక్తపరచవలసిన పరిస్థితి ఎదురవుతున్నాయి. గత సంవత్సరంలో విద్యాశక్తి ద్వారా సుమారుగా 1800 మంది విద్యార్థులకు మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ల ద్వారా ఆన్లైన్ కోచింగ్ అందించగా అది ఆశాజనకమైన ఫలితాలను అందించటం జరిగింది. దీనిని అనుసరించి ఈ విద్యా సంవత్సరం మొదటి నుండే ఏపీ మోడల్ స్కూల్స్ ప్లస్ టు స్కూల్స్ లాంటి వాటిలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఎంసెట్, నీట్,జెఇఇలాంటి కోచింగ్స్‌ను అందించేందుకు ఇంటర్ మొదటి సంవత్సరం నుండే కోచింగ్ క్లాస్‌లను ఆన్లైన్,ఆఫ్లైన్ ద్వారా ప్రారంభించడం అనే నిర్ణయం విద్యాశాఖ తెచ్చిన సంస్కరణలో ఇదొక గొప్ప మైలురాయి అనే విషయాన్ని ఘంటాపథంగా చెప్ప వచ్చునే అభిప్రాయం కలుగుతుంది నేటి సమాజానికి. మన భవిష్యత్తు తరాలైన నేటి విద్యార్థులు దీనిని ఉపయోగించుకునేందుకు, ఈపరిస్థితులు అనుకూలంగా ఉండేందుకు వీటిపై పర్యవేక్షణను సైతం విద్యాశాఖ వారు టాప్ ప్రయారిటీ ఇవ్వడం చూస్తే ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉండవచ్చునే అభిప్రాయం కలగక మానదు ఇది చూసేవారికి. విద్యా సౌకర్యాల కల్పనలో ప్రాంతీయ అసమానతలను సవరించాలి.గ్రామీణ, ఇతర వెనుకబడిన ప్రాంతాలలోమంచి విద్యా అవకాశాలు కల్పించాలని జాతీయ విద్యా విధానం నొక్కి చెప్పింది. తదణుగుణంగా విద్యాశక్తి ద్వారా పట్టణ ప్రాంత విద్యార్థులకు ఏ విధంగా అయితే ఉన్నత విద్యా అవకాశాలకు కోచింగ్ అందుబాటులో ఉన్నదో అదే మాదిరిగా గ్రామీణ విద్యార్థులకు నీట్,జెఇఇ, ఎంసెట్ లాంటి కోచింగ్స్ అందుబాటులోకి తెచ్చింది మన రాష్ట్ర విద్యా కార్యక్రమమైన విద్యాశక్తి. అందుకనే ఇది జాతీయ విద్యా విధానం ఆశయాన్ని సైతం నెరవేరుస్తున్నట్లుగా ఉన్నదని అభిప్రాయం కలుగుతుంది నేటి సామాజికవేత్తలకు.మానసిక వికాసం, స్వేచ్ఛాయుత ఆలోచనలను పెంపొందించేందుకు యువకులను ఉన్నత విద్యను అభ్యసించవలసినదిగా 'మహా నాయకుడైన బిఆర్ అంబేద్కర్' నొక్కి ఒక్కాణించారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ పేదవిద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన విద్యాశక్తి ద్వారా వివిధ రకాల కొచ్చింగ్స్‌ను అందించడం ద్వారా అది ఉన్నత విద్య చదివేందుకు యువతకు బాటలు వేసినట్లుగా ఉన్నదని భావించడానికి అవకాశం ఉన్నదని చెప్పేందుకు ఎటువంటి అతిశయోక్తి లేదనే అభిప్రాయం కలుగుతుంది. మరో కోణంలో కూడా మనం విద్యాశక్తిని పరిశీలించినట్లయితే ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే స్లో లర్నర్స్ ఉంటున్నారో వారి కోసం ప్రత్యేక దృష్టి సారించేందుకు విద్యాశాఖ తగు ప్రణాళికలను రచించింది. దీనిని అనుసరించి కొంత సమయం ఉపాధ్యాయులు స్లో లెర్నర్స్‌పై స్పెషల్ ఫోకస్ చేయవలసి ఉంటుంది. అలాంటి విద్యార్థులలో ఉన్న ఆత్మన్యూనతా భావనను ఉపాధ్యాయులు తగ్గించి వారిని తగువిధంగా ప్రోత్సహించేందుకు సమాయత్తం అవుతున్నారు. దీనిద్వారా వెనకబాటులో ఉన్న విద్యార్థులు సైతం రాబోవు రోజులలో ముందు వరుసలలో ఉండేందుకు అవకాశం కలదని విశ్వసించవచ్చు. పేద విద్యార్థులకు వరంగా భావిస్తున్న ఈ విద్యాశక్తి కార్యక్రమాలను విద్యాశాఖ సూక్ష్మంగా గమనించేందుకు తగు ప్రణాళికలను సైతం సిద్ధం చేసిందనే భావించాలి. సమాజానికి ఉపయోగపడే ఎన్ని కార్యక్రమాలైనా పర్యవేక్షణలేకపోతే దాని స్థితిగతులు అర్థం కాని విధంగా ఉంటుంది.నేడు మన విద్యావ్యవస్థలో వచ్చిన కొన్నిమార్పుల దృష్ట్యా అవి ఎంత వరకు ఆశించిన ఫలితాలను అందుకుంటున్నాయో అనే విషయాన్ని గమనించుకునే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయిలలో అకడమిక్ ఫార్మ్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఫారమ్స్ క్రిందిస్థాయి పాఠశాలల వరకు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను సావధానంగా పరిష్కరిస్తూ తగినవిధంగా ఫలితాలను రాబట్టేందుకు తగిన సూచనలను చేయటానికి పూనుకుంటుంది. అంతేకాకుండా మారిన విద్యా విధానాలు, అమలు తీరుతెన్నులను పరిశీలించి వాటి బలోపేతానికి కృషి చేసేందుకు గ్రేడింగ్ విధానాలు పెంచేందుకు తగు ప్రణాళికలతో ముందుకువెళ్లేందుకు ఈఅకాడమిక్‌ఫార్మ్స్ సంసిద్ధంగా ఉన్నాయనే అభిప్రాయం కలుగుతుంది. •



# టపాసుల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం.లోనే వెదురు (బాంబూ)టపాకాయలు వాడినట్లు ఆధారాలున్నాయి. దాన్ని చైనా భాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కనిపెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్‌పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్‌ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464 డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించి వుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70శాతం శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవుతున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16సం.లోపు వారు 30మంది వున్నారు. అందులో 90శాతం మంది ఆడపిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్నివున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేకపోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాక్టరీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయపడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగివుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాటకూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాటకూడదు.కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడుతున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో



చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్లుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చకూడదు.ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్‌లను వాడి టపాకాయలను వెలిగించకూడదు. శానిటైజర్‌లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్‌లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండుగడ్డి, పూరిగుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చకూడదు.టపాకాయలను కాల్చివాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకరపువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గర ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరుపోయరాదు. తర్వాత ధారగా పోయాలి. లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. ఇది చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించడానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టుకట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి. టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావరణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు.వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసుకుందాం.పర్యావరణ పరిరక్షణ దీపావళినిజరుపుకుందాం. •

# 25 మందితో ఎంఐఎం జాబితా



## ఇద్దరు హిందువులకు అవకాశం

### సివాన్ నుంచి క్రికెటర్ కైఫ్ పోటీ



బీహార్‌లో ఇంకా 'సర్దుబాట్ల' లోనే కూటములు

**పాట్నా, అక్టోబరు 19:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి ఆదివారంనాడు 25మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో ముస్లిమేతరులు ఉన్నారు. టీమిండియా మాజీ క్రికెటర్‌కు మజ్లిస్ టికెటిచ్చింది. ఎంఐఎంకు ఉన్న ఏకైక ఎమ్మెల్యే అఖ్తరుల్ ఇమాన్ పేరు కూడా జాబితాలో ఉంది. ఏఐఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ కథనం ప్రకారం, ముస్లిం జనాభా అధికంగా ఉన్న సీమాంచల్ రీజియన్‌పై ప్రధానంగా ఫోకస్ పెట్టింది. భారత మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ 'సివాన్' నుంచి పోటీ చేస్తున్నారు. గయ దక్షిణ-మధ్య జిల్లాలోని రిజర్వ్ సీటు సికంద్రా నుండి మనోజ్‌కుమార్ దాస్‌ను ఎంఐఎం నిలబెట్టింది. ఇక్కడ ఎన్‌డిఎ తరఫున, సిట్టింగ్ ఎమ్మెల్యే హెచ్ఎఎం అధినేత జితిన్ రామ్ మాంఝీ తనయుడు ప్రఫుల్ కుమార్ మాంఝీ బరిలో ఉన్నాడు. నేపాల్ సరిహద్దులోని తూర్పు చంపారన్ నియోజకవర్గం నుంచి రాణా రంజీత్‌సింగ్‌కు ఎంఐఎం బరిలోకి దించింది. మాజీ మంత్రి, మధుబన్ సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపినేత రానా రణ్‌ధీర్‌సింగ్ సోదరుడు కావడం విశేషం. గత ఎన్నికల్లో 19 స్థానాల్లో పోటీచేసి 5 సీట్లు గెలిచింది. అయితే, తదనంతర రాజకీయపరిణామాలతో నలుగురు ఎమ్మెల్యేలు ఆర్‌జెడిలో చేరిపోయిన విషయం తెలిసిందే.

**జెఎంఎం ఒంటరిగానే బరిలోకి**

మహాఘట్ బంధన్‌లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కిరాలేదు. కూటమిలోని భాగస్వామ్య పార్టీ జెఎంఎం ఈసారి ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య తెలిపారు. ఆరు స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. జార్ఖండ్ సరిహద్దులోని ప్రాంతాలపైనే జెఎంఎం ప్రధానంగా దృష్టి సారించింది. చకాయ్, ధామ్దహ, కటోరియా(ఎస్‌టి), పిర్‌పెయింతి, మణిహారి(ఎస్‌టి), జముయి స్థానాల్లో జెఎంఎం పోటీ చేయాలని నిర్ణయించినట్లు సుప్రియో భట్టాచార్య వివరించారు.

**24 నుంచి ప్రధాని మోడీ ప్రచారం**

బీహార్ ఎన్నికల్లో ఎన్‌డియే అభ్యర్థుల తరఫున ఈ నెల 24 నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రచారంచేయనున్నారు. సమస్తిపూర్ నుంచి మోడీ ఎన్నికల ప్రచారం శ్రీకారం చుట్టనున్నారని బిజెపి బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్ తెలిపారు. ఆతర్వాత బెగుసరాయ్‌లో మరో ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొంటారని, ఈ నెలాఖరులోపు నాలుగు కంటే ఎక్కువ ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి పాల్గొంటారని దిలీప్ జైశ్వాల్ వివరించారు. దాదాపు 25 ప్రచార సభల్లో మోడీ పాల్గొనేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. నితీశ్‌కుమారే ఎన్‌డియేముఖ్యమంత్రిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నామని కేంద్రమంత్రిగిరిరాజ్‌సింగ్ తెలిపారు.



## సిఎం రేఖాగుప్తాపై దాడికేసులో 400 పేజీల ఛార్జిషీట్

**న్యూఢిల్లీ,అక్టోబరు 19:** ఢిల్లీముఖ్యమంత్రి రేఖాగుప్తాపై దాడికి పాల్పడిన సంఘటనలో ఢిల్లీపోలీసులు సకారియా రాజేష్‌భాయ్ ఖీమీజ్జభాయ్ అనే నిందితుడిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేసారు. సుమారు 400 పేజీలకుపైగా ఈ ఛార్జిషీటు దాఖలయింది. రాజేష్‌తోపాటు ఆతడి మిత్రుడు సయ్యద్ తహ్సీన్‌అజాపైనా వివిధ అభియోగాలకింద ఈ ఛార్జిషీటు దాఖలు చేసారు. వీధికుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను సమర్థించారన్న కారణంతో ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై నిందితుడు ఆగ్రహంతో ఉన్నాడని ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. 40మందికిపైగాసాక్షుల వాంగ్మూలాలను అందులో పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఈ ఛార్జిషీటును పరిగణనలోనికి తీసుకున్న కోర్టువిచారణను ఈనెల30కి వాయిదా వేసింది.

## తండ్రికి కొవిడ్19 సోకితే పుట్టబోయే పిల్లల మెదడు ఎదుగుదలలో లోపాలు

**మెల్‌బోర్న్, అక్టోబరు 19:** కరోనా మహమ్మారి మానవాళిపై చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. అయితే, ఈ వైరస్ ప్రభావం కేవలం సోకిన వ్యక్తికే పరిమితం కాదని, వారి తర్వాతి తరంపైనా పడొచ్చన్న ఒక కొత్త అధ్యయనం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గర్భధారణకు ముందు తండ్రికి కొవిడ్19 సోకితే, పుట్టబోయే పిల్లల మెదడు ఎదుగుదల, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఈ పరిశోధనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ అధ్యయన వివరాలను ప్రఖ్యాత సైన్స్ జర్నల్ నేచర్ కమ్యూనికేషన్స్ ప్రచురించింది. ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీకి చెందిన ఫ్లోరే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్స్ పరిశోధకులు ఈ సంచలన అధ్యయనాన్ని నిర్వహించారు. వారి పరిశోధన ప్రకారం, కోవిడ్19కు కారణమయ్యే సార్స్ కోవ్2 వైరస్, తండ్రి శుక్రకణాల్లో అణుస్థాయిలో మార్పులు తీసుకువస్తోందని తేలింది. ఈ మార్పుల కారణంగా, వారికి పుట్టే పిల్లల్లో ఆందోళన సంబంధిత ప్రవర్తనలు ఎక్కువగా కనిపించాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా, పరిశోధకులు మొదట మగ ఎలుకలకు కరోనా వైరస్ సోకేలా చేశారు. అవి పూర్తిగా కోలుకున్న తర్వాత, ఆరోగ్యంగా ఉన్న ఆడ ఎలుకలతో జత కట్టించారు. ఆశ్చర్యకరంగా, కరోనా బారినపడిన తండ్రి ఎలుకలకు పుట్టిన పిల్లలన్నింటిలోనూ అధిక స్థాయిలో ఆందోళన లక్షణాలు కనిపించాయి. ముఖ్యంగా, ఆడ పిల్ల ఎలుకల మెదడులోని హిప్పోక్యాంపస్ భాగంలో జన్యువుల పనితీరులో మార్పులు గుర్తించారు. జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, ఆందోళన వంటివాటిని నియంత్రించడంలో ఈ భాగం చాలా కీలకం. తండ్రి శుక్రకణాల్లోని కొన్ని ఆర్ఎన్ఏ అణువులను కరోనా వైరస్ మార్చేయడమే దీనికి కారణమని పరిశోధకులు తేల్చారు. ఈ ఆర్ఎన్ఏ అణువులు మెదడు అభివృద్ధికి సంబంధించిన జన్యువులను నియంత్రిస్తాయి. వీటిలో మార్పులు రావడం వల్ల పిల్లల నాడీ వ్యవస్థ ఎదుగుదలపై ప్రభావం పడుతోందని అధ్యయన సహ రచయిత్రి డాక్టర్ కరోలినా గూబర్ట్ తెలిపారు. పస్తుతానికి ఈ అధ్య యనం ఎలుకలపైనే జరిగినప్పటికీ, దీని ఫలితాలను తేలికగా తీసుకోలేమని పరిశోధక బృందానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ ఆంథోనీ హన్నన్ హెచ్చరించారు.

# కాల్పుల విరమణకు పాక్, అఫ్ఘాన్ అంగీకారం

## ఫలించిన దోహా శాంతి చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** అఫ్ఘానిస్థాన్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు తెరపడింది. ఇరు మధ్య జరిగిన శాంతి చర్చలు ఫలించాయి. ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో దోహా వేదికగా జరిగిన చర్చల్లో తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈమేరకు ఖతార్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దఫాలుగా జరిగిన ఈ చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చల్లో ఇరుదేశాలకు చెందిన రక్షణ మంత్రులు పాల్గొన్నారు. కాగా, ఇరు దేశాల మధ్య కుదిరిన 48 గంటల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ అఫ్ఘనిస్థాన్‌పై పాక్ శుక్రవారం అర్ధరాత్రి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు స్థానిక క్రికెటర్లు సహా 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పాక్ భద్రతాధికారులు కూడా ధ్రువీకరించారు. అయితే, తాము చేసిన ఈ దాడుల్లో డజన్ల మంది సాయుధ దళాల సిబ్బంది మరణించారని, పౌరులెవరూ ప్రాణాలు కోల్పోలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో పాకిస్థాన్, శ్రీలంకతో జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పక్తికా ప్రావిన్సులోని జిల్లాలపై పాక్ వైమానిక దాడులకు దిగినట్టు అధికారులు తెలిపారు. పాక్ దాడుల్లో మరణించిన ముగ్గురు క్రికెటర్లను కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్‌గా గుర్తించారు. వీరు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కోసం ప్రొవిన్షియల్ రాజధాని అయిన షరానాకు వెళ్లి తిరిగి ఉర్గున్ జిల్లాలోని తమ ఇంటికి చేరుకోగా పాక్ దాడుల్లో మరణించారు. ఈ దాడుల్లో మరో ఐదుగురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. తాజా ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# లావ్రే మ్యూజియంలో నెపోలియన్ కాలంనాటి ఆభరణాలు చోరీ



**ప్యారిస్, అక్టోబరు 19:** ప్రపంచప్రఖ్యాత ప్యారిస్‌లోని లోవ్రే మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. కేవలం ఏడునిమిషాల్లోనే గ్యాస్ కట్టర్ల సాయంతో దొంగలు మ్యూజియంలోకి చొరబడి విలువైన వస్తువులు దొంగిలించుకునిపోయారు. ఆదివారం తెల్లవారుజామున ఈ దోపిడీ జరిగిందని ఫ్రాన్స్ మంత్రి రాచిడా దాతి వెల్లడించారు. మ్యూజియం సిబ్బంది ఎవరికీ గాయాలు కాలేదన్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున మ్యూజియం మూసివేసామన్నారు. ఒకవైపు మ్యూజియంలో నిర్మాణపనులు జరుగుతున్నాయని, దుండగులు అక్కడినుంచేమ్యూజియంలోపలికి వచ్చారన్నారు. అనంతరం సరుకురవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారని, నెపోలియన్ కాలంనాటి వస్తువులు ఆభరణాలున్న గ్యాలరీ అద్దాలు పగలగొట్టి తొమ్మిది విలువైన వస్తువులు దోచుకునిపోయారని తెలిపారు. గతంలో కూడా అనేకమంది దుండగులు ఆర్ట్‌మ్యూజియంలో చోరీకి ప్రయత్నించారు. 1911లో మ్యూజి యంలో లియోనార్డో డావిన్సీ మోనాలిసా చిత్రాన్ని మాజీ కార్మికుడు విన్సెంజో పెరుగ్గియా దొంగిలించాడు. రెండేళ్లపాటు విచారణ జరిపిన అధికారులు ఆతడినుంచి రికవరీచేసారు. 1983 లో మ్యూజియంనుంచి రెండు ప్రాచీన కవచాలు దొంగలించారు. నాలుగుదశాబ్దాల తర్వాత అధికారులు వాటిని గుర్తించారు. మెసపటో నియా, ఈజిప్టుకు చెందిన అనేక వస్తువులు, వివిధ రాజ్యాలకు సంబంధించినచిత్రాలు, శిల్పాలు వంటివి ఈ మ్యూజియంలో ఉన్నాయి. మోనాలిసా, వీనస్ డిఇలో వింగ్డ్ విక్టరీ ఆఫ్ సమోత్రేస్, వైర్సెల్లెస్ దయానా వంటిప్రముఖ కుడ్యాలు ఇందులో ఉన్నాయి. సుమారు 30వేల మందికిపైగా ఈ మ్యూజియంను ప్రతినిత్యం సందర్శిస్తారు. 33వేలకుపైగా కళాకృతులు, కుడ్యచిత్రాలు, విలువైన ఆభరణాలు ఈ పురావస్తుశాలలో భద్రపరుస్తారు. దొంగిలించుకు పోయిన ఆభరణాలు వెలకట్టలేనివని దుండగులు హైడ్రాలిక్ నిచ్చెన సాయంతో అపోలో గ్యాలరీ లోకి వచ్చారని మంత్రి తెలిపారు. అపోలో గ్యాలరీ అంటేనే ఫ్రెంచ్ రాజుల ఆభరణాలు ఉంటాయి. లోపలికి డిస్క్ కట్టర్ ఉపయోగించి ప్రవేశించారు. మొత్తం ఆపరేషన్ కేవలం ఏడే ఏడు నిమిషాల్లో ముగించుకుని వెళ్లిపోయారు. అయితే దొంగిలించిన వాటిలో ఒక ఆభరణం బయట పడేసి ఉండటంతో దాన్నిబట్టి నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను దొంగిలించినట్లు తెలుస్తోంది.

# డొనెట్స్క్ మాకిస్తే యుద్ధం ఆపేస్తాం: ట్రంప్‌తో భేటీకి ముందు పుతిన్ డిమాండ్





**వాషింగ్టన్, అక్టోబరు 19:** ఉక్రెయిన్‌లోని కీలక ప్రాంతమైన దొనెట్స్క్‌ను 11ఏళ్లుగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న రష్యా తాజాగా దీనిని తమకు అప్పగించి తీరాల్సిందేనని పట్టుబడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ మధ్య గత వారం జరిగిన సుదీర్ఘ ఫోన్‌కాల్ సంభాషణలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు వైట్‌హౌజ్ అధికారులు చెపుతున్నారు. ఇటీవల ఫోన్ కాల్‌లో పుతిన్ ఓ ప్రతిపాదనను ట్రంప్ ముందు ఉంచినట్లు తెలుస్తోంది. తమ సేనల ఆధీనంలో ఉన్న జపోరిజియా, ఖేర్సాన్ ఉక్రెయిన్‌కు అప్పజెప్పేందుకు పుతిన్ సానుకూలతను వ్యక్తం చేశారు. దీనికి ప్రతిగా దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు తేలింది. ఈప్రాంతం పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతం, అపారమైన ఖనిజవనరుల నిల్వలున్నాయి. అలాగే బొగ్గగనులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంపై రష్యా ఎప్పటినుంచో ఫోకస్ పెంచింది. అయితే ఈ డిమాండ్‌పై ట్రంప్‌మౌనం వహించారని సమాచారం. అలాస్కాలో జరిగిన ట్రంప్‌పుతిన్ భేటీతో పోలిస్తే తాజాగా జరిగిన ఫోన్‌కాల్‌లో రష్యా కొంత మెత్తబడినట్లు తెలుస్తోంది. పుతిన్‌తో ఫోన్ కాల్ మాట్లాడిన అదే రోజు ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీతో కూడా ట్రంప్ భేటీ అయ్యారు. నాడు అమెరికా అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో మాత్రం పుతిన్ డిమాండ్లను ప్రస్తావించలేదు. పుతిన్ డిమాండ్లపై ఉక్రెయిన్, ఐరోపా సానుకూలంగా లేనట్లు తెలుస్తోందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఎటువంటి ప్రయోజనం లేకుండానే శరీరంలోని ఓ భాగాన్ని ఇచ్చేసినట్లు ఉందని నిపుణులు అభివర్ణించారు. అయితే ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదోవంతు భూభాగాన్ని రష్యా ఆక్రమించారు. ఇదిలా ఉండగా మరోవైపు ఉక్రెయిన్‌కు సరికొత్త ఆయుధాలు ఇచ్చే విషయంలోనూ అమెరికా ఆచితూచీ వ్యవహరిస్తోంది. తోమహాక్ క్రూజ్ క్షిపణులే లక్ష్యంగా అమెరికాకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి నిరాశ ఎదురైంది. డొనాల్డ్ ట్రంప్‌తో శుక్రవారం వాషింగ్టన్‌లో జరిపిన చర్చల్లో తోమహాక్ క్షిపణుల సరఫరాపై అమెరికా తరఫున ఎలాంటి హామీ లభించలేదు. రష్యా, ఉక్రెయిన్ దేశాలు వెంటనే యుద్ధం ఆపాలన్న ప్రకటనతోనే ట్రంప్ సరిపుచ్చారు. దాదాపు 2500కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం గల తోమహాక్‌లను తమకు అమెరికా సరఫరా చేస్తే రష్యా సైనిక లక్ష్యాలపై దాడి చేసి ఆ దేశాన్ని శాంతి ఒప్పందంపై సంతకం చేసేలా ఒత్తిడి తెస్తామని ఉక్రెయిన్ కొద్దికాలంగా చెబుతోంది. ఇటీవల జెలెన్స్కీతో ట్రంప్ మాట్లాడుతూ పుతిన్‌కు చివరి హెచ్చరిక ఇస్తానని పేర్కొన్నారు. పుతిన్ నిజంగా శాంతి చర్చలపై సీరియస్‌గా లేనట్లయితే, అమెరికా టొమాహాక్ దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రెయిన్‌కు ఇస్తుందని జెలెన్స్కీకి హామీ ఇచ్చారు. ఇటీవల ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో జర్నలిస్టులతో మాట్లాడిన సందర్భంలో ఈ విషయాన్ని వెల్లడించారు. టొమాహాక్‌ల క్షిపణులు వారి వైపు దూసుకెళ్లాలని రష్యా కోరుకుంటుందని తాను అయితే అనుకోవడం లేదని చెప్పారు. ఒకవేళ ఇదే ఇది యుద్ధంలో కొత్త దశ అవుతుందని తాను జెలెన్స్కీకి చెప్పినట్లు పేర్కొన్నారు.

# బెయిల్ బాండ్లు సమర్పించలేని ఖైదీలకు సుప్రీం కొత్త ఉత్తర్వులు

### జిల్లా న్యాయసేవాధికార సంస్థద్వారా ప్రభుత్వమే వారికి జమచేయాలన్న సూచన


**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశంలో జైళ్లలో మగ్గిపోతున్న విచారణలో ఉన్న పేద ఖైదీలకు సుప్రీం కోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిందితులు బెయిల్ మంజూరు అయినప్పటికీ డబ్బులు లేక బెయిల్ బాండ్లు సమర్పించలేకపోవడంతో జైలులోనే ఉండిపోతున్న నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కొత్త నిర్ణయం ప్రకటించింది. ఏదైనా నేరం చేసి ఒక పేద వ్యక్తి అరెస్ట్ అయి, విచారణ ఖైదీగా జైలులో ఉండి బెయిల్ కోసం ష్యూరిటీ మొత్తం సమర్పించలేని పరిస్థితిలో ఉంటే సంబంధిత ప్రభుత్వం జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా విడుదలకు అవసరమైన మొత్తాన్ని అందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రత్యేకమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌వోపీ)రూపొందించింది. అమికస్ క్యూరీ సూచనలను చేర్చిన తర్వాత సుప్రీంకోర్టు కొత్త ఎస్‌వోపీ రూపొందించింది. వేలాది మంది విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీ బెయిల్ బాండ్లను సమర్పించకపోవడం (ష్యూరిటీతో కూడిన, షూరిటీ లేకపోయిన) వల్లే జైలులో మగ్గుతున్నారని తెలుసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుంది. అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సూచనలను చేర్చిన తర్వాత న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌సీ శర్మల ధర్మాసనం కొత్త ఈ కొత్త ఎస్‌వోపీని సిద్ధంచేసింది. జిల్లా న్యాయ సేవల సంస్థ (డీఎల్ ఎస్‌ఏ) రూ.లక్ష వరకు పూచీకత్తు మొత్తాన్ని సమర్పించవచ్చని అయితే ట్రయల్ కోర్టు సమర్పించాల్సిన ష్యూరిటీ రూ. 1 లక్ష కంటే ఎక్కువగా నిర్ణయించినట్లయితే, ఆ మొత్తాన్ని తగ్గించడానికి దరఖాస్తును దాఖలు చేయాలని ధర్మాసనంపేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా విచారణలో ఉన్న ఖైదీకి బెయిల్ మంజూరు అయినప్పటికీ ఏడు రోజుల్లోపు జైలు నుండి విడుదల కాకపోతే, జైలు అధికారులు డీఎల్ఎస్ఏ కార్యదర్శికి తెలియజేయాల్సి ఉంటుంది. దీంతో డీఎల్ఎస్ఏ కార్యదర్శి వెంటనే ఆ ఖైదీ సేవింగ్స్ అకౌంట్‌లో నిధులు ఉన్నాయో లేదో ధ్రువీకరించడానికి ఒక వ్యక్తిని నియమిస్తారు. అయితే నిందితుడి వద్ద డబ్బు లేనట్టుగా తేలితే జిల్లా స్థాయి సాధికార కమిటీ నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజుల వ్యవధిలోపు డీఎల్ఎస్ఏ సిఫార్సుపై పూచీకత్తు కోసం నిధులను విడుదల చేయమని నిర్దేశిస్తుంది. విచారణలో ఉన్న ఖైదీకి పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం ప్రయోజనాన్ని అందించాలని సాధికార కమిటీ సిఫార్సు చేసిన కేసులకు, ఒక ఖైదీకి రూ. 50,000 వరకు అవసరమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా ఏదైనా ఇతర సూచించిన పద్ధతి ద్వారా డ్రాచేసి సంబంధితకోర్టుకు అందుబాటులో ఉంచాలని ఆదేశించవచ్చని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.



# రష్యా కీలక గ్యాస్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ దాడి!

**మాస్కో, అక్టోబరు 19:** రష్యాలోని ఓరెన్‌బర్గ్ ప్రాంతంలోని అతిపెద్ద గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. కీవ్‌కు తూర్పువైపు 1,700 కిలోమీటర్ల దూరం చొచ్చుకొచ్చి మరీ ఈ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి దాడుల శక్తిని గణనీయంగా పెంచుకొందనడానికి ఈ దాడి ఉదాహరణగా నిలిచింది. ఈ దాడి కారణంగా ప్లాంట్లలోని ఓ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వీటిని అదుపులోకి తెచ్చినట్లు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. దాడి చోటుచేసుకున్న ప్రదేశం జనావాసాలకు అతి దగ్గరగా ఉందని చెప్పారు. రష్యాలోని సుదూర ప్రాంతాల్లో కూడా ఉక్రెయిన్ దళాలు డ్రోన్ల దాడులు చేస్తున్నాయి. గత నెల దాదాపు 2,000కిలోమీటర్ల మేరకు లోపలకు చొచ్చుకొచ్చి దాడికి తెగబడ్డ ఘటనలున్నాయి. రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ఇది సవా లుగా మారింది. సైబీరియా, ఊరల్ పర్వతాల్లో చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొంటున్నాయి. తాజా సమర రీజియన్‌లో కూడా డ్రోన్‌దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే స్థానికులు మాత్రం ఇది చమురు రిఫైనరీని లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతున్నారు. కానీ, ఈ దాడిపై గవర్నర్ మాత్రం ఎటువంటి సమాచారం వెల్లడించలేదు.

## కోట్లాది రూపాయలు చెల్లించి యువతిని పెళ్లాడిన తాత!



**జకార్తా, అక్టోబరు 19:** సాధారణంగా పెళ్లికి వయసులో సంబంధం లేదంటుంటారు. అలాంటి వివాహాలను కూడా మనం చాలా చూశాం. ఇదే క్రమంలో టార్మాన్ అనే 74 యేళ్ల వ్యక్తి తన కంటే 50 యేళ్లు చిన్నదైన యువతిని పెళ్లాడాడు. అయితే, ఈ పెళ్లి కోసం ఆ యువతికి ఆ వ్యక్తి ఏకంగా రూ. 2కోట్ల కన్యా శుల్కం (ఎదురు కట్నం) చెల్లించాడు. ఇండొనేసియాలో జరిగిన ఈ వివాహం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అసలేం జరిగిదంటే.. టార్మాన్ (74), అరికా (24)ల వివాహం తూర్పు జావా ప్రావిన్స్‌లోని పాసిటన్ రీజెన్సీలో ఈ నెల 1న జరిగింది. ఈ వివాహం చేసుకునేందుకు గాను టార్మాన్ ఆ యువతికి దాదాపు రూ. 2 కోట్లు చెల్లించాడు. అయితే ఫొటోగ్రాఫర్లకు మాత్రం డబ్బులు ఇవ్వకుండా తప్పించుకున్నారట. పెళ్లి అయిన తర్వాత తమకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుండా నవదంపతులు అదృశ్యమయ్యారని ఆ సంస్థ ఆరోపించింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. ఆ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. వధువుకు తొలుత రూ.60 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ, వివాహ వేడుక సమయంలో ఏకంగా రూ. 1.8 కోట్లు చెల్లించారట. ఇక పెళ్లికి వచ్చిన అతిథులకు కూడా కొంత డబ్బును రిటర్న్ గిఫ్ట్‌లుగా ఇచ్చారు. ఈ వేడుకలు ముగిసిన కొద్దిసేపటికే నవ దంపతులు అదృశ్యమ య్యారు. వారిని కాంటాక్ట్ అయ్యేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించగా టార్మాన్ వివాహం చర్చనీయాంశమైంది. ఇక, ఈ వివాహం వద్దంటూ ఆ యువతిని తాము ముందే హెచ్చరించామని వధువు తరఫు బంధువులు ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. అయిన ప్పటికీ ఆమె తమ మాటలను పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ వివాహంపై వస్తున్న కథనాలపై టార్మాన్ స్పందించారు. వధువుకు డబ్బు చెల్లించిన విషయం నిజమే నని ధ్రువీకరించారు. అయితే, విడిపోయా రంటూ వచ్చిన వార్తలను ఖండించారు. మేము కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. ఇదే క్రమం లో వారు హనీమూన్‌కు వెళ్లారంటూ వధువు తరఫు కుటుంబం వెల్లడించింది. ఇక, ఆ సంస్థ చేసిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# సంక్షిప్తంగా..

## భారత్ సరిహద్దుల వరకూ పరిగెత్తిస్తాం: పాక్‌కు హెచ్చరిక



**దోహా, అక్టోబరు 19:** పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలకు ఇక తెరపడింది. అయితే కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి ముందు పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌ల దేశాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఆ సందర్భంలో అఫ్గానిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మహమ్మద్ నబీ ఒమారి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రత్యర్థి ఎలాంటి ఆక్రమణకు పాల్పడినా తమ దళాలు వారిని భారత సరిహద్దు వరకు పరిగెత్తిస్తామని ఒమారి వ్యాఖ్యానించారు. పాక్టికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడి పౌరుల ప్రాణాలు తీయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆ దేశంలోని సైనిక నాయకత్వాన్ని విమర్శించారు. ఆ దేశ సైనిక పాలన ఇతరుల ఇష్టాలపై ఆధారపడి ఉంటుందని ఒమారి విమర్శించారు. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సానుభూతి పరుడిలా మాట్లాడిన వీడియోల గురించి ఆయన ప్రస్తావించారు. కొన్ని రోజులుగా అఫ్గాన్‌పాక్ సరిహద్దుల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు




**దుబాయి, అక్టోబరు 19:** దుబాయ్ నుంచి మంగుళూరు బయలుదేరిన ఇండిగో విమానంకు ముందుగా బాంబు బెదిరింపు వచ్చింది. ఆ తర్వాత ల్యాండింగ్ సమయంలో ప్రతికూల వాతావరణం ఎదురైంది. దాంతో అధికారులు ఆ విమానాన్ని దారిమళ్లించారు. ఆదివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి మంగళూరుకు వెళ్లాల్సిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు సందేశాలు ఉండటాన్ని ప్రయాణికులు గుర్తించారు. వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విమానాశ్రయ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయించారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అది ఆకతాయిల బెదిరింపుగా అధికారులు ధ్రువీకరించారు. ఆ తర్వాత విమాన ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:25 గంటలకు బయలుదేరాల్సిన విమానం రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది.

## ఒకే వేదికపై ప్రేమించిన ఇద్దరినీ పెళ్లాడిన యువకుడు..



**చిత్రదుర్గ, అక్టోబరు 19:** కర్ణాటకలోని చిత్రదుర్గలో ఓ అరుదైన, వింత వివాహం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకే యువకుడు తాను ప్రేమించిన ఇద్దరు యువతులను ఒకేసారి, ఒకే వేదికపై పెళ్లి చేసుకుని స్థానికంగా చర్చనీయాంశంగా మారాడు. కుటుంబసభ్యుల పూర్తి అంగీకారంతో ఈ వివాహం జరగడం మరో విశేషం. చిత్రదుర్గ పట్టణంలోని జేజేహట్టి కాలనీకి చెందిన వసీం షేక్ (28) అనే యువకుడు ఇద్దరు యువతులతో ప్రేమాయణం నడిపాడు. సుమారు 13 ఏళ్ల క్రితం గోవాలో పనిచేస్తున్నప్పుడు షిఫా అనే యువతితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. ఆ తర్వాత ఏడేళ్ల క్రితం చిత్రదుర్గకు చెందిన జన్నత్ అనే యువతితో కూడా వసీంకు పరిచయమై, ఆమెతోనూ ప్రేమలో పడ్డాడు. ఇద్దరినీ ఇష్టపడిన వసీం, ఎవరినీ వదులుకోలేకపోయాడు. ఈ క్రమంలో ఇద్దరినీ వివాహం చేసుకోవాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు. తన మనసులోని మాటను ఇరువైపులా కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత మూడు కుటుంబాల పెద్దలు కూర్చుని చర్చించుకుని ఈ పెళ్లికి అంగీకారం తెలిపారు.

## బయలుదేరే ముందు సర్వీసు రద్దుచేసిన ఎయిరిండియా

**మిలాన్, అక్టోబరు 19:** స్వదేశానికి వెళ్లి తమ వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని అంతా అనుకుకుంటున్న కొన్ని గంటలకే భారత్ వెళ్లే విమాన సర్వీస్ రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా సంస్థ ప్రకటించింది. ఈనెల 17వ తేదీన ఇటలీలోని మిలాన్ నగరం నుంచి 256 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బందితో ఏఐ 138 విమాన సర్వీసు న్యూఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. చివరి నిమిషంలో ఈ విమాన సర్వీసును రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. దీనిపై ఎయిర్ ఇండియా స్పందించింది. విమానంలో సాంకేతిక సమస్య ఏర్పడిందని తెలిపింది. ప్రయాణికులు, విమాన సంస్థ సిబ్బందికి భద్రత కల్పించడానికే తాము తొలి ప్రాధాన్యత ఇస్తామని అందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.

# వైకాపాది రాజకీయ దిగజారుడుతనం

- కులాల కుంపట్లు రాజేయాలనుకోవడం రాక్షస మనస్తత్వం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



**ప్రభాతవార్త పాలకొల్లు** : నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి వైకాపా విష ప్రచారం చేయడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి, దివాళా కోరుతనానికి పరాకాష్ట అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.. ఆదివారం ఆయన పాలకొల్లులో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి.. అక్కడి శవ రాజకీయాల సృష్టించి ఆ మంటల్లో చలికాచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తిగత గొడవలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆ రెండు కులాలకు ఏమిటి సంబంధం..? అని ఆయన నిలదీశారు. నిందితుడ్ని, అతని తండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపించిందన్నారు. బాధిత కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచిందన్నారు. వాస్తవాన్ని వక్రీకరించి వైకాపా కుల రంగు పూలమాలనుకోవడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కోడి గుడ్డు కి.. బోడి గుండుకి ముడి పెట్టినట్టు వైకాపా వికృత చేష్టలను, దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కాపులపై వైకాపా వలకబోస్తోన్న మొసలి కన్నీరు చూసి ఆ సామాజిక వర్గీయులే నివ్వెరచేశారు పోతున్నారని ఎద్దేవా చేశారు. అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ కాపులకు చేసిన మేలు కాపుల గుండెల్లో ఉందన్నారు.. కాపులకు రాజకీయ అధికారంలో అత్యధిక భాగస్వామ్యం కల్పించిన పార్టీ.. తెలుగుదేశమే అన్న సంగతి గణాంకాలు తీస్తే వాస్తవాలు వెల్లడవుతాయని రామానాయుడు స్పష్టం చేశారు. పేటీఎం బ్యాచులతో, పెయిడ్ ఆర్టిస్టులతో సాక్షి మీడియాతో కులాల మధ్య చిచ్చు రగల్చటం దేశద్రోహ నేరం కన్నా దారుణమన్నారు. విష ప్రచారాలు చేసే అసాంఘిక శక్తుల పైన, వారిని వెనక ఉండి నడిపిస్తున్న వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే రాజకీయ ముసుగులో నేరగాళ్లు సృష్టించే వదంతులు, చేసే విష ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చే చేశారు. కూటమి ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత గడచిన 16 నెలల్లో జరిగిన అభివృద్ధిని,. అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలను రామానాయుడు గణాంకాలతో సహా వివరించారు. కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ ప్రజల్లో పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేని వైకాపా విష ప్రచారం చేస్తూ తన రాక్షస ప్రవృత్తిని బయట పెట్టుకుంటుందన్నారు.. అ కృత్యాలు, అరాచకాలు, అవినీతి, శవ రాజకీయాల పునాదుల మీద ఏర్పడ్డ వైకాపా ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్నా పాఠాలు, గుణ పాఠాలు నేర్వలేదని రామానాయుడు విమర్శించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త** : దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

# ఆనందంగా దీపావళి జరుపుకోవాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** ప్రజలంతా ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గూడెంలోని తమ క్యాంపు కార్యాలయంలో బొలిశెట్టి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలకు అభిమానులకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు మీద మంచి గెలుపు సంకేతం ఈ దీపావళి అని అన్నారు. అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయురారోగ్యాలు ధనధాన్యాలు సుఖసంతోషాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు.

# దేశీయ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు

- జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం
- సూపర్ జీఎస్టీ తో దేశంలో పెరిగిన వస్తువుల అమ్మకాలు
- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ
- రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి









**నూజివీడు, అక్టోబర్, 19 : ప్రభాతవార్త** : జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, టాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ సిహెచ్. దుర్గ ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

**ఏలూరు, ప్రభాతవార్త** : ప్రజలందరూ ప్రమాదరహిత దీపావళిని సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి ఆదివారం జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దీపావళి సమయంలో జిల్లాలో ఎక్కడా బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ బాణాసంచా దుకాణాల వద్ద సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపుల వద్ద విద్యుత్, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల సమయంలో మంటలను ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు తనిఖీ చేయాలనీ, భద్రత ఏర్పాట్లపై షాపులు యజమానులకు అవగాహన కలిగించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్ లో 18002331077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించకుండా విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ కనెక్షన్లను పరిశీలించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా జిల్లా స్థాయిలో 1912 టోల్ ఫ్రీ నెంబర్ తో, 9440902926, 9440904037, 9491030712 నంబర్లతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో కంట్రోల్ రూమ్ సిబ్బందికి సమాచారం అందిస్తే వెంటనే సహాయక చర్యలు

7వ పేజీలో

# గజమాల అలంకరణలో సోమేశ్వర స్వామి



**భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త** :మాస శివరాత్రి సందర్భంగా పంచారామ క్షేత్రమైన భీమవరం సోమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి గజామలతో అలంకరణ చేశారు. పట్టణానికి చెందిన బి శివకుమార్ స్వామివారికి గజమాల ను అందించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను అభిషేకాలను నిర్వహించి గజమాల తో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# మదన గోపాల్ మోడల్ స్కూల్ లో దీపావళి వేడుక




**అత్తిలి– అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** బల్లిపాడు మదన గోపాల్ స్కూల్ లో దీపావళి వేడుక ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాలలో చీకటి అనే కష్టాలు తొలగి వెలుగు అనే సుఖాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దీపావళి విశిష్ట తను వివరించారు. బాణసంచా కాల్చే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ చేసారు. విద్యార్థులు వివిధ రకాల బాణ సంచా కాల్చారు. కార్యక్రమం లో హెచ్. మ్. బాడిగ నాగేశ్వరరావు, ఇన్ చార్జ్ ఆకుల శ్రీనివాసరావు , శివకృష్ణ, అనిత ,గీతా భారతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాత జీఎస్టీ వసూలు చేసే వ్యాపారస్తులపై ఫిర్యాదు చేయండి...

## చర్యలు తీసుకుంటాం -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి











**ఏలూరు, ప్రభాతవార్త** : జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో ఆదివారం రాత్రి జరిగిన 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్..లో భాగంగా నిర్వహిస్తున్న 'హేలాపురి ఉత్సవం... షాపింగ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఎంతో లబ్ది కలుగుతుందన్నారు. జీఎస్టీ

7వ పేజీలో

# బాణసంచా దుకాణాలు దుకాణాలను పరిశీలించిన సిఐఎస్ఐ



**ఆగిరిపల్లి అక్టోబర్19 ప్రభాతవార్త** : దీపావళి సందర్భంగా బాణాసంచావిక్రయ దుకాణాలను ఎస్పీ ఏ ప్రతాప్ శివ కిషోర్, డి.ఎస్.పి కే వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాలపై రూరల్ సీఐ కె రామకృష్ణ ఆధ్వర్యంలోఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్ ఆదివారంతనిఖీ చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా బాణాసంచానిల్వ, విక్రయం, లైసెన్సులు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. దుకాణదారులు భద్రతా నియమాలు పాటించాలని, అనధికార విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. భద్రతా దృష్ట్యా డ్రోన్ కెమెరాలు ఉపయోగించి నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు మహిళలకు అసౌకర్యం కలిగించేలాబహిరంగ మద్యం సేవించే వారిని లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక దాడులు నిర్వహించారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా నిఘాను పటిష్టం చేయటం అసాంఘిక కార్యక్రమాలను సమర్ధవంతంగా నియంత్రించవచ్చని ఎస్ఐ శుభ శేఖర్ తెలియజేశారు.



# ఆటో ఢీకొని మోటార్ సైకిలిస్టు కు గాయాలు

**అత్తిలి –అక్టోబర్ 19 ( ప్రభాతవార్త):** అత్తిలి మండలం పాలూరు గ్రామానికి చెందిన శరకడం అప్పల సత్య సూర్యనారాయణ( 65) ఆరవల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు అత్తిలి ఎస్సై పి. ప్రేమరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సూర్యనారాయణ లక్ష్మీనారాయణ పురంలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళుతుండగా ఆరవల్లి వైయస్సార్ కాలనీ సమీపంలో వేగంగా వచ్చిన ఆటో మోటార్ బైక్ పై ప్రయాణిస్తున్న సూర్యనారాయణ ను ఢీకొనడంతో తల కు గాయం అయింది. ప్రమాదం వివరాలు తెలుసుకున్న కుమారుడు వెంకట శ్రీరామ మాణిక్యం తండ్రిని తణుకు లో గల ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఈ దీపావళి ప్రత్యేకంగా జరుపుకుందాం

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు, అక్టోబర్ 19 ( ప్రభాత వార్త)** :జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి, దిగువ తరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం తణుకు మండలం పైడిపర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన దీపావళి బాణసంచా దుకాణాలను ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడారు. జీఎస్టీ 2.0 సంస్కరణలు కారణంగా మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ. 15 వేలు చొప్పున ఆదా అవత ఉందని చెప్పారు. ఈ విధంగా మొదటి సంవత్సరంలోనే దాదాపు రూ. 8 వేల కోట్లు రాష్ట్రంలో ఆదా అవుతుందని అన్నారు. ప్రతి కుటుంబంలో దీపావళి పండుగ ఆనందోత్సవాల మధ్య జరుపుకునే విధంగా బాణసంచా కొనుగోలు చేస్తున్న ప్రజలకు జీఎస్టీ కారణంగా ధరలు తగ్గి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా తణుకు నియోజకవర్గంలోని ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ వెంట పలువురు కూటమి నాయకలు, కార్యకర్తలు, వ్యాపారులు పాల్గొన్నారు.



# రెడ్డి కమ్యూనిటీ యువజన ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల నియామకం



**పెనుమంట్ర–ప్రభాతవార్త:** మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన గుడిమెట్ల నాగ ఫణింద్ర రెడ్డి రెడ్డి కమ్యూనిటీ యువజన ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ సంఘం అధ్యక్షులు యర్రపురెడ్డి సురేందర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రం స్వీకరించిన ఫణింద్ర రెడ్డి మాట్లాడుతూ, ''తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రెడ్డి కమ్యూనిటీ యువత శ్రేయస్సు, సామాజిక ఐక్యత, అభివృద్ధి దిశగా కృషి చేస్తానని, అదేవిధంగా సంఘం బలోపేతం కోసం యువతను చైతన్యపరిచి, సమాజ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ ప్రకటనపై హర్షం

పెనుమంట్ర–ప్రభాతవార్త : దీపావళి పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ ప్రకటించినందుకు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు. హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పెనుమంట్రలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 16 నెలలు అవుతున్న ఇప్పటివరకు కనీసం డి ఏ లు, ఐ ఆర్,పి ఆర్ సి కమిషన్ గురించి, పాత బకాయిలు గురించి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఉద్యోగుల్లో అసంతృప్తి ఉన్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో చర్చించి కనీసం రెండు డి ఏ లు ప్రకటించి పిఆర్సి కమిషన్ వేస్తారని ఉద్యోగులు ఎంతగానో ఆశించారు, కానీ ఆశించిన ఫలితాలు ఉద్యోగ సంఘ నాయకులు తీసుకు రాకపోవడంపై క్రింద స్థాయి ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేవలం ఒక డి ఏ, ప్రకటించడం పట్ల ఉద్యోగులు అనుకున్నంత సంతృప్తిగా లేరు, కావున కూటమి ప్రభుత్వం మరల త్వరలోనే ఉద్యోగులకు సంబంధించి ఇతర సమస్యలు, ఐ ఆర్,పిఆర్సి కమిషన్ గురించి, పాతబకాయలు విడుదల చేయడంపై దృష్టి సారించి ఉద్యోగులకు వీలైనంత తొందరగా న్యాయం చేయాలని కోరారు.

# శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు తాకిడి



మొగల్తూరు అక్టోబర్ 19 (ప్రభాతవార్త)216 నేషనల్ హైవే ను అనుకుని ముత్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, డైరెక్టర్లు గ్రామస్తులు స్థానికులు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యా ములు కలగకుండా, క్యూ లైన్ ఏర్పాటు చేసి దగ్గరుండి చూసుకున్నారు, ఆలయమునందు భజన కార్యక్రమం నిర్వహించారు, మహిళా భక్తులకు పసుపు కుంకుమ గాజులు పంపిణీ చేశారు

# చెరువుల మారిన ఆదిలక్ష్మి అమ్మవారి కాలనీ



మొగల్తూరు అక్టోబర్ 19 (ప్రభాతవార్త) 216 నేషనల్ హైవే ను అనుకుని మొగల్తూరు పంచాయతీ పరిధి పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న ఆదిలక్ష్మి అమ్మవారి కాలనీ ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుల మారింది, ఆదివారం కాలనీవాసులు మాట్లాడుతూ మాకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కురిసిన వర్షాలకు నీరు ఇళ్లల్లోకి చేరుతుందని, దీనివలన దోమలు వ్యాపించి విష జ్వరాలు టైఫాయిడ్ ప్లేట్లెట్స్ డెంగ్యూ వైరస్ జ్వరాలు అనేక వ్యాధులకు గురవుతున్నామని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి వర్షపు నీరును మళ్లించి, వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ప్రజలు కోరుకుంటున్నారు

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

# పేరు ఖరారు చేసారు పీఠం అధిరోహించేది ఎప్పుడో?

## - నూజివీడు మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం ముహూర్తం పై ఎదురుచూపులు
## - ఖరారు గాని ప్రమాణ స్వీకార ముహూర్తం

ప్రభాతవార్త చాట్రాయి : నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు ఖరారు చేసి దాదాపు వంద రోజులు పూర్తయినప్పటికీ పీఠం అధిరోహించే ముహూర్తం మాత్రం నేటికీ ఖరారు కాలేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని భారతీయ జనతా పార్టీకి కేటాయిస్తున్నట్లు మంత్రి పార్థసారథి ప్రకటించగా పార్టీ తరఫున గొల్లపల్లి గ్రామానికి చెందిన కుంపటి అరుణ పేరును ఖరారు చేసినట్లు ప్రకటించారు. చుట్టుపక్కల నియోజకవర్గాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తమ పీఠాలను అధిరోహించగా నూజివీడు పీఠం మాత్రం నేటికీ నోచుకోలేదు. గత వైసిపి ప్రభుత్వం లో కూడా నాలుగేళ్ల పాటు మార్కెటింగ్ చైర్మన్ లేకుండానే కొనసాగగా కూటమి ప్రభుత్వంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంటుందా అనే అనుమానం ప్రతినోటా వినపడుతోంది. మార్కెట్ కమిటీ లో డైరెక్టర్లుగా 12మంది ఉ ండాల్సి ఉండగా 9 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, ఇద్దరు జనసేనకు, ఒకరు బీజేపీ తరఫున ఉ ండేవిధంగా పేర్లను కూడా ఖరారు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కానీ నెలలు గడుస్తున్నా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి మాత్రం పేరుకే పరిమితమైంది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏర్పాటు అయితే ఈ ప్రాంతంలో వ్యవసాయ గిడ్డంగులు నిర్మించుకునేందుకు దీనికి సంబంధించిన నిధులను విడుదల చేయించుకునేందుకు వీలు అవుతుందని అన్నదాతలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికైనా మంత్రి కొలుసు పార్థసారథి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం అయ్యేవిధంగా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# సూపర్ జీఎస్టీ ర్యాలీకి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

చాట్రాయి, అక్టోబర్ 19, ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన నూజివీడులో సూపర్ జీఎస్టీ పై మంత్రి పార్థసారథి చేపట్టిన బైక్ ర్యాలీకి చాట్రాయి మండలం చనుబండ గ్రామం నుండి తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నక్క రాము సారధ్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించటం వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరిగిందని దీనిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయలు నెలకు ఆదా అయ్యే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేసిన అవసరం ఉందని చెప్పారు.

# బాణాసంచా ప్రమాదాలు

తీసుకుంటారన్నారు. బాణాసంచా హెూల్ సేల్ షాపుల వద్ద ప్రజలు పెద్దఎత్తున గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, వాటి నివారణాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా భద్రతా చర్యలు ఉండేలా అధికారులు తనిఖీలు చేయాలనీ, డ్రమ్ములతో నీరు, ఇసుక బకెట్లు ఉండేలా చూడాలన్నారు. బాణాసంచా అనధికార రవాణా కారణంగా ప్రమాదాలు సంభవిస్తుంటాయన్నారు. గత సంవత్సరం ఏలూరులో బాణాసంచాను స్కూటర్ పై తరలిస్తుండగా పేలి ఇద్దరు దుర్మరణం పాలయ్యారని, అటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార బాణాసంచా దుకాణాలు ఇళ్ల మధ్యలో ఉండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వాటిని పరిశీలించి నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజా రవాణా వాహనాలలో బాణాసంచా తరలించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, డిపిఓ కె. అనురాధ, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాత జీఎస్టీ వసూలు

తగ్గింపుతో నిత్యావసర వస్తువులతో పాటు, ఎలక్ట్రానిక్స్, చిన్న, పెద్దతరహా వాహనాల ధరలు పెద్దఎత్తున తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు నెలకు 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు ప్రతీ కుటుంబానికి ఆదా అవుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో పండుగ వాతావరణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి చేరాలన్న ఉద్దేశ్యంతో గత నెల రోజులుగా జిల్లాలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ స్లాబులు మార్పులపై ప్రజలలో అవగాహన పెరిగిందని, జీఎస్టీ పాత ధరలు వసూలు చేసేవారిని ప్రజలు ప్రశ్నించాలన్నారు. పాత జీఎస్టీ వసూలు చేసే వ్యాపారస్తులపై ఫిర్యాదు చేస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా 8 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నప్పటికీ, పేదవారికి అన్ని వస్తువుల ధరలు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను తగ్గించాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ లో 500 రూపాయలు, అంతకుమించి కొనుగోలు చేసిన వినియోగదారుల పేర్లను లక్కీ డ్రా తీసి ముగ్గురు విజేతలకు మొదటి బహుమతిగా బైక్, రెండవ బహుమతిగా ఎయిర్ కండీషనర్, మూడవ బహుమతిగా ఎల్ ఈ డి టివి లను కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణకు సహకారం అందించిన దాతలు నవభారత్ లిమిటెడ్, గోద్రెజ్ అగ్రోవేట్ లిమిటెడ్, గోర్మెట్ పాప్ కార్న్ కా కంపెనీ, విన్నర్ సెరామిక్స్ లిమిటెడ్ యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవాలను పెద్దఎత్తున బాణాసంచాలతో పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ తో సెల్ఫీ దిగేందుకు విద్యార్థినులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి ఆకుకూరలు కాయకూరలు ఉపయోగించాలి!



భీమవరం అక్టోబర్ 16 ప్రభాతవార్త సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతి వ్యక్తి ఆకుకూరలు కాయగూరలు వాడాలని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ సెల్ విభాగం ఆధ్వర్యంలో కాళ్ల మండలం పెద అమీరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద "ప్రపంచ ఆహార దినోత్సవం" ను పురస్కరించుకొని ఆహార భద్రత సదస్సు, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంటి వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ డి సోమేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం యు బి ఎ పేద అమీరం కోఆర్డినేటర్ డాక్టర్ కెఎం గణేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఆహార అలవాటులను బట్టి ఆరోగ్యం కూడా ఉంటుందని సరైన ఆహారం తీసుకోకుండా బయట లభ్యమయ్యే జింక్ ఫుడ్స్ ను వాడితే ఒబిసిటీ తో పాటు రకరకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీనిని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. షుగర్ వ్యాధి, కంటి దృష్టిలోపం ఇలా పలు వ్యాధులు ఆహార లోపాల వల్లే ఉ త్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెట్ సెంటర్ హెడ్ డాక్టర్ ఆర్ వేణు రెడ్డి, యు బి ఏ కోఆర్డినేటర్ డాక్టర్ టి రాంబాబు, డాక్టర్ జి సూరిబాబు, డాక్టర్ పి రఘురాం, జీవన్ కుమార్, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజుకు చేరిన ఆర్టీసీ నిరసన దీక్షలు.



అత్తిలి–అక్టోబర్ 19( ప్రభాతవార్త ):పని భారంతో కూడిన రెస్టాపు డ్యూటీలు కిలోమీటర్లు తగ్గించమని ఇన్కమింగ్ టైం కూడా తగ్గించమని, డ్రైవర్ జి. రామారావు అక్రమంగా సస్పెన్షన్ కు నిరసనగా ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో తణుకు డిపో వద్ద 6 రోజులు గా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. డ్రైవర్ లు సీ హెచ్. జె. కుమార్, ఎం. ఎస్. నారాయణ, వై వి ఎస్ రావు, ఎం ఎం వి ఎస్ ఎన్ వి ప్రసాద్, కండక్టర్ టీ. శ్రీను, మెకానిక్ పి ఎస్ బాబు రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్నా రని డిపో కార్యదర్శి సుబ్బారావు, అధ్యక్షుడు ఏసుబాబు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: సీఎంఆర్ఎఫ్ చెక్కులు స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లికార్జున రావు చేతుల మీదుగా ఈ చెక్కులను అందజేశారు. ఎనిమిది మంది లబ్ధిదారులకు తొమ్మిది లక్షల 53వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అందని పేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందజేయడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎటువంటి చికిత్స తీసుకున్నా సరైన బిల్లులతో తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సంప్రదిస్తే వారికి సీఎం రిలీఫ్ చెక్కులను అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, కిలపర్తి వెంకటరావు, టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, గురుజు సూరిబాబు, పరిమి సురేష్, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాథరాజు, శీలి వెంకటాచలం, శ్రీరాముల విజయలక్ష్మి, మొండెం లీల తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్‌లో కొత్త వెలుగులు పాలకొల్లు ఏఎంసీ నూతన పాలకవర్గం రంగప్రవేశం

## ప్రధాన అతిథులుగా మంత్రులు నిమ్మల రామానాయుడు అచ్చెన్నాయుడు



**పోడూరు, అక్టోబర్ 19, ప్రభాత వార్త:** పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని ఏఎంసీ కార్యాలయ ప్రాంగణం పూలతో, పతాకాలతో అలంకరించి ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కిన్జరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, రైతుల సంక్షేమం కోసం ఏఎంసీ సమర్థవంతమైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్లు రైతుల ఆర్థిక బలం పెంచే వేదికలుగా నిలవాలని, సాంకేతిక సదుపాయాలతో వాటిని ఆధునీకరించడం ప్రభుత్వం లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార వేడుకలో కోడి విజయభాస్కర్ అధ్యక్షుడిగా, 14 మంది డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. వీరిలో పోడూరు మండలం పెనుమదం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు నూటికుర్తి శ్యాంబాబు సతీమణి నూటికుర్తి విజయకుమారి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్లకు మంత్రులు సాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. నియమితులైన నూటికుర్తి శ్యాంబాబు దంపతులను మంత్రులు ప్రత్యేకంగా అభినందించి, పార్టీ మరియు ప్రాంతీయ అభివృద్ధిలో వారి సేవలను ప్రశంసించారు. ఈ మహోత్సవానికి పాలకొల్లు, పోడూరు, పెనుమదం, జిన్నూరు, వేడంగి తదితర ప్రాంతాల నుండి పార్టీ నాయకులు, కూటమి ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు భారీగా తరలి వచ్చారు. సభా ప్రాంగణం పూలదండలతో అలరారగా, నూతన పాలకవర్గ సభ్యులను అభిమానులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన నూటికుర్తి విజయకుమారి మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్లు రైతుల ఉత్పత్తులకు న్యాయమైన ధరలు దక్కే వేదికలుగా నిలవాలని, పాలకొల్లు ఏఎంసీ ఆదర్శంగా నిలుస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం, పారదర్శకత, అభివృద్ధి లక్ష్యాలతో కొత్త పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ప్రమాణ స్వీకార వేడుకలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, డీసీ చైర్మన్లు పెన్మెత్స రామభద్రరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, వైస్ చైర్మన్ దేవళ్ల కోటి రామమోహన్, సొసైటీ అధ్యక్షులు దేవళ్ల ప్రసాద్, కడలి ఆంజనేయులు, మేడిశెట్టి బుజ్జి, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, కుక్కల సత్యనారాయణ, తంగేళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, దేవస్థాన చైర్మన్లు, ట్రస్టీలు, త్రిసభ్య కమిటీ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బధిర పాఠశాలలో దీపావళి వేడుకలు




భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త :పండుగలు మన ఇంటిలో మనం జరుపుకోవడంతోపాటు అభాగ్యులతో జరుపుకోవడం భగవంతుడు మెచ్చే కార్యక్రమమని క్రీడా అసోసియేషన్ సభ్యులు పెన్మెత్స శ్రీధర్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాలలో దీపావళి పురస్కరించుకుని బధిరులకు ఆటల పోటీలను నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ తిరుపతిరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో 100 మంది బాల బాలికలున్నారని, టిటిడి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, గత 25 ఏళ్లుగా అన్ని పండుగలు సాంప్రదాయ బద్ధంగా బాలలతో సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి ఈ పాఠశాలలో నిర్వహిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు రంగసాయి మాట్లాడుతూ దీపావళి సందర్భంగా 100 మంది చిన్నారులకు దాతల సహకారంతో స్వీట్స్ పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, కీర్తన, అరుణ, హిమబిందు, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కాలేజ్ నందు జి ఎస్ టీ 2.0 అవగాహనా సదస్సు



**ప్రభాతవార్త నరసాపురం :**సీతారామపురం : రాష్ట్ర ప్రభుత్వం ఉన్నవ విద్యాశాఖ, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఆదేశములతో జి.ఎస్.టి.2.0 : సూపర్ జి.ఎస్.టి.2.0 సూపర్ సేవింగ్స్ పేరుతో అవగాహనా కార్యక్రమం స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో మాట్లాడుతూ చైర్మన్ కె.వి.సత్యనారాయణ గారు జి.ఎస్.టి.2.0 వల్ల చిన్న వ్యాపారస్తులకు, వ్యవసాయ దారులకు లాభం చేకూరుతుందని అన్నారు. జి.ఎస్.టి.లో సర్టిఫైడ్ అకౌంటెంట్ చాగంటి లవ కుమార్ మాట్లాడుతూ ఇదివరకు 4 స్లాబులు ప్రస్తుతం 2స్లాబులు అయ్యాయని, టాక్స్ సులభతరం అయ్యిందని కొనియాడారు. డా.గ్రేస్, ఏం.బి.ఏ.హెచ్.ఓ.డి. మాట్లాడుతూ భారతదేశం వృద్ధి రేటు చైనా వృద్ధి రేటుతో దగ్గరలో ఉందని చెప్పారు. బి.బి.ఏ. హెచ్.ఓ.డి. డా.ఓ.వి.ఏ.యం. శ్రీదేవి మాట్లాడుతూ పాత జి.ఎస్.టి. వినియోగదారుడి పై భారం ఎక్కువగా ఉండేదని చెప్పారు. ఏం.బి.ఏ ప్రొఫెసర్ డా.ఎన్.జి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ కొత్త జి.ఎస్.టి. విధానం వలన దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.సురేష్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి జి.ఎస్.టి. 2.0 లో ఆదా అయిన సొమ్ము పెట్టుబడికి వుపయోగపడుతుందని చెప్పారు. డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలు వారు ఆదాయం వచ్చే పెట్టుబడులు పెడితే భారతీయులు బంగారం మొదలైన ఆదాయం రాని పెట్టుబడులు పెడుతున్నారని వాపోయారు. కోశాధికారి కె.వి.స్వామి గారూ మాట్లాడుతూ జి.ఎస్.టి. 2.0 లో నిత్యవసర వస్తువుల మీద జి.ఎస్.టి. తగ్గిస్తూ ప్రాణానికి హాని కలిగించే పొగాకు వగైరా వస్తువుల మీద జి.ఎస్.టి.2.0 పెంచారని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కిరణ్మయి మాట్లాడుతూ పాడి, కిరాణా సామాగ్రి వ్యక్తిగత సంరక్షణ, మందులు మరియు నిత్యవసర వస్తువుల మీద జి.ఎస్.టి. మినహాయించారని ఇలా ఆదా చేసిన సొమ్ము ప్రతి ఒక్కరికీ పదిహేను వేలు వరకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సందర్భముగా వ్యాస రచనా, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# వర్షం వస్తే చెరువుల మారుతున్న పేట పల్లం ప్రధాన రహదారి



మొగల్తూరు అక్టోబర్ 19 (ప్రభాతవార్త) 216 నేషనల్ హైవేను ఆనుకుని మొగల్తూరు పంచాయతీ పరిధిలో పోలీస్ స్టేషన్ మరియు పేటపల్లంన సమీపంలో ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుల మారింది, ఆదివారం స్థానికులు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ రహదారిని పట్టించుకోవడంలేదని , ఎన్నికల ముందు ప్రజాప్రతినిధులు వచ్చి హామీలు ఇస్తున్నారని, ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీలు గాలికి వదిలేస్తున్నారని, ఈ రహదారి కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేశారనీ, కానీ ఫలితం లేకపోయింది, ఈ రహదారి కోసం ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికుల ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ రహదారిని నిర్మించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

# ముస్లిం సమైక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గా "అజాద్"



**చింతలపూడి.. ప్రభాత వార్త :** రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ అజాద్ నియమితులయ్యారు.ఆదివారం మంగళగిరి ఈద్గా షాది ఖానా లో జరిగిన రాష్ట్ర ముస్లిం సమైక్య ముస్లిం వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక అధ్యక్షుడు సయ్యద్ సలా ఉద్దీన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ప్రధాన కార్యదదర్శి గా నియమితులైన అజాద్ మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం సమైక్య వేదిక గా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి హక్కుల కోసం కృషి చేస్తాం అని, ముస్లిం మైనార్టీల సమస్యల పై సమైక్య వేదిక గా పోరాడతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ పాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ,ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర నాయకులు సర్దార్,మసిఉల్లా,తదితరులు పాల్గొన్నారు .

# విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం

## తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి - ఏపీజేఎంఏ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



**తణుకు, అక్టోబర్ 19 ( ప్రభాత వార్త) :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తణుకు గమిని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు (ప్రగతి రాజా) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని ఈ సమయంలో విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ తీసుకోవడం ద్వారానే ఉత్తమ పౌరులుగా తయారవుతారని చెప్పారు. గత ప్రభుత్వం విధానాల కారణంగా విద్యా వ్యవస్థ ఇబ్బందులు పాలైందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. స్కూలు విద్య నుంచి కళాశాల విద్య వరకు నాణ్యమైన విద్య అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా తీర్చేది విధంగా ప్రైవేటు కళాశాలలకు చెందిన యాజమాన్యాలు విశేష కృషి చేస్తున్నాయని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల ద్వారా విద్యార్థులను ఉ న్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లాలో వివిధ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ ఉ త్తమ ప్రతిభ కనబరుస్తూ ఉన్న అధ్యాపకులను ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఐఈవో గొల్ల ప్రభాకర్, అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వ్యవస్థాపకులు లక్కినేని ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకట ప్రసాద్, అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వరరావు, జి.సాంబశివరావు డి.ప్రభాకర్, ఎస్.సి.శేఖర్ రావు, వై. శివ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ‘కె-ర్యాంప్’తో మళ్లీ బ్లాక్ బస్టర్ ఇచ్చారు

## సక్సెస్ మీట్‌లో హీరో కిరణ్ అబ్బవరం



**దీపావళి సక్సెస్** సెంటిమెంట్‌ను రిపీట్ చేస్తూ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ‘కె ర్యాంప్’ తో బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎంటర్ టైన్ మెంట్ అందిస్తూ ఘన విజయాన్ని దక్కించుకుంది. ‘కె ర్యాంప్’ మూవీ విజయవంతమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ దీపావళికి నాకు మళ్లీ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. ఊర్లు, టౌన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా అని మార్నింగ్ నుంచి వెయిట్ చేస్తూ ఉన్నాం. మేము ఊహించినదానికంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ షో చూసిన మీడియా మిత్రులు కాల్ చేసి మేము బాగా నవ్వుకున్నాం అని చెబుతున్నారు. మార్నింగ్ షో చూసిన మీడియా నుంచి ఇన్ని కాల్స్ రావడం ఇదే ఫస్ట్ టైమ్. ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తున్నారు. షో బై షో కలెక్షన్స్ పెరుగుతున్నాయి. స్క్రీన్స్ యాడ్ అవుతున్నాయి. ఇప్పుడున్న కాంపిటేషన్‌లో ఇంతమంచి కలెక్షన్స్ రావడం మామూలు విషయం కాదు. పండక్కి మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇవ్వాలి, చిన్న మెసేజ్ ఇవ్వాలి, ఒక వైబ్ మూవీలో ఉండాలని చేసిన ప్రయత్నమిది. సినిమా రిలీజ్ ముందు రోజు ప్రెస్ మీట్ పెట్టి కూడా ఇదే విషయాన్ని క్లియర్‌గా చెప్పాం. ‘కె ర్యాంప్’తో మంచి సక్సెస్ ఇచ్చిన అందరికీ థ్యాంక్స్. అన్నారు.

నిర్మాత రాజేశ్ దండ మాట్లాడుతూ మా ‘కె ర్యాంప్’ సినిమాను కేవలం నవ్వించడం కోసమే తీశామని మేము చెబుతూ వస్తున్నాం. ఇలాంటి సినిమాలో లాజిక్స్ వెతకకూడదు. మీడియా వాళ్లు మా సినిమాకు రేటింగ్స్ తక్కువగా ఇచ్చారు. అయితే నేనేం బాధపడటం లేదు. అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. కానీ కొందరు కావాలనే మా మూవీపై పక్షపాతం చూపిస్తున్నారు. ట్విట్టర్ రివ్యూస్‌లో ఫుల్ రివ్యూకు మధ్యలో గంటలు గంటలు గ్యాప్ ఇస్తారు. రేటింగ్ సాయంత్రం వరకు ఇస్తారు. కానీ మా సినిమాకు మాత్రం ఏం అన్నా పడతారు, చిన్న ప్రొడ్యూసర్ కదా అనుకున్నట్లు ఉన్నారు. కానీ ఈ దీపావళికి రిలీజైన మూవీస్‌లో ఏ సినిమా కలెక్షన్స్ ఎలా ఉన్నాయో చూసి నిజాలు తెలుసుకోవాలి. హైదరాబాద్‌లో చాలా థియేటర్స్‌లో షోస్ ఫుల్ అవుతున్నాయి. అలాగే వైజాగ్, ఈస్ట్‌లో మంచి కలెక్షన్స్ ఉన్నాయి. షో, షోకు కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఆ కలెక్షన్స్ అన్నీ నేనే చెప్పుకుంటే డప్పు కొట్టినట్లు ఉంటుంది. మా ‘కె ర్యాంప్’ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మా టీమ్ అం హ్యాపీగా ఉన్నాం. అన్నారు.

డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ హీరో హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ను హైలైట్‌గా పెట్టుకుని మేము ఫెస్టివల్‌కు ఎంజాయ్ చేసే మంచి ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న మూవీ చేశాం. ఇందాక మా ప్రొడ్యూసర్ అన్నట్లు రివ్యూస్ లో వచ్చిన విశ్లేషణ చూసి నేనూ బాధపడ్డాను. ఒక కొత్త దర్శకుడిగా నిరాశచెందా. శ్రీరాములు థియేటర్‌లో సినిమా చూస్తుంటే ప్రేక్షకులు ఫస్టాఫ్‌ను బాగా ఎంజాయ్ చేశారు. సెకండాఫ్‌లో సెంటిమెంట్‌కు కనెక్ట్ అవుతున్నారు. ఫోన్స్ పక్కనపెట్టి సినిమా చూస్తున్నారు. ప్రేక్షకుల దగ్గర నుంచి మా సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌కు రివ్యూస్‌కు సంబంధం లేదు. మీడియా మిత్రులు కూడా చాలా మంది సినిమా చూస్తూ నవ్వుకున్నామని చెప్పారు. కిరణ్ గారు సినిమాను భుజాల మీద వేసుకుని మోశారు కాబట్టి ఈ రోజు ఇలాంటి మంచి రిజల్ట్ వచ్చింది. మీ అందరి సపోర్ట్ ఇలాగే ఉంటుందని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ మా మూవీపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు థ్యాంక్స్. నేను థియేటర్ కు వెళ్లి సినిమా చూశాను. మూవీ చూస్తున్న ఆడియెన్స్‌ను చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియా ద్వారా నాకు కంగ్రాట్స్ చెబుతూ మెసేజ్‌లు పంపుతున్నారు. ఇంతమంచి సక్సెస్ ఇచ్చి సపోర్ట్ చేస్తున్న అందరికీ థ్యాంక్స్. అన్నారు.

నటుడు వీకే నరేష్ మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీకి మీరంతా సూపర్ హిట్ చేసినందుకు థ్యాంక్స్. ఇది కిరణ్ అబ్బవరం ర్యాంప్. నా క్యారెక్టర్ కు హిలేరియస్ రెస్పాన్స్ వస్తోంది. పక్కా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. మనం సొసైటీలో చూస్తున్న కొందరిని రిఫ్లెక్ట్ చేసేలా క్యారెక్టర్స్, డైలాగ్స్ ఉన్నాయి. ఇవన్నీ నవ్వించడం కోసం చేసిన ప్రయత్నమే. సామజవరగమన సినిమాను ఇదే ప్రొడక్షన్ లో చేశాను. ఇప్పుడు కె ర్యాంప్ మూవీలో నా క్యారెక్టర్ కు మంచి పేరు రావడం హ్యాపీగా ఉంది. దర్శకుడు జైన్స్ నాని కథ చెప్పినప్పుడే ఈ సినిమా హిట్ అని అన్నాను. అతను నెక్స్ట్ లెవెల్ డైరెక్టర్ అవుతాడని చెప్పాను. అన్నారు.



# ‘ఆర్యన్’ థ్రిల్లింగ్ ట్రైలర్ రిలీజ్

**విష్ణు విశాల్** మోస్ట్ ఎవైటెడ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘ఆర్యన్’, ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టీజర్, ఫస్ట్ సింగిల్‌కి మంచి స్పందన వచ్చిన తర్వాత, ఇప్పుడు మేకర్స్ నెయిల్‌బైటింగ్ ట్రైలర్‌ని విడుదల చేశారు. ఒకప్పుడు కొడైకెనాల్ సీరియల్ కిల్లింగ్ కేస్‌ని సాల్వ్ చేసిన ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్, ఇప్పుడు టెర్రిఫిక్ సైకోపాత్‌ని పట్టుకునే మిషన్‌లోకి వస్తాడు. కిల్లర్ ప్రతి హత్యకు గంట ముందు పోలీసులను ఛాలెంజ్ చేస్తూ మర్డర్ చేసే వారి పేరు చెబుతుంటాడు. దీంతో నగరమంతా భయంతో వణుకుతుంది. ఈ క్రమంలో, ఆఫీసర్ తన అనుభవం, తెలివి, ఇన్‌స్టింక్ట్‌లతో హంతకుడి ఆటను ఛేదించే ప్రయత్నం చేస్తాడు. కిల్లర్‌ని ఎలా పట్టుకుంటాడు? అనేదే కథలో మెయిన్ ఎక్సయిటింగ్ ఎలిమెంట్. దర్శకుడు ప్రవీణ్ కె ఒక యూనిక్ కథను ఎంచుకుని, ఆఫీసర్-కిల్లర్ మధ్య జరిగే క్యాట్ అండ్ మోస్ గేమ్‌లా థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను కట్టిపడేశాడు. విష్ణు విశాల్ తన పాత్రలో చాలా కమాండింగ్‌గా కనిపించాడు. ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా ఇంటెన్స్ యాక్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. సెల్వరాఘవన్ చివర్లో ఎంట్రీ ఇస్తూ సస్పెన్స్ క్రియేట్ చేశాడు. అతని ప్రెజెన్స్ ఇంపాక్ట్ కలిగిస్తుంది. శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి హీరోయిన్స్‌గా కనిపించారు హారీష్ కన్నన్ కెమెరా వర్క్ సినిమాకి థ్రిల్లింగ్ టోన్ ఇచ్చింది, గిబ్రాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సీన్‌లలో టెన్షన్‌ని పీక్స్‌కి తీసుకెళ్లింది. ప్రొడక్షన్ వాల్యూస్ కూడా హై క్లాస్‌లో ఉన్నాయి. సాయి రోణక్, తరక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపిస్తారు. ఎడిటర్ సాన్ లోకేశ్. ఆర్యన్ అక్టోబర్ 31న విడుదల కానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఈ చిత్రాన్ని సుధాకర్ రెడ్డి (శ్రేష్ట్ మూవీస్) గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు.

# రేపు ‘ది బ్లాక్ గోల్డ్’ ఫస్ట్ లుక్ రిలీజ్



**టాలీవుడ్ లక్కీ చార్మ్** సంయుక్త ఫస్ట్ ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్ యోగేష్ కెఎంసి దర్శకత్వంలో చేస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన నిర్మాత రాజేష్ దండా నిర్మిస్తున్నారు. హాస్య మూవీస్, మాగంటి పిక్చర్స్‌తో కలిసి చేస్తున్న ఆరవ సినిమా ఇది. సంయుక్త స్వయంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, ఇది కంటెంట్‌పై ఆమెకున్న నమ్మకాన్ని చూపిస్తుంది. సింధు మాగంటి సహ నిర్మాత. ఈరోజు, మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి ‘ది బ్లాక్ గోల్డ్’ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. దీపావళి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ రేపు విడుదల కానుంది. దర్శకుడు యోగేష్ కెఎంసి థ్రిల్లర్ జానర్‌కి కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ, ప్రేక్షకులకు థ్రిల్ చేయబోతున్నారు. సంయుక్త డైనమిక్ పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో ఆమె అద్భుతమైన స్టంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఎ వసంత్ కెమెరా మ్యాన్ కాగా, సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్, చోటా కె ప్రసాద్ ఎడిటర్. రామ్ కృష్ణ యాక్షన్ డైరెక్టర్. యోగేష్ కెఎంసితో పాటు, కథ సంభాషణలను ప్రసాద్ నాయుడు రాశారు. దర్శకుడు స్వయంగా స్క్రీన్‌ప్లే రాశారు. మధు విప్పర్తి స్క్రిప్ట్ కోఆర్డినేటర్. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో కొనసాగుతోంది.

# లెజెండరీ సినిమాటోగ్రాఫర్ ఎంవి రఘు గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్

**లెజెండరీ సినిమాటోగ్రాఫర్,** డైరెక్టర్ ఎంవీ రఘు ఇండియన్ సినిమా పరిశ్రమలో 50 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సినీ ప్రస్థాన గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఈవెంట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంవీ రఘు చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 1974లో కెరీర్ మొదలుపెట్టిన ఎంవీ రఘు, కళ్లు రఘుగా గుర్తింపు పొందారు. ఆయన సినిమాటోగ్రాఫర్‌గా స్వాతిముత్యం, సిరివెన్నెల, సితార, అన్వేషణ వంటి చిత్రాలు ఆల్ టైమ్ క్లాసిక్స్‌గా పేరు తెచ్చుకున్నాయి. ఎంవీ రఘు రూపొందించిన కళ్లు సినిమా ఆయనకు ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా ఫిలింఫేర్ అవార్డ్‌తో పాటు నాలుగు నంది అవార్డ్స్ తీసుకొచ్చింది. ఎంవీ రఘు గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఎంవీ రఘు గోల్డెన్ జూబ్లీ జరుపుకోవడం సంతోషకరం. ఆయన ఎందరో గొప్ప దర్శకులతో, టెక్నీషియన్స్‌తో కలిసి పనిచేశారు. రఘు టెక్నీషియన్‌గా ఇప్పటికీ అదే స్పిరిట్‌తో పనిచేస్తుండటం ఆనందంగా ఉంది. ఈ రోజు ఈ ఈవెంట్‌కు కేవలం రఘు మీద అభిమానంతోనే వచ్చాను. అన్నారు.

నటుడు సుమన్ మాట్లాడుతూ నేను సితార సినిమాలో హీరోగా సెలెక్ట్ కావడానికి ఒక కారణం రఘుగారు. సితార సినిమాకు పని చేసిన ముగ్గురు గ్రేట్ టెక్నీషియన్స్ వంశీ, ఇళయరాజా, ఎంవీ రఘు. ఆయన ఫిలిం ఇండస్ట్రీకి చేసిన కాంట్రిబ్యూషన్ అద్భుతం. ఎంవీ రఘు గారితో అమెరికా అల్లుడు అనే మూవీ చేశాను. ఆ సినిమా చిత్రీకరణ టైమ్‌లో నాకు సినిమాటోగ్రఫీ కూడా నేర్పించారు. ఇతర పనుల్లో బిజీగా ఉన్నా మేమంతా రఘు గారి మీద అభిమానంతో ఆయనను అభినందించాలని ఇక్కడికి వచ్చాం. అన్నారు.



నటుడు మురళీ మోహన్ మాట్లాడుతూ ఎంవీ రఘు విజయ బాపి నీడు, విశ్వనాథ్‌గారువంటి ఎంతోమంది గొప్ప దర్శకులతో పనిచేశాడు. ఆయన తొలినాళ్లలో ఎంత వినయంగా ఉన్నారో, ఇప్పటికీ అలాగే ఉన్నారు. సినిమాటోగ్రఫీలో తనకున్న అనుభవాన్ని ఫిలిం ఇనిస్టిట్యూట్‌ద్వారా ఇప్పటి తరానికి నేర్పుతుండటం అభినందనీయం. చిత్ర పరిశ్రమకు ఎన్నో అవార్డ్స్ సాధించిన టెక్నీషియన్ రఘుకు ఈ సందర్భంగా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అన్నారు.

సినిమాటోగ్రాఫర్ ఛోటా కె నాయుడు మాట్లాడుతూ సినిమాటోగ్రఫీలో నా గురువులు వీఎస్‌ఆర్ స్వామి, గోపాల్ రెడ్డి, ఎంవీ రఘు గారు. అన్వేషణ సినిమా థియేటర్‌లో చూసి బయటకు వచ్చిన ప్రేక్షకులు కెమెరా పనితనం గురించి మాట్లాడుతుండటం చూసి ఆశ్చర్యపోయాను. నేను సినిమాటోగ్రాఫర్ అయితే నా గురించి ఇలా ప్రేక్షకులు మాట్లాడుకుంటారా అనుకున్నాను. ఎంవీ రఘుగారు 50 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకోవడం సంతోషకరం. ఆయన దగ్గర శిష్యరికం పొందుతున్న వారంతా అదృష్టవంతులు. అన్నారు.

నటుడు ఉత్తేజ్ మాట్లాడుతూ ఎంవీ రఘు గారు గ్రేట్ టెక్నీషియన్. ఆయన సిరివెన్నెల, ఆలాపన వంటి ఎన్నో గొప్ప చిత్రాలను తన కెమెరా కన్నుతో చూపించారు. తెరపై ఎంత గొప్ప నటుడిని చూపించాలన్నా అది సినిమాటోగ్రాఫర్ వల్లే సాధ్యం. ఎంవీ రఘు గారు ఇప్పటికీ ఎంతోమంది పిల్లలకు సినిమాటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా ఎంవీ రఘు గారికి నా విశెస్ అందిస్తున్నా. అన్నారు.

నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ ఇవాళ ఇండస్ట్రీలో పేరు తెచ్చుకున్న ఎంతోమంది నటీనటులకు గురువు ఎంవీ రఘు గారు. నా గురువు ఆయనే. కళ్లు సినిమాతో నాకు గుర్తింపు ఇచ్చారు. ఆ తర్వాత వందల సినిమాల్లో నటించగలిగాను. రఘు గారు ఇలాగే మరెంతో కాలం పనిచేస్తూ ఎంతోమంది శిష్యులకు శిక్షణ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

లెజెండరీ సినిమాటోగ్రాఫర్ ఎంవీ రఘు మాట్లాడుతూ నా 50 ఏళ్ల కెరీర్‌లో ఎంతోమంది గొప్పగొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేసే అదృష్టం దక్కింది. లవకుశ సినిమాటోగ్రాఫర్ పీఎల్ రాయ్, మాయాబజార్ రూపొందించిన మార్కస్ బార్ ట్లే గార్లతో వర్క్ చేశాను. నాగురువు వీఎస్‌ఆర్ స్వామి గారితో ఆ తర్వాత గోపాల్‌రెడ్డి గారితో పనిచేశాను. ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా ఎంతోమంది దిగ్గజాలతో పనిచేసే అదృష్టం దక్కింది. వీళ్లతో పాటు ఈ వేదిక మీద ఉన్న వాళ్లంతా నా ప్రయాణానికి కారణం. నేను పని రాక్షసుడిని. ఏదైనా సరిగ్గా రాకుంటే రాజీ పడను. విశ్వనాథ్ గారితో రెండు చిత్రాలు స్వాతిముత్యం, సిరివెన్నెలకు పనిచేశాను. రెండేళ్ల కిందట ఆస్కార్ కమిటీలో మెంబర్‌ను. మా ఇనిస్టిట్యూట్ ఉదయ్ కిరణ్‌గారి వల్లే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. ఎంతోమంది ఈతరం పిల్లలకు సినిమాటోగ్రఫీలో శిక్షణ ఇస్తుండటం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ వంశీ వస్తే బాగుండేది. సినిమాటోగ్రాఫర్‌గా నేను ఏదైనా సాధించాను అంటే అందులో వంశీ పాత్ర కీలకం అన్నారు.

# డిసెంబరు 25న ‘పతంగ్’ విడుదల

**ఇప్పటి వరకు ఎన్నో** స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం ‘పతంగ్’. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను ఆడియన్స్‌కు ఓ మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇవ్వడానికి హెవీ సీజీ వర్క్‌ను గత కొంత కాలం నుంచి ఎంతో క్వాలిటీతో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో చేయిస్తున్నారు నిర్మాతలు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. డిసెంబరు 25న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ‘ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. సినిమా చూస్తున్నంత సేపు ఆ పంతగుల పోటీ మీలో ఉత్సుకతను కలిగిస్తుంది. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం వుంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం వుంది. డిసెంబరు 25న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం’ అని తెలిపారు.



## డిసెంబర్ 25న ‘యుఫోరియా’ గ్రాండ్ రిలీజ్



**గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్** బ్యానర్‌పై శ్రీమతి రాగిణి గుణ సమర్పణలో.. నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాణంలో బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం ‘యుఫోరియా’. నూతన నటీనటులతో గుణశేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృధ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్, ఫ్లై హై పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది.

దీపావళి పండుగ సందర్భంగా ‘యుఫోరియా’ చిత్రాన్ని డిసెంబర్ 25న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా పోస్టర్ ద్వారా తెలియజేశారు. పోస్టర్‌ను గమనిస్తే భూమిక స్మైలీ లుక్‌లో కనిపిస్తోంది. మరో చోట ఓ పిల్లాడుతో సరదాగా నవ్వుకుంటోంది. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే. యుఫోరియా కోసం మరోసారి ఈ బ్లాక్ బస్టర్ కాంబో చేతులు కలిపింది. భూమికను దృష్టిలో ఉంచుకుని గుణశేఖర్ ఓ పవర్‌ఫుల్ రోల్‌ను క్రియేట్ చేశారు. అన్నీ వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమా ఉంటూనే చక్కటి మెసేజ్ కూడా యుఫోరియా సినిమాలో ఉంటుంది. కాల భైరవ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి ప్రవీణ్ కె పోతన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’ షూటింగ్ ప్రారంభం..



**షోయింగ్ బిజినెస్** బ్యానర్‌పై ‘ప్రేమలు’ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేసి భారీ విజయాన్ని సాధించి అభిరుచి గల నిర్మాతగా ఎస్‌ఎస్ కార్తికేయ మంచి పేరు సంపాదించుకున్నారు. భారతదేశం గర్వించదగ్గ చిత్రమైన ‘బాహుబలి’ ఫ్రాంచైజీని నిర్మించిన అర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ సంస్థలు కలిసి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’ తో నిర్మాణంలోకి వస్తున్నట్లు ప్రకటించారు. విలక్షణ నటుడు ఫాహద్ ఫాజిల్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’ అనే థ్రిల్లింగ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ మూవీతో నూతన దర్శకుడు శశాంక్ యేలేటి తెరపై తన సత్తాను చాటుకోబోతున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని ఈ క్రేజీ ప్రాజెక్ట్, కంటెంట్‌తో కూడిన చిత్రాన్ని నిర్మించడానికి ఎస్‌ఎస్ కార్తికేయతో చేతులు కలిపారు. ఆదివారం (అక్టోబర్ 19) ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఈరోజు ఫాహద్ ఫాజిల్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఫాహద్ ఫాజిల్, దర్శకుడు శశాంక్, నిర్మాత ఎస్‌ఎస్ కార్తికేయ సెట్ లో ఉన్న స్టిల్స్ షేర్ చేసి ఈ సినిమాకి సంబంధించిన ప్రకటనను చేశారు. ఈ ఫస్ట్ షెడ్యూల్ నవంబర్ 8 వరకు కొనసాగుతుందని, ఇందులోని ప్రధాన సన్నివేశాలను చిత్రీకరించనున్నామనీ మేకర్స్ తెలిపారు. ఈ మూవీని 2026 ద్వితీయార్థంలో గ్రాండ్ రిలీజ్ చేయడానికి టీమ్ ప్లాన్ చేస్తోంది. ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’ నుంచి గతంలో రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.



# నవంబర్ 7న విడుదల కానున్న ‘ప్రేమిస్తున్నా’

**వరలక్ష్మీ పప్పుల** ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహ హీరో హీరోయిన్లుగా నటించారు. పోస్ట్ ప్రొడక్షన్స్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రెస్ మీరు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ‘ప్రేమిస్తున్నా’ చిత్రం నుండి సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నాను మేకర్స్ విడుదల చేశారు. 56 సెకెన్స్ నిడివి ఉన్న కంటెంట్ యువతను విపరీతంగా ఆకట్టుకొంటోంది. ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈ సినిమాలో సాత్విక్ వర్మ, ప్రీతి నేహ పోటీపడి నటించారు. దర్శకుడు భాను ప్రేమిస్తున్నా సినిమాను న్యూ ఏజెడ్ లవ్ స్టోరీగా ఆడియన్స్ కు చూపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది, యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో ప్రేక్షకాధారణ పొందింది. ఈ సందర్భంగా దర్శకుడు భాను మాట్లాడుతూ.. “అన్ కండీషనల్ లవ్ తో తెరకెక్కిన సినిమా ప్రేమిస్తున్నా. ఇప్పటివరకు తెలుగులో అంత అన్ కండీషనల్ లవ్‌తో ఏ సినిమా రాలేదు, అద్భుతమైన పాటలు, పర్ఫార్మెన్స్ తో ఈ చిత్రం నవంబర్ 7న థియేటర్స్ లో విడుదల కానుంది. చాలా కాలం తరువాత వస్తోన్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఈ సినిమా, మేము విడుదల చేసిన సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నాకు అన్ని వర్గాల ఆడియన్స్ నుండి సూపర్బ్ రెస్పాన్స్ లభిస్తోందని“ అన్నారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# జిలుగు వెలుగుల దివ్వెల దీపావళి



దీపం జ్యోతి పరబ్రహ్మ,
దీపం జ్యోతి జనార్ధన ! దీపో
హరతుమే పాపం,
దీపం జ్యోతి నమోస్తుతే !!

ఆశ్వీయుజ శుక్ల త్రయోదశి మొదలు దీపావళి ఉత్సవం ప్రారంభం అవుతుంది. నరకాసుర వధానంతరం సత్యభామ సాధించిన విజయానికి లోకంలో చీకట్లు పోయి వెలుగులు ప్రారంభం కాబడ్డాయి. అజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని వెలుగులతో నింపే సాంప్రదాయమే దీపావళి ఉత్సవం లేదా పండుగగా మనం జరుపుకుంటున్నాము. వళీ అనగా వరుస క్రమం, దీపావళి అనగా దీపముల వరుస.

పండుగ అంటే ఆనందం, సంబరం. పండుగ అంటే ఆనందం, ఉత్సాహం. పండుగ అంటే సంస్కృతి, సంప్రదాయం, ఘన వారసత్వం. అలాంటి అన్ని అంశాల సమాహారమే నేటి దీపావళి పర్వదినం. ప్రతి పండుగ ఆనందార్ణవమే, ఆనందమే రూపు దాలిస్తే అది దీపావళి పర్వదినం అవుతుంది. ఎప్పటికప్పుడు జీవితం అనే అలుపెరుగని ప్రయాణానికి ఇందనంగా తోడ్పడుతూ మనల్ని నవ్య ఉషస్సుల వైపు నడిపించడానికి మన పండుగలు దోహదపడుతున్నాయి. ఆ పరంపరలోని జిలుగు వెలుగుల పర్వం దీపావళి. మన పండుగలలో ఎంతో సందడి నింపిన పండుగ దీపావళి. దీపావళి పర్వదినం నేపద్యంగా ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ఆ సంప్రదాయాలు, సంస్కృతులు ఎన్నో సామాజిక, జీవన ఉపయుక్త కరమైన సందేశాలను అందిస్తాయి.



మన భారతీయ సంస్కృతికి, దీపావళికి ఉన్న సంబంధం గురించి తెలుసుకుందాం. భారతీయ సంస్కృతి విధానంలోనైనా, జీవన విధానంలోనైనా వేడుక, వినోదాలు తర్వాత లోతైనటువంటి ఆధ్యాత్మికత తరువాత సామాజిక పరమైనటువంటి ఏకత్వం ఈ మూడు కూడా ప్రతి పండుగలోనూ మనకి కనిపిస్తాయి. అలాగే దీపావళిలోను మనకి కనిపిస్తాయి. పండుగ వచ్చింది అంటే పిండి వంటలు చేసుకుని మనమే తినం, బంధుమిత్రులను పిలుస్తాం, అందర్నీ కలుస్తాం. ఇలా సామాజికపరమైనటువంటి ఏకత్వానికి దీపావళి పండుగ దోహదం చేస్తుంది. రెండవది వేడుకలు, వినోదం. ప్రతి పండుగకి ఏదో ఒక వేడుక, వినోదం అందులో ఉంటాయి. పిండి వంటలు చేసుకుంటాం, చక్కగా తింటాం. అలాగే వినోదంగా టపాకాయలు కాల్చుకుంటాం. ఇలా చేస్తే పర్యావరణం శుభ్రం అయిపోతుంది. ఆపై వేడుకలు, వినోదాలు, విందులు అందరితో కలిసి ఉండటం. దీని తర్వాత ఆధ్యాత్మిక చింతనతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తాం. దీపావళి పండుగలో అత్యంత ముఖ్యమైన నరకాసురుడి చరిత్రను హిందూ పురాణల ఆధారంగా తెలుసుకుందాం. పూర్వం హిరణ్యాక్షుడనే రాక్షసుడు ఉండేవాడు. అతను రాక్షసులకు రాజులా ఉండేవాడు. పుట్టుకతోనే మహాబలశాలి. అతను బ్రహ్మదేవుని కోసం ఘోర తపస్సు చేసి ఒక శక్తివంతమైన వరం పొందాడు. దేవతలు, దానవులు, యక్షులు, మనుషులు, మరియు క్రూర మృగాలైన సింహం, పులి వంటి జంతువుల చేతిలో తనకు మరణం లేకుండా వరం కోరుకున్నాడు. అయితే గర్వంతో ఒక పంది అంటే వరాహం వంటి అల్ప జంతువు తనని ఏమి చేయగలదని భావించి దాని పేరును తన జాబితాలో చేర్చడం మర్చి పోయాడు. హిరణ్యాక్షుడు ఆ గర్వంతోనే దేవతలను ఓడించి స్వర్గాన్ని ఆక్రమించాడు. ఇలా అతని అరాచకాలకు హద్దు లేకుండా పోయింది. ఇలా అతను అహంకారంతో సహనానికి, ఓర్పుకి ప్రతీక అయిన భూదేవిని, భూలోకాన్ని తీసుకువెళ్లి పాలసముద్రంలో దాచేస్తాడు. దాంతో భూదేవి "రాక్షసుడి భారీ నుండి నన్ను కాపాడండి" అని మహావిష్ణువుని ప్రార్థిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న విష్ణు ప్రత్యేక అవతారం ఎత్తాలని నిర్ణయించుకున్నాడు. హిరణ్యాక్షుడు తను వరం కోరుకునేటప్పుడు మర్చిపోయిన వరాహరూపాన్ని ధరించాడు. ఆ రూపంతో పాలసముద్రంలోకి దూకి వెయ్యి సంవత్సరాలు తపస్సు చేసి హత మారుస్తాడు. ఆపై పాలసముద్రంలోకి దూకి భూదేవిని కనిపెట్టి భూలోకాన్ని తన దంతాల మీద పెట్టుకొని ముందు భూదేవి ఎక్కడ ఏ స్థానంలో ఉందో అక్కడ పెట్టేస్తాడు. ఆ సమయంలో శ్రీమహావిష్ణువు యొక్క దివ్యమైన వరాహావతారం స్పర్శకు భూదేవి పులకరించి పోయింది. ఆ సందర్భంలో భూదేవికి నరకాసురుడనే రాక్షసుడు జన్మిస్తాడు. అయినా భూదేవి ప్రేమగా పెంచుతుంది. ఆ ప్రేమతో విష్ణువును వేడుకుంటుంది. మీరు రాక్షసులను సంహరిస్తారు కదా మన కొడుకుని మాత్రం ఎప్పటికీ చంపకూడదని వరం కోరుకుంటుంది.



నేను మాత్రం ఎప్పటికీ చంపను. కానీ మన కొడుకు చావు మాత్రం ఒక స్త్రీ చేతిలో ఉంది అంటాడు. అది విని భూదేవి సంతోషిస్తుంది తండ్రి చేతిలో చావు లేనందుకు. నరకాసురుడు పెరిగి పెద్దయ్యేకొద్దీ రాక్షస క్రీడలు ఎక్కువ అవుతాయి. దాంతో సత్యభామ చేతిలో నరకాసురుడు హతమవుతాడు. కన్నయ్య తన భార్య సత్యభామ సహాయంతో రాక్షస రాజైన నరకాసురుణ్ణి సంహరించాడు. నరకాసురుడు ఒక మహిళ చేతిలో మరణించాలని శాపానికి గురయ్యాడు. అందుకే సత్యభామ చేతిలో మరణించాడు. ఈ పవిత్రమైన రోజే ఆశ్వీజ మాసంలోని కృష్ణపక్షం చతుర్దశి తిధి. నరకాసురుడి హింస, బీభత్సం, దౌర్జన్యం నుంచి విముక్తి పొందిన ప్రజలు ఆనందంతో దీపావళి పండుగను జరుపుకుంటారు.

దీపావళి అంటే అభ్యంగన స్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి పిండివంటలు ఆరగించి, జ్యోతిర్మయమై ప్రకాశిస్తే అదే దీప కాంతులతో కూడిన సరికొత్త దీపావళి. ఈ రోజు విజయానికి గుర్తుగా అమావాస్య చీకట్లను పారద్రోలుతూ అందరూ తలస్నానం చేసే కొత్త బట్టలు ధరిస్తారు. మామిడితోరణాలతో గుమ్మాలను అలంకరిస్తారు. రంగవల్లులు తీరినచద్దుతారు. తీపి పిండి వంట తింటారు. లక్ష్మీదేవి పూజ చేస్తారు. వ్యాపారస్తులందరూ సాయంత్రం పూట లక్ష్మీ పూజ చేసి ఎకౌంటు బుక్స్ కూడా అమ్మవారి ముందు పెట్టి పూజ చేస్తారు. ఇది అన్ని పండుగల్లోకి చాలా ఆకర్షణ ఏమైనటువంటి పండుగ. ఈ దీపావళిని జరుపుకునేటప్పుడు దీపాలు వెలిగిస్తాం. "తమ సోమా జ్యోతిర్గమయా" అనేది వేదవాక్కు. చీకటిలో నుంచి నన్ను వెలుగులోకి నడిపించు అనే ప్రగతిశీల దృక్పథాన్ని వేదవాక్కు ప్రతిఫలిస్తుంది. చీకటి నుంచి వెలుగుల్ని విరజిమ్మే పండుగ దీపావళి. చెడుపై మంచిని సాధించిన గుర్తుకు ఘన విజయ గాధ దీప కాంతుల పండుగ దీపావళి. వెలుగులు ప్రవాహంగా నవ్య కాంతుల్ని దీపాలు ఎన్నో ఆధ్యాత్మిక, పారమార్ధిక, సామాజిక సందేశాల సమాహారమే ఈ దీపావళి. దీపాలు వెలిగించేటప్పుడు ఈ క్రింది శ్లోకం చదివి దీపాలు వెలిగిస్తారు. "దీపం జ్యోతి పరబ్రహ్మం దీపం/ సర్వతమోపహారం/ దీపేన సాధ్యతే సర్వం/ దీప లక్ష్మీ నమోస్తుతే"! అంటూ దీపాలు వెలిగించి టపాసులు కాలుస్తూ పిల్లలు పెద్దలు అందరూ ఆనందోత్సాహాలతో, కేరింతలతో దీపావళి పండగకు సరికొత్త శోభ తేవాలని కోరుకుంటూ... అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# నరకాసురుని వధ



దీపావళి అనగానే నరకాసుర వధ, సత్యభామ కథలు మనసులో మెదులు తాయి. శ్రీకృష్ణునితో కలిసి ఆమె ప్రదర్శించిన శౌర్యప్రతాపాలు స్ఫురిస్తాయి. సత్య ద్వాపరయుగంలోని పాత్రే అయినా ఆధునిక వనితల స్వభావాలన్నీ ఆమెలో కనిపిస్తాయి. కంప్యూటర్ కాలంలోని వనితల మనోభావాలకు సమీపంగా తోస్తాయి. నరక చతుర్దశి సందర్భంగా సత్యభామ శక్తిసామర్థ్యాలను సుగుణ స్వభావాలను తరచిచూద్దాం. సత్యభామ తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలనే తత్వం ఆమెది అందుకే మిగతా యువతుల కంటే భిన్నంగా సంగీత, నృత్య కళలతోపాటు యుద్ధ నైపుణ్యాన్నీ సంపాదించింది. నేటితరం మగువలు ఆమెను చూసి అలవరచుకోవాల్సిన మంచి లక్షణమిది. అందం, అనురాగం, సకల కళానైపుణ్యం, రాజనీతిజ్ఞత, వీరత్వం సమపాళ్లలో కలిసిన స్త్రీమూర్తి సత్య. మన వ్యక్తిత్వం గొప్పదైనప్పుడే మన మాటకు విలువ ఇస్తారన్న సత్యానికి నిదర్శనం. సాక్షాత్తూ శ్రీకృష్ణుడినే 'మీర జాలగలదా నాయానతి సత్యాపతి' అని ధీమాగా అనగలిగింది. సత్యభామ కథలు మనసులో మెదులుతాయి. శ్రీకృష్ణునితో కలిసి ఆమె ప్రదర్శించిన శౌర్యప్రతాపాలు స్ఫురిస్తాయి. సత్య ద్వాపరయుగంలోని పాత్రే అయినా ఆధునిక వనితల స్వభావాలన్నీ ఆమెలో కనిపిస్తాయి. కంప్యూటర్ కాలంలోని వనితల మనోభావాలకు సమీపంగా తోస్తాయి. నరక చతుర్దశి సందర్భంగా సత్యభామ శక్తిసామర్థ్యాలను సుగుణ స్వభావాలను తరచిచూద్దాం. ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్ధశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడునే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికి నరకాసుడు లోక కంటకుడై చేస్తున్న ఆధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలివెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్ధశిగా పిలువడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు. పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డాయి. ధర్మం సుప్రతిష్ఠమైంది. నరకాసుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరు నటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

## దీపావళి నేర్పిస్తుంది..



ఇక్కడ
కుళ్ళుతో కాలే మతాబులు
ఇక్కడ
ఈర్ష్యతో పేలే టపాసులు
ఇక్కడ
కక్షతో రగిలే కాకరొత్తులు
పేలుతూనే ఉంటాయి
ఇక్కడ
మాటల తూటాలు
చమత్కార చమక్కులు
ఇంద్రజాల జిమ్మిక్కులు
జరుగుతూనే ఉంటాయి
దీపావళి సందర్భంలేకుండా
దీనత్వం తెల్లబోతుంటే
మంచితనంమెసపోతుంటే
మానవత్వం మసకబారుతుంది
అలంకారంముందు
ఆకారం తెల్లబోతుంది
ఆహాకారం ముందు
దీపాల సమాహారం చినబోతుంది
కానీ
దీపావళి నేర్పిస్తుంది
అందరికి వెలుగునివ్వమని
కష్టంలో చేయందిచమని

**- బాలాజీ దీక్షితులు పి.వి.**

## రంగుల్లో రెజిన్ దీపాలు..








వత్తులు వెలిగించడంతోనే సరిపెట్టుకోవడం లేదు ఈతరం. ఇంటిని వైవిధ్యంగానూ అలంకరించాలనుకుంటున్నారు. అలాగని ఏ ఎల్ఇడి సీరియల్ లైట్‌తోనో నింపేత్తే పోలా అనీ అనుకోవడం లేదు. తమ సృజననూ జోడించాలనుకుంటున్నారు. అందుకోసం వచ్చేశాయి రెజిన్ దియాస్. క్యాండిల్ టీహోల్డర్ తరహాలో కనిపించే వీటిని ఎక్కడైనా పెట్టుకోవచ్చు. రంగవల్లులనూ, ఉర్లీలనూ, మైమరిపించేలా పూలనూ, చక్కటి ఛాయలను పులుముకుని పారదర్శకంగా కనినిందు చేస్తున్నాయివి. దీపకాంతులకు తళుక్కున మెరుస్తూ వర్ణ సౌరభాలను వెదజల్లుతున్నాయి. వివిధ ఆకృతుల్లోనూ ఆకట్టుకుంటున్నాయి. మరి ఇంకెందుకాలస్యం నచ్చినవి






## మోతీచూర్ లడ్డూ..



**కావాల్సినవి :** శనగపిండి, చక్కెర-రెండు కప్పుల చొప్పున, ఆరెంజ్ ఫుడ్ కలర్-పావు చెంచా, ఇలాచీ పొడి-చెంచా, నెయ్యి-పెద్ద చెంచా, బాదం, కాజు తరుగు-చెంచా చొప్పున, నూనె- సరిపడా, ఉప్పు-చిటికెడు.

**తయారీ :** గిన్నెలో శనగపిండి, ఉప్పు, ఫుడ్ కలర్ వేసి తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో పంచదార వేసి, నీళ్లు పోసి చిన్న మంటపై తీగపాకం వచ్చేలా కలుపుతూ ఉండాలి. మరో పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేడి చేయాలి. ఇప్పుడు చిల్లుల గరిటెలో పిండి పోసి నూనెలో బూందీలా వేస్తూ మంటను మధ్యస్థంగా పెట్టి చక్కగా వేయించాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న బూందీలా మిశ్రమాన్ని వెడల్పాంటి గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో ఇలాచీ పొడి, సన్నగా తరిగిన కాజు, బాదం పలుకులను వేసుకోవాలి. నెయ్యినీ జత చేయాలి. ఇప్పుడు వేడి వేడి పంచాదార పాకాన్ని పోసి వేడి తగ్గకముందే చక్కగా కలిపి చేతులతో లడ్డూల్లా చేసుకోవాలి. అంతే తియ్యటి నోరూరించే మోతీచూర్ లడ్డూలు సిద్ధం.

## కుటుంబ శ్రేయస్సు కోసం..

భర్త, కుటుంబ క్షేమాన్ని కోరుతూ మహిళలు ఎన్నో వ్రతాలు, పూజలు చేస్తారు. కర్వాచౌత్ కూడా అలాంటిదే! ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే ఈ పండగను ఇప్పుడు దక్షిణాదిన కూడా కొందరు జరుప కుంటున్నారు. రోజంతా ఉపవాసం చేసి.. సాయంత్రం జల్లెడలో చంద్రుడిని చూసి.. ఆపై భర్త ముఖాన్ని చూసి దీక్ష విరమిస్తారు. ఇటు ఆనందాన్ని, అటు ఆధ్యాత్మికతను పంచే ఈ పండగ.. అలుమగల మధ్య అనుబంధాన్ని దృఢపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..!

ఆ నిబద్ధతే జీవితాంతం..!కర్వాచౌత్ పండగలో భాగంగా మహిళలు తమ భర్త క్షేమాన్ని, కుటుంబ శ్రేయస్సును కాంక్షించి రోజంతా ఉపవాస దీక్ష చేస్తున్నారు. ఇక భార్యలు తమ కోసం అంత చేస్తున్నప్పుడు.. వారికోసం మేమూ ఉపవాసం ఉంటామంటూ ఈ రోజుల్లో చాలామంది భర్తలు కూడా ఆ రోజు ఉపవాసం చేయడం చూస్తున్నాం. ఇక సాయంత్రం వెన్నెల వెలుగుల్లో ఇద్దరూ జల్లెడలో ఒకరినొకరు చూసుకొని.. ఒకరి చేతుల మీదుగా మరొకరు ఉపవాస దీక్ష విరమిస్తున్నారు. నిజానికి ఇలా ఈ రోజు ఒకరి కోసం మరొకరు పడే ఆరాటం ఆలుమగలిద్దరి మధ్య ప్రేమను, అనుబంధాన్ని పెంచుతుందని నిపుణులుభావిస్తున్నారు. అలాగని ఈ ఒక్కరోజుతోనే వదిలేయకుండా.. ప్రతి విషయంలోనూ ఈ నిబద్ధతను దంపతులిద్దరూ జీవితాంతం కొన సాగిస్తే అనుబంధాన్ని నిత్య నూతనం చేసుకోవచ్చుంటున్నారు..



వృత్తి ఉద్యోగ బాధ్యతలను భార్యాభర్తలిద్దరూ సమానంగా పంచుకుంటోన్న ఈ రోజుల్లో ఇంటి పనులు కలిసే సర్వసాధారణమై పోయింది. ముఖ్యంగా పండగలు, ప్రత్యేక సందర్భాలలో ఒకరికి ఇష్టమైన వంటకాలను మరొకరు తయారు చేసి సర్ప్రైజ్ చేయడం పరిపాటిగా మారిపోయింది. కర్వాచౌత్ కూడా దంపతులకు అలాంటి అవకాశం ఉంది. ఈ రోజున ఉపవాస దీక్ష విరమణ కోసం.. తయారు చేసుకునే ప్రత్యేక వంటకాల్లో మీ పాకశాస్త్ర నైపుణ్యాలను ప్రదర్శిస్తుంది.. వంటకాలు సిద్ధమయ్యాక.. జల్లెడలో చంద్రుని చూసి.. ఒకరి ముఖం మరొకరు చూసుకున్నాక.. ఆ వెన్నెల వెలుగుల్లోనే క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేసుకుంటే. ఇష్టంగా తయారుచేసిన వంటకాలను ఒకరికొకరు ప్రేమగాతిని పించు కుంటే..? భలే ఉంది కదా.. ఈ ఐడియా! ఆలస్యమెందుకు? అమలు చేసేయండి..! ఇలా గడిపిన ఏకాంత సమయం మీకు జీవితాంతం గుర్తుండిపోతుంది.

**ఓ సారీ.. ఓ థ్యాంక్యూ!** భార్యాభర్తల మధ్య ప్రేమే కాదు..అప్పుడప్పుడూ చిన్న చిన్న తగాదాలు చోటుచేసుకోవడం.. తిరిగి కలిసిపోవడం. చిన్న చిన్న మాట పట్టింపులతో అప్పటిదాకా ఎడమొహం మొహంగా ఉన్న పండగలు, ప్రత్యేక సందర్భాల్లో తిరిగి కలిసిపోవడం మామూలే. కర్వాచౌత్ పండగ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. ఈ విధంగా మధ్య ఉన్న బేదాభిప్రాయాల్ని పరిష్కరించుకోవడానికి.. తప్పైతే ఓ సారీ, ఓ థ్యాంక్యూ చెప్పి దూరాన్ని దగ్గర చేసుకోవాల నుకుంటే నిపుణులు. నిజానికి సాధారణ సమయాల్లో కంటే ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో భార్యాభర్త లిద్దరూ తమ సమస్యలను పరిష్కరించు కుంటే అది వారికి ప్రత్యేక జ్ఞాపకంగా మిగిలి పోతుంది. ఇక ఈ రోజు ఇద్దరూ కలిసి గడిపే సమయం.. అప్పటి దాకా ఒకరినొకరు మిస్సయిన ఫీలింగ్‌ని దూరం చేస్తుంది. కాబట్టి అనుబంధమూ దృఢమవుతుంది.

**అత్తా కోడళ్ల అనుబంధానికి..!** కర్వాచౌత్ పండగ ఆలుమగల మధ్య ప్రేమను పెంచడమే కాదు.. కోడలికి అత్తింటి వారికీ మధ్య ఉన్న అనురాగాన్నీ, అందులోనూ అత్తాకోడళ్ల మధ్య అనుబంధాన్ని దృఢపరుస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే ఈ పండగ సందర్భంగా కోడలికి అత్తగారు ప్రత్యేకంగా 'సర్గి' తయారుచేసి అందించడం ఆనవాయితీ దక్షిణాదిలో మనం జరుపుకునే అట్లతద్దిలో కర్వాచౌత్ రోజున ఉపవాస దీక్ష తీసుకోబోయే కొన్ని గంటల ముందు ఆహారంగా తీసుకునే ప్రత్యేక థాలీ ఇది. స్వీట్లు, పండ్లు, పాలు, పెరుగు, డ్రైఫ్రూట్స్,, వంటి ప్రత్యేక పదార్థాలతో తయారుచేసిన ఈ సర్గిని అత్తగారి ఆశీర్వాదంతో పండగ రోజున సూర్యోదయానికి ముందే తీసుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల ఆ రోజంతా ఉపవాస దీక్ష చేసినా అలసిపోకుండా ఉండచ్చు. ఇదేవిధంగా ఈ రోజున అత్తాకోడళ్లు పరస్పరం కొన్ని బహుమతులు కూడా ఇచ్చిపుచ్చుకుంటారు. వీటన్నిటివల్ల ఇద్దరి మధ్య అనుబంధం మరింత దృఢమవుతుంది.

## ఇల్లంతా వెలుగులు



ఇల్లూ.. వాకిలీ వెలుగులతో నిండిపోతూ దీపావళి చూడముచ్చటగా ఉంటుంది కదా! కానీ ఆ ఆలంకరణకే మనేం చాలా కష్టపాడల్సి ఉంటుంది. పండగ శ్రమలా ఉండొద్దు. ఇల్లూ కళకళలాడాలా? అయితే ఈ చిట్కాలు ప్రయత్నం చేయాండి.

❖ ఫర్నీచర్ ఒక చోట నుంచి మరో పక్కకి మార్చేయండి. ఆపై కిటికీలకు కాస్త ముదురు రంగు కర్టెన్లు వేశారంటే చాలు.కొత్త కళ వచ్చేస్తుంది. ఇక సోఫాల్లోని దిండ్లకు కాంతిమతమైన రంగుల కవర్లు వేశారంటే లుక్కే మారిపోతుంది. ❖ మూలల్లో పచ్చని కుండీలు ఉంచి, చుట్టూ పూలనూ సర్దితే చాలు. అక్కడక్కడా దీపాలు పెట్టండి చూడముచ్చటగా ఉంటుంది. ❖ గోడలకి రంగు రంగుల చున్నీలను ఎగుడు దిగుడుగానో.. భిన్న ఆకారాల్లోనో వేలాడదీసినా కొత్తగా ఉంటుంది. లేదంటే హాలు గోడంతా భిన్న రంగుల పూలను అంటించుకుంటూ ఏ వెళ్లండి అదీ కొత్తగానే ఉంటుంది. ❖ ముగ్గు కోసమంటూ నానా తిప్పలు పడొద్దు. రెడీమేడ్ ముగ్గు స్టిక్కర్లనో, పూలనే ముగ్గులా అమర్చి దీపాలను ఉంచినా చక్కగా ఉంటుంది. ఇక మెట్లకు ఇరు వైపులా దీపాలను ఉంచి చుట్టూ పూల రెక్కలను వేయండి. ప్రత్యేకంగా కనిపిస్తాయి. ❖ ఎక్కువ స్థలం లేకపోతే హాలు మధ్యలో చిన్న టేబుల్ వేయండి. ఒక రాగి పాత్రలో నీళ్లు పోసి పూలరెక్కలు, నీటిలో తేలే క్యాండిళ్లను వెలిగించి ఉంచండి అక్కడక్కడా సెంటెడ్ క్యాండిళ్లను వెలిగిస్తేపరిమళాలతో నిండిపోతుంది. తాజాగానూ అనిపిస్తుంది.

## టపాసులతో జాగ్రత్త



కొన్ని పండగల్లో సందడంతా ! ఇక దీపావళి అంటే చెప్పేది ఏముంది. వారం రోజుల ముందు నుంచే పిల్లలు టపాసులు కాల్చి హడావుడి చేస్తుంటారు. ఈ సంతోషాలు మనకి చేదు జ్ఞాపకాలుగా మిగలకూడదంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. దీపాలు, కొవ్వొత్తులు, విద్యుత్తు లైట్లతో ఇంటిని అందంగా అలంకరిస్తాం. వీటితో పొంచి ఉండే ప్రమాదం గురించి పిల్లలకి తగిన జాగ్రత్తలు చెప్పాకే వాళ్లని బయటకు వదలాలి. అలాగే చిన్నారులకు వదులుగా ఉండే కాటన్ దుస్తుల్లే వేయండి. జుట్టుని వదిలేయకుండా జడ అల్లేయండి. అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.


★ టపాసులు కాల్చడం సరదాగానే ఉంటుంది. కానీ కాలుష్యం మాటేంటి. శబ్ద, వాయు కాలుష్యాన్ని నివారించే దిశగా ఈ తరాన్ని సిద్ధం చేద్దాం. విలునంతవరకూ కాలుష్య రహిత దీపవళిని చేసుకొనేలా ప్రోత్సమిద్దాం. పెంపుడు జంతువులకీ, పెద్దవాళ్లకి ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్దం చేసేవి. పొగ వెదజల్లని టపాసులనే ఎంచుకొమ్మని పిల్లలకి నచ్చ చెప్పాలి. వారు మీ పర్యవేక్షణలోనే టపాసులు వెలిగించేలా కనిపెట్టుకుని ఉండండి. చిన్న చిన్న గాయాలైతే ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని అందుబాటులో ఉంచుకోవడం చాలా అవసరం.

★ నాలుగు టపాసులు కాల్చడం ఆ రసాయనాలు అంటిన చేతులతోనే స్వీట్లు తినడం చేస్తుంటారు పిల్లలు. తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకున్నాకే తినేలా వాళ్లని సిద్ధం చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే పండగ ఆనందం రెట్టింపు అవ్వదూ!

### ఆసియా ఛాంపియన్‌షిప్..
# భారత్‌కు తొలి డబుల్స్ మెడల్స్



**న్యూఢిల్లీ:** ఆసియా పారా టిటి ఛాంపియన్‌షిప్-2025లో సోనాల్‌బెన్-రాజలక్ష్మి భారత్‌కు తొలిడబుల్స్ పతకాన్ని సాధించారు. చైనాలోని బీజింగ్‌లో ఆదివారం జరిగిన ఈ పారా ఛాంపియన్‌షిప్‌లో సోనాల్‌బెన్ పటేల్ మరియు రాజలక్ష్మి శంకర్ జనార్ధనమూర్తి జంట అద్భుత ప్రదర్శన చేశారు. మహిళల డబుల్స్ క్లాస్ డబ్ల్యూడి5లో ఈ జంట వారి సింగిల్ రౌండ్ రాబిన్ గ్రూప్‌లో 2 విజయాలు, 2 ఓటములతో మూడవ స్థానంలో నిలిచిన తర్వాత కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ వారం ప్రారంభంలో మహిళల సింగిల్స్ క్లాస్ 3 విభాగంలో కాంస్య పతకం గెలిచిన తర్వాత ఇదే ఈవెంట్‌లో సోనాల్బెన్ సాధించిన రెండవ పతకం ఇది. ఈ జంట టోర్నమెంట్‌లో 4వ స్థానంలో నిలిచిన తోటి భారత జంట ఏక్తా భ్యాన్ మరియు ఉషాబాహెన్ రామ్‌జీభాయ్ రాథోడ్‌లపై 3-1 తేడాతో విజయం సాధించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అయితే, వారు ఆ ఫామ్‌ను నిలబెట్టుకోలేకపోయారు. దక్షిణ కొరియా-థాయ్ ద్వయంతో జరిగిన వరుస గేమ్‌లలో వారి తదుపరి రెండు మ్యాచ్‌లను ఓడిపోయారు. కానీ, వారు తిరిగి విజేత ఫామ్‌లోకి వచ్చి, పతకాన్ని నిర్ధారించడానికి తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో కజకిస్తాన్ జోడీ అలెగ్జాండ్రా స్టెపనోవా-యకటెరినా ఫెడోరెంకోను ఓడించారు. దీనితో, భారత బృందం ఐదు కాంస్య పతకాలతో టోర్నమెంట్‌ను ముగించింది, ఇది భారతదేశం ఒకే ఎడిషన్‌లో ఇప్పటివరకు గెలుచుకున్న అత్యధిక పతకాలు కూడా.




# భారత్ స్టార్ తన్వీ ఓటమి.. రన్నరప్‌తో సరి



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ బ్యాడ్మింటన్ స్టార్ తన్వి శర్మ ఓటమి చవిచూసింది. తన్వీ శర్మ థాయ్‌లాండ్‌కు చెందిన అన్యపత్ ఫిచిత్‌ప్రీచాసక్ చేతిలో ఓడి 17 ఏళ్ల తర్వాత బాలికల సింగిల్స్‌లో రన్నరప్‌కే పరిమితమైంది. గౌహతిలో ఆదివారం జరిగిన ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో తన్వి శర్మ చివరిలో తడబడింది. కేవలం 28 నిమిషాలు మాత్రమే జరిగిన ఈ మ్యాచ్‌లో 16 ఏళ్ల టాప్ సీడ్ థాయిలాండ్‌కు చెందిన అన్యాపట్ ఫిచిట్ప్రీచాసక్ చేతిలో 7-15, 12-15 స్కోరుతో పరాజయం పాలయింది. అయితే సైనా నెహ్వాల్, అపర్ణ పోపట్ తర్వాత బాలికల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకున్న మూడవ భారతీయ మహిళగా తన్వి నిలిచింది. మొదటి సెట్‌ను 7-15తో కోల్పోయిన తర్వాత, తన్వి రెండవ గేమ్‌లో నియంత్రణ సాధించి, 8-5తో మూడు పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించింది. కానీ ప్రత్యర్థి నుండి అనవసర తప్పిదాలతో స్కోరును 8 ఆల్ తో సమం చేసింది. అంతకుముందు, తన్వి సెమీఫైనల్లో చైనాకు చెందిన లియు సి యాను 15-11, 15-9 తేడాతో ఓడించి అసాధారణ ప్రదర్శనను ప్రదర్శించింది. తన్వి రజత పతకం సాధించడం ద్వారా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో మహిళల సింగిల్స్‌లో భారత్ 17 సంవత్సరాల పతకాల కరువుకు ముగింపు పలికింది. కాగా చైనాకు చెందిన టాన్ కే జువాన్ 15-13, 19-17 తేడాతో మలేషియాకు చెందిన నోరాకిలా మైసారాపై విజయం సాధించి బాలికల డబుల్స్ కిరీటాన్ని గెలుచుకుంది.

# జపాన్ ఓపెన్ గెలుచుకున్న రాణిగా లేలా

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025 కిరీటాన్నిలేలా ఫెర్నా ండెజ్ దక్కించుకుంది.టెరెజా వాలెంటోవాను ఓడించి లేలా ఈ టైటిల్ గెలుచుకుంది. ఆదివారం జరిగిన జపాన్ ఓపెన్ ఫైనల్లో కెనడాకు చెందిన లేలా ఫెర్నాండెజ్ 6-0, 5-7, 6-3 తేడాతో చెక్ టీనేజర్ టెరెజా వాలెంటోవాను ఓడించి ఈ ఏడాది తన రెండో టైటిల్‌ను గెలుచుకుంది. రెండవ సెట్ కు ముందు జరిగిన మార్పు చూసి వాలెంటోవా షాక్ కు గురైనట్లు అనిపించింది. కానీ ఆమె ముందుకు వచ్చి మ్యాచ్ ను సమం చేసింది. మూడో సెట్‌లో ఫెర్నాండెజ్ తిరిగి పైచేయి సాధించింది, ఆమె ప్రత్యర్థి నెట్‌లోకి సర్వీస్ రిటర్న్ కొట్టడంతో విజయాన్ని ఖాయం చేసు కుంది. ఇక ప్రపంచ 27వ ర్యాంక్ క్రీడాకారిణి లేలా జూలైలో వాషింగ్టన్‌లో జరిగిన డిసి ఓపెన్‌లో తన విజయాన్ని కొనసాగించింది. ఒసాకాలో క్వాలిఫైయర్ వాలెంటోవాను ఓడిం చిన తర్వాత మరో టోర్నమెంట్ విజయంతో తన సత్తా చాటింది. 23 ఏళ్ల ఫెర్నాండెజ్ కెరీర్ లో ఇది ఐదవటైటిల్ మరియు ఒకే సంవత్స రంలో రెండుసార్లు గెలవడం ఇదే మొదటిసారి. ఫెర్నాండెజ్ వచ్చే వారం టోక్యోలో జరిగే పాన్ పసిఫిక్ ఓపెన్‌లో పోటీ పడనుంది, అక్కడ ఆమె తొలి రౌండ్‌లో తోటి కెనడియన్ విక్టోరియా ఎంబోకోతో తలపడనుంది. కాగా జపాన్ ఓపెన్‌లో టాప్ సీడ్, మాజీ ప్రపంచ నంబర్ వన్ నవోమి ఒసాకా, కాలి గాయం నుంచి కోలుకోకపోవడంతో క్వార్టర్ ఫైనల్‌కు ముందే నిష్క్రమించింది.

# వన్డే విజేతల్లో టాప్ ఆస్ట్రేలియా

### నంబర్ టుగా టీమిండియా




**న్యూఢిల్లీ:** వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన దేశాల జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. భారత్ ఈ జాబితాలో 2వ స్థానంలో, పాకిస్థాన్ 3వ స్థానంలో ఉన్నాయి. వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన టాప్-5 దేశాల జాబితాలో ఆస్ట్రేలియా మొదటి స్థానంలో ఉంది. 2000వ దశకంలో ఆస్ట్రేలియా వన్డే క్రికెట్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యాన్ని చెలాయించింది. ఆస్ట్రేలియా ఇప్పటివరకు 1,016 వన్డేలు ఆడగా, వాటిలో 615 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మరో 357 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌లను అత్యధికంగా గెలిచిన రికార్డు కూడా ఆస్ట్రేలియా పేరు మీదే ఉంది. ఇప్పటివరకు ఆ జట్టు 6 సార్లు వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. ఇక వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధిక మ్యాచ్‌లు 567 విజయాలతో టీమిండియా 2వ స్థానంలో ఉంది. భారత్ ఇప్పటివరకు 1,066 వన్డే మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 567 మ్యాచ్‌లలో విజయం సాధించగా, 445 మ్యాచ్‌లలో ఓటమి చవిచూసింది. భరత్ 2 సార్లు వన్డే వరల్డ్ కప్‌లను (1983, 2011లో) గెలుచుకుంది. అలాగే 521 వన్డేలు గెలిచి పాకిస్థాన్ 3వ స్థానంలో ఉంది. పాక్ ఇప్పటివరకు 990 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 521 మ్యాచ్‌లలో విజయం సాధించి, 439 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. పాకిస్థాన్ 1992లో ఒకసారి వన్డే వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధికంగా 434 విజయాలతో శ్రీలంక 4వ స్థానంలో ఉంది. లంక ఇప్పటివరకు 937 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 434 మ్యాచ్‌ల్లో విజయం సాధించి, మరో 456 మ్యాచ్‌లలో ఓటమి ఎదుర్కొంది. శ్రీలంక 1996లో తమ మొదటి, ఏకైక వన్డే వరల్డ్ కప్ ట్రోఫీని గెలుచుకుంది. టాప్ 5 జాబితాలో చివరిగా 429 వన్డే విజయాలతో వెస్టిండీస్ 5వ స్థానంలో ఉంది. ఈ జట్టు ఇప్పటివరకు 891 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 429 మ్యాచ్‌లలో విజయం సాధించి, 420 మ్యాచ్‌లలో ఓటమి చెందింది. వెస్టిండీస్ వన్డే వరల్డ్ కప్ మొదటి రెండు ఎడిషన్‌లు అయిన 1975, 1979లలో వరల్డ్ కప్‌లను గెలుచుకుంది.




# తొలి వన్డేలో భారత్ ఫ్లాప్

### శుభమన్, రోహిత్. కోహ్లీ విఫలం.. ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారీ అంచనాలతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా ఓటమితో ప్రారంభించింది. వర్షం అంతరాయం నడుమ పెర్త్‌లో ఆదివారం జరిగిన తొలి వన్డేలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆసీస్ 7 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. ఈ విజయంతో మూడువన్డేల సిరీస్‌లో 1-0తో కంగారూ టీమ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ వర్షం అంతరాయాల నడుమ జరుగుతున్న తొలి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ తడబడుతూ మొదలైంది. ఆరంభంలోనే హేజిల్‌వుడ్ రోహిత్ శర్మ(8)ను ఔట్ చేసి ఆసీస్‌కు బ్రేకిచ్చాడు. క్రీజులో కుదురుకునేలా కనిపించిన విరాట్ కోహ్లీ(0)ని మిచెల్ స్టార్క్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(10) శ్రేయాస్ అయ్యార్(11)లు సైతం విఫలమయ్యారు. 45 కే నాలుగు వికెట్లు పడిన దశలో కేఎల్ రాహుల్(38), అక్షర్ పటేల్(31) ఆపద్బాదంవుల పాత్ర పోషించారు. కంగారూ పేస్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్న అక్షర్‌ను కుహ్నేమాన్ ఔట్ చేయగా భారత్ మరింత కష్టాల్లో పడింది. అయితే. వాషింగ్టన్ సుందర్(10), నితీశ్ కుమార్ (19 నాటౌట్)ల జతగా జట్టు స్కోర్ 120 దాటించారు. రాహుల్. టెయిలెండర్లు విఫలమవ్వడంతో 26 ఓవర్లలో భారత్ 9 వికెట్లు కోల్పోయి 131 రన్స్ కొట్టింది. ఇక వర్షం అంతరాయంతో డక్‌వర్త్ పద్ధతిన ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 26 ఓవర్లలో 131గా నిర్ణయించారు. స్వల్ప ఛేదనలో బరిలోకి దిగిన డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను (8) రెండో ఓవర్లో అర్షదీప్ సింగ్ ఔట్ చేశాడు. దాంతో 10 పరుగులకే ఆసీస్ తొలి వికెట్ పడింది. అనంతరం కెప్టెన్ మిచెల్ మార్ష్(46 నాటౌట్), మాథ్యూ షార్ట్(8) ఇన్నింగ్స్ నిర్మించి జట్టు స్కోర్ 40 దాటించారు. థర్డ్ మ్యాన్‌లో రోహిత్ చేతికి సులువైన క్యాచ్ ఇచ్చాడు. దాంతో 44 వద్ద కంగారూ టీమ్ రెండో వికెట్ కోల్పోయింది. మార్ష్ జతగా ఫిలిప్పే బౌండరీలతో చెలరేగాడు. దాంతో ఆసీస్ స్కోర్‌బోర్డు పరుగులు తీసింది. మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని సుందర్ విడదీశాడు. అప్పటికే ఆస్ట్రేలియా పటిష్ట స్థితిలోనే ఉంది. ఆ తర్వాత వచ్చిన మ్యాట్ రెన్‌షా (21 నాటౌట్) సైతం దంచగా, 21.1 ఓవర్లోనే ఆసీస్ విజయం సాధించింది.




## 186 లగ్జరీ కార్లు..
# రూ.21కోట్ల డిస్కౌంట్లు
### జైన్ సామాజికవర్గ 'జీటో' బృహత్తర కార్యాచరణ



**అహ్మదాబాద్, అక్టోబరు 19:** వ్యాపార మెళుకువల్లో ఆరితేరిన వారుగా పేరున్న జైన సామాజిక వర్గం ఒకేసారి 186 లగ్జరీ కార్లు కొనుగోలుచేసి 21 కోట్ల డిస్కౌంట్‌ను కూడా సొంతంచేసుకుంది. జీటోగా పిలుచుకునే జైన్ ఇంటర్నేషనల్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంఘంలోని 65 వేలమంది సభ్యులకు ఈ కార్లను డెలివరీచేసింది. జీటో ఉపాధ్యక్షుడు హిమాంశు షా మాట్లాడుతూ తమ సంఘ చరిత్రంలో ఇదే అతిపెద్ద డీల్ అని లగ్జరీ బ్రాండ్లలో బిఎం డబ్ల్యు, మెరిస్సిడిస్ బెంజ్ వంటి కంపెనీల డీలర్లతోకూడా సంప్రదింపులు జరిపి డిస్కౌంట్ సాధించగలిగామని చెప్పారు. గుజరాత్‌లోని జైనులే లగ్జరీ కార్లు ఎక్కువ కొనుగోలుచేసినట్లు హిమాంశు చెప్పారు. కార్లు అన్నీ కూడా 60 లక్షలనుంచి 1.3 కోట్లఖరీదుతో ఉన్నాయన్నారు. జనవరి జూన్‌మధ్యకాలంలోనే ఈ కార్లను అందరికీ అప్పగించామన్నారు. ఈ డీల్‌ద్వారా తమ సభ్యులందరికీ 21 కోట్ల రూపాయల విలువైన డిస్కౌంట్లు అందాయన్నారు. సంఘ సభ్యుడు నితిన్‌జైన్ మాట్లాడుతూ జీటో సభ్యులంతా ఈ డీల్‌ను చెప్పినపుడు ఈ ప్రతిపాదనలు తెచ్చామన్నారు. వెనువెంటనే డిస్కౌంట్లను కూడా కంపెనీలు ఆఫర్‌చేయడంతో జీటో సభ్యులు కొనుగోళ్లుప్రారంభించారన్నారు. మొత్తం 186 కార్లు కొనుగోలుచేసి 21 కోట్లు ఆదాచేసామన్నారు. ప్రతిసభ్యుడు సగటున 8 లక్షలనుంచి 17 లక్షల రూపాయలవరకూ ఆదాచేసుకోగలిగారని చెపుతున్నారు. ఆటోమొబైల్‌లోమెగా డీల్‌చేసిన జీటో ఇపుడు ఆభరణాల కొనుగోళ్లలో కూడా తమ సంఘ సభ్యులకు ఇదేవిధమైన సాయం అందించాలనినిర్ణయించింది. జ్యూయెలరీ, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లోకూడా కొత్త కార్యాచరణను 'ఉత్సవ్' పేరిట ప్రారంభిస్తున్నట్లు హిమాంశుషా చెప్పారు.

### ఆర్బీఎల్ బ్యాంకులో
## ఎమిరేట్స్ ఎన్బీడీకి
# 60% వాటా

**ముంబయి, అక్టోబరు 19:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌బిడి పిజెఎస్‌సి ఆర్బీఎల్ బ్యాంకులో 60శాతం వాటాను కొనుగోలుచేస్తుండటంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టి ఈసారి మరింతపెరుగుతుందన్న అంచనాలున్నాయి. మిడ్‌సైజ్ బ్యాంకరు ఇపుడు దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో




ఒకటిగా నిలుస్తోంది. ఈ నిధుల సమీకరణతో ఆర్బీఎల్‌బ్యాంకు కార్పొరేట్ రుణపరపతిపైనా దృష్టిపెడుతోంది. ఇపుడు తాజాగా వెల్త్‌మేనేజ్‌మెంట్ బిజినెస్ లోకి కూడా వస్తోంది. అలాగే రిటైల్‌రుణపరపతిని మరింత పెంచుకోవాలనిచూస్తోంది. అలాగే మధ్యప్రాచ్య మార్కెట్‌ను కూడా రాబట్టుకునేదిశగా డిజిటల్‌టెక్నాలజీని అప్‌గ్రేడ్‌చేస్తోంది. ప్రస్తుతం మిడ్‌సైజ్‌బ్యాంక్‌గా ఉన్న తాము రానున్న కాలంలో మెగాబ్యాంకుల్లో ఒకటిగా అవతరిస్తామని ఎండిసిఇఒ సుబ్రహ్మణియకుమార్ అన్నారు. బ్యాంకు పంపిణీకేంద్రాలుకూడా ఇపుడు రెట్టింపు అవుతాయని డిపాజిట్లసేకరణను కూడా పెంచుకోగలుగుతామని అన్నారు. ఇప్పటివరకూ బ్యాంకుశాఖలు లేని ప్రాంతాలకుసైతం విస్తరించాలన్నప్రణాళిక ఉందని డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా వృద్ధిచేసి వెల్త్‌మేనేజ్‌మెంట్ విభాగంలో కూడా వృద్ధిచెందేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇపుడు ఎన్‌బిడి ఎమిరేట్స్‌సంస్థ పెట్టుబడులతో బ్యాంకు కార్పొరేట్ బ్యాంకింగ్ ఉనికి మరింత విస్తరించగలదన్నారు. అంతేకాకుండా హైరేటెడ్ కార్పొరేట్స్‌కు రుణపరపతిని అందించగలమన్న ధీమాను వ్యక్తంచేసారు.

## వాణిజ్యం



### ట్యారిఫ్‌ల కారణంగా ఇతర 24 దేశాలపై
# 'భారత్' ఫోకస్
### 6నెలల్లోనే 129.3 బిలియన్ డాలర్ల ఎగుమతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** భారత్ ఎగుమతిదారులు 24 దేశాల్లో తమతమ ఎగుమతులను పెంచుకోగలిగారు. మొదటి ఆరునెలల కాలంలో ఈ ఏడాది అమెరికాకు షిప్‌మెంట్లు తగ్గినప్పటికీ ఇతర దేశాలపై దృష్టిపెట్టారు. దీనితో కొరియా,యుఎఇ, జర్మనీ, టోగో, ఈజిప్టు, వియత్నాం, ఇరాక్,మెక్సికో, రష్యా, కెన్యా, నైజీరియా, కెనడా, పోలండ్, శ్రీలంక, ఒమన్, థాయిలాండ్, బంగ్లాదేశ్, బ్రెజిల్, బెల్జియం, ఇటలీ, టాంజానియా దేశాలకు ఎగుమతులు పెరిగాయి. ఈ 24దేశాలకు 129.3 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఏప్రిల్‌సెప్టెంబరు మధ్యకాలంలనే గత ఏడాదితోపోలిస్తే 59శాతం వాటాతో ఎగుమతులుజరిగినట్లు వాణిజ్యశాఖ అధికారులు చెపుతున్నారు. 30.2శాతం పెరిగి ఈ ఏడాది 220.12 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. దిగుమతులు కూడా 4.53శాతంపెరిగి 375.11 బిలియన్ డాలర్లకు చేరింది. దీనితో వాణిజ్యలోటు కూడా 154.99 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆరుదేశాలకు ఎగుమతులు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. ఈ దేశాల్లో 27శాతం వాటాతో ఎగుమతులుంటాయి. అంటే 60.3బిలియన్ డాలర్లవరకూ ఉంటాయని వాణిజ్య గణాంకాలు చెపుతున్నాయి. సుంకాల దెబ్బకు అమెరికా ఎగుమతులు భారీగా తగ్గిపోయాయి. ఆఫ్రికా, లాటిన్ అమెరికా,మధ్యప్రాచ్యదేశాలవైపు ఇపుడు ఫోకస్ పెరుగుతోంది. భారత వాణిజ్య ఎగుమతులు అమెరికాకు 11.93శాతం క్షీణించి 5.46 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.50శాతం ట్యారిఫ్‌లవల్లనే ప్రతికూల వృద్ధి ఉంది. అమెరికా విధించిన సుంకాలపై రెండుదేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం కృషిచేస్తున్న భారత్ రెండువైపులా వాణిజ్యం పెరగాలన్న లక్ష్యంతో ఉంది. 2024-25నుంచి కూడా అమెరికా భారత్‌కు అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా ఉంది.

# 800 మిలియన్ డాలర్ల సమీకరణకు మీషో




**ముంబయి, అక్టోబరు 19:** ఈకామర్స్‌సంస్థ మీషో సవరించిన ఐపిఒ ముసాయిదాను సెబీకి మళ్లీ దరఖాస్తుచేసింది. డిసెంబరులో పబ్లిక్ లిస్టింగ్‌కు వస్తున్న కంపెనీ తాజా డిఆర్‌హెచ్‌పిని సెబీకి నివేదించింది. 700 మిలియన్ డాలర్లనుంచి 800 మిలియన్ డాలర్లను సేకరించాలని నిర్ణఇంచింది. వీటిలోప్రైమరీ సేల్ 500 మిలియన్ డాలర్లుగా ఉంది. కంపెనీ ఈక్విటీ నిర్మాణక్రమం, వివరాలు, ప్రస్తుత వాటాదారుల పాల్గొంటున్న వైనం వారి వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్‌లో విక్రయం వంటి పూర్తి వివరాలనునివేదించింది. మీషోలో ఎలివేషన్ క్యాపిటల్; పీక్ ఎక్స్‌వి పార్టనర్స్, వెంచర్ హైవేలు భాగస్వాములుగా ఉన్నాయి. మీషో సహభాగస్వాములు విదిత్ ఆత్రే, సంజీవ్ బర్న్‌వాల్ ప్రమోటర్లుగా ఉన్నారు. ఈ ఐపిఒతో వారి వాటాలను కూడా తగ్గించుకోనున్నారు. జులైలో రహస్యపద్ధతిలో ఫైలింగ్‌చేసిన దరఖాస్తును ప్రైమరి ఇష్యూలో కేవలం 500 మిలియన్ డాలర్లుగాపేర్కొన్నారు. మళ్లీ రివైజ్‌చేసిన డిఆర్‌హెచ్‌పిలో మొత్తం 800 మిలియన్ డాలర్లవరకూ సమీకరించాలనినిర్ణయించారు. ఎలివేషన్ క్యాపిటల్‌కు 14శాతం వాటా ఉంది. పీక్ ఎక్స్‌వి పార్టనర్‌స 13.2శాతం వాటా ఉంది. ఇతరత్రా టాప్ ఇన్వెస్టర్లు సాఫ్ట్‌బ్యాంక్, ప్రోసస్, వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్, ఫిడిలిటీ వంటివికూడా పెట్టుబడులుపెట్టాయి.




### ధన్‌తేరాస్ రోజున లక్షకుపైగా
# చిన్నకార్ల డెలివరీలు!

**ముంబయి, అక్టోబరు 19:** ధన్‌తేరస్ పుణ్యమా అని ఒక్కరోజులోనే ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు పంపిణీదారులు డీలర్లు లక్షకుపైగా కార్లు డెలివరీ ఇచ్చారు. జిఎస్టీ రేట్ కట్స్‌తోసహా పండుగ డిమాండ్‌పెరగడంతో చిన్నకార్ల కొనుగోళ్లు అనుకోకుండానే పెరిగాయి. ఆదివారం ఒక్కరోజే లక్షకుపైగా డెలివరీ ఇచ్చినట్లు ఆటోమొబైల్ డీలర్లు చెపుతున్నారు. పసిడి విక్రయాలు కూడా రేట్లతో భారీగాపడిపోయాయి. ధరలు 65శాతం కంటే ఎక్కువ పెరిగాయి. పదిగ్రాములు 1.35 లక్షలరూపాయలు పలికింది. దీనితో ధరలు పెరగడంతో బంగారం కంటే తేలికపాటి ఆభరణాలు, వెండి ఆభరణాల కొనుగోలుకే మొగ్గుచూపించారు. ఈ ఫోకస్ అంతా ఆటోమొబైల్‌పై పడింది. మారుతిసుజుకి అయితే 41 వేలు డెలివరీ ఇచ్చింది. మొత్తం ఈసారి ధన్‌తేరస్‌కు 51వేల యూనిట్లు డెలివరీ ఇచ్చామని చెప్పారు. ఇక హుండై మోటార్స్ కూడా ధన్‌తేరస్ రోజున 14 వేల యూనిట్లు అమ్మినట్లు చెపుతున్నది. ఇదే తరహాలో ఇతర కంపెనీల్లోకూడా డెలివరీలు ఉన్నట్లు ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు చెపుతున్నారు. గత ఏడాది ధన్‌తేరస్‌తో పోలిస్తే ఈసారి అమ్మకాలు గణనీయంగా ఉన్నాయని, దీనికంతటికీ కారణం కొంత వెండిబంగారం ధరలు పెరగడమేనని డీలర్లు సైతం అంగీకరిస్తున్నారు.

# మధ్యాహ్నం 1.45 నుంచి 2.45 వరకూ ముహూర్త ట్రేడింగ్

### బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ఇన్వెస్టర్లు, ట్రేడర్లకు బిగ్ అలర్ట్



**ముంబయి, అక్టోబరు 19:** దీపావళిరోజు సెలవు దినం అయినా కూడా స్టాక్‌మార్కెట్ తెరిచే ఉంటుంది. ఈరోజే మార్కెట్‌లో సంవాత్ ట్రేడింగ్ జరుగుతుంది. దీన్నే ముహర్తట్రేడింగ్ అనికూడా భావిస్తారు. అనేకమంది ట్రేడర్లు ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈనెల 21వ తేదీ మంగళవారం ముహూర్త ట్రేడింగ్ జరుగుతుంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు దీపావళికోసం మార్కెట్ సెలవులు, ముహూర్తట్రేడింగ్ షెడ్యూలు ప్రకటించాయి. ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం దీపావళి జరుపుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. స్టాక్ మార్కెట్‌లోప్రతి ఏటా దీపావళిరోజు ముహూర్తట్రేడింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం 1.45నుంచి 2.45 వరకూ ఈ ముహూర్తట్రేడింగ్ జరుగుతుంది. బిఎస్ఇ వివరాలప్రకారం లక్ష్మీపూజసందర్భంగా మార్కెట్ మూసివేస్తారు. 22 బుధవారం కూడా ట్రేడింగ్‌నిలిపివేస్తారు. ముహూర్తపుట్రేడింగ్ కొత్త ఆర్థికసంవత్సరం (సంవత్ 2082) ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ వేళల్లో ఇన్వెస్టర్లు కొత్తపెట్టుబడులు ప్రారంభిస్తారు. ప్రతి ఏడాది తరహాలోనే ఈక్విటీ, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమోడిటీ డెరివేటివ్స్ విభాగాల్లో ట్రేడింగ్ అనుమతించినట్లు మార్కెట్ వర్గాలుతెలిపాయి. ముహూర్తట్రేడింగ్ సెషన్‌లోజరిగే ట్రేడ్‌లు అన్నీ సర్వసాధారణంగానే జరుగుతాయి. దీపావళి పండుగ సందర్భంగా సానుకూల సెంటిమెంట్, పండుగ ఉత్సాహం మార్కెట్‌వృద్ధికి దోహదంచేస్తుందని నిపుణులు చెపుతున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.